




www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★


**సిఎంపై కేసు నమోదుకు ఆదేశాలివ్వం : హైకోర్టు**

సీఎం రేవంత్‌రెడ్డి గత నెల 6న పాలమూరు జిల్లాలో జరిగిన సభలో బిఆర్‌ఎస్ నేతలు కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావులపై అనుచిత విమర్శలు చేశారని, సీఎంపై బంజారాహిల్స్ పీఎస్‌లో ఫిర్యాదు చేస్తే నమోదు చేయలేదంటూ బిఆర్‌ఎస్ నాయకుడు వేసిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. సభలు, సమావేశాల్లో నాయకులు మాట్లాడిన విమర్శల ఆధారంగా కేసు ఎలా నమోదు చేయగలమని హైకోర్టు ప్రశ్నించింది. పిటిషన్ విచారణార్హత లేదని చెప్పి కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.


సంపుటి 27, సంచిక: 142 | గురువారం | 07-11-2024 | హైదరాబాద్ | Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | ఖమ్మం : 12+8 | కరీంనగర్ : 12+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00


# ట్రంప్ ఘన విజయం

## ఏడు స్వింగ్ రాష్ట్రాలలో హవా



ట్రంప్
279
హారిస్
223



### ఇలాంటి తీర్పు నభూతో, నభవిష్యతి

### మద్దతుదార్లతో ఆనందం పంచుకున్న ట్రంప్

### ప్రపంచనేతల అభినందనలు

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ (78) ఘనవిజయం సాధించారు. ప్రతినిధులసభ, సెనేట్‌లలో రిపబ్లికన్లకు స్పష్టమైన మెజారిటీ లభించింది. రెండోసారి కూడా శ్వేతసౌధాన్ని స్వాధీనం చేసుకోవాలన్న డోనాల్డ్ ట్రంప్ కల నెరవేరింది. గెలవాలంటే మొత్తం 538 ఎలక్ట్రోరల్ కాలేజీఓట్లకుగాను 270 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు వస్తే సరిపోతుంది. కానీ ట్రంప్ అంతకంటే ఎక్కువగా 279 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు (కడపటివార్తలందేసరికి) గెలుచుకున్నారు. డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్‌కు 223 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు లభించాయి. ఏడు స్వింగ్ రాష్ట్రాలలో నాలుగుచోట్ల (పెన్సిల్వేనియా, జార్జియా, నార్త్ కరోలినా, విస్కాన్సిన్) ట్రంప్ విజయం సాధించగా మిగిలిన స్వింగ్ రాష్ట్రాలు అరిజోనా, మిచిగన్, నెవాడాలలో లెక్కింపు కొనసాగుతున్నది. మిచిగన్‌లోని డియర్‌బోర్న్ నగరంలో భారీసంఖ్యలో ఉన్న అరబ్ సంతతికి చెందిన ఓటర్లు గాజా, లెబనాన్‌లలో ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో హారిస్ వైపు కాకుండా ట్రంప్ వైపు మొగ్గుచూపించారని ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా చూస్తే ద్రవ్యోల్బణం, పెరుగుతున్న జీవన వ్యయాలు, వేతనాల క్షీణత, అక్రమ వలసలకు సంబంధించి ట్రంప్ వాగ్దానాలు ఓటర్లపై ప్రభావం చూపించాయి. ఎన్నడూ యాభైశాతం పాపులర్ ఓటు సంపాదించుకోలేక పోయిన ట్రంప్ ఈసారి దేశవ్యాప్తంగా కూడా భారీఓట్లు సంపాదించుకున్నారు. ఉపాధ్యక్షుడుగా జె.డి.వాన్స్ గెలిచారు. ఆయన సతీమణి ఉషా వాన్స్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగు అమ్మాయే. 2025 జనవరి 20వ తేదీన జరిగే ప్రమాణ స్వీకారోత్సవంలో ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపడతారు. అమెరికా సంప్రదాయంలో భాగంగా అప్పటివరకూ ఆయన అధ్యక్ష బాధ్యతల నిర్వహణకు సంబంధించిన శిక్షణ తీసుకోవలసి ఉంటుంది. అమెరికా అధ్యక్షుడుగా పనిచేసిన గ్రోవర్ క్లీవ్‌లాండ్ (1885–1889)నాలుగేళ్ళ విరామం తర్వాత మళ్ళీ గెలిచి 1893 నుండి 1897 వరకూ దేశాధ్యక్ష పదవిలో కొనసాగారు. ఇప్పుడు ట్రంప్ కూడా అదే తరహాలో గెలిచారు. 2017 జనవరి 20 నుండి 2021 జనవరి 20 వరకూ 45వ అధ్యక్షుడుగా పనిచేసిన ట్రంప్ 2020 ఎన్నికల్లో ఓడిపోయారు. నాలుగేళ్ళ తర్వాత ఇప్పుడు మళ్ళీ గెలిచి అధ్యక్ష బాధ్యతలు చేపట్టబోవడం అమెరికా చరిత్రలో 131 ఏళ్ళ తర్వాత పునరావృతమైన అరుదైన ఘట్టం. 78 ఏళ్ళ వయసులో అధ్యక్షుడుగా గెలిచిన వృద్ధనాయకుడు ట్రంప్. అమెరికాలో ఉన్న మొత్తం 50 రాష్ట్రాలలో ఏడు స్వింగ్ రాష్ట్రాలు మినహా అన్ని చోట్లా ఓటర్లు

తరువాయి 2లో

### కేశవాపురం రిజర్వాయర్

# కాంట్రాక్టు రద్దు

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

### ప్రభుత్వ నిర్ణయంతో రూ.2 వేల కోట్లు ఆదా

### స్టోరేజ్ రిజర్వాయర్లుగా జంట జలాశయాలు

### టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించిన సిఎం

**ప్రజాపక్షం/హైదరాబాద్**

హైదరాబాద్ శివారులో నిర్మించ తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ పనులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. గోదావరి ఫేజ్–2లో భాగంగా గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్‌కు అక్కడి నుంచి తాగు నీటి అవసరాల కోసం హైదరాబాద్‌కు గత ప్రభుత్వం డిజైన్ చేసిన పనులను నిలిపేసింది. ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ ఇంజనీరింగ్ విభాగం జి.ఒ.ఆర్‌టి నెంబర్ 530 ద్వారా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నిర్ణయంతో సుమారు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా అవుతుందని ప్రభుత్వం వెల్లడించింది. ఆ ఖర్చుతో గోదావరి ఫేజ్2 స్కీంను మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల వరకూ పొడిగించి, గ్రేటర్ హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలకు అందించేలా ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న జంట జలాశయాలను స్టోరేజ్ రిజర్వాయర్లుగా వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్‌కు 10 టిఎంసిల తాగునీటి సరఫరా చేయటంతో పాటు జంట జలాశయాలకు 5 టిఎంసి నీటిని అందించేలా మల్లన్నసాగర్ నుంచి బహుళ ప్రయోజనాలు ఉండేలా 15 టిఎంసిల నీటిని పంపింగ్ చేసే ప్రాజెక్టు పనులకు ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. త్వరలోనే ఈ పనులకు టెండర్లు

తరువాయి 2లో

### పిఎం విద్యాలక్ష్మి పథకానికి

# కేంద్రం ఆమోదం

### ఏటా 22 లక్షల మందికి పైగా ప్రతిభావంతులైన విద్యార్థులకు లబ్ధి

**న్యూఢిల్లీ :** ప్రతిభావంతులైన విద్యార్థులకు కేంద్రం శుభవార్త చెప్పింది. పిఎం విద్యాలక్ష్మి పథకానికి కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోద ముద్ర వేసింది. నాణ్యమైన ఉన్నత విద్య అభ్యసించడంలో ఆర్థిక వనరుల కొరత విద్యార్థులను అడ్డుకోకుండా చూసేందుకు వారికి ఆర్థిక సహాయం అందజేయడం పథకం లక్ష్మని రైల్వే శాఖ మంత్రి

తరువాయి 2లో

VIDYA LAKSHMI
Fulfilling Educational Aspirations

### 'ఎల్‌ఎంవి డ్రైవింగ్ లైసెన్స్'తో

## కమర్షియల్ వాహనాలను నడపొచ్చు

### సుప్రీం ప్రధాన న్యాయమూర్తి డివై.చంద్రచూడ్ రాజ్యాంగ ధర్మాసనం 'కీలకతీర్పు'



**న్యూఢిల్లీ :** లైట్ మోటారు వెహికిల్స్ (ఎల్‌ఎంవి)డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న వ్యాపారం చేసుకునే వ్యక్తులు 7,500 కిలోల కంటే తక్కువ బరువున్న కమర్షియల్ వాహనాలను నడపవచ్చని సుప్రీంకోర్టు బుధవారం ఓ కీలక తీర్పును ఇచ్చింది. దానికి మరో లైసెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై.చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ రాయ్‌తోపాటు జస్టిస్‌లు పిఎస్.నర్సింహ్మా, పంకజ్ మిత్తల్, మనోజ్ మిశ్రాలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును వెల్లడించింది. రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని చెప్పడం దీనికి సంబంధించినది కాదని, ర్యాష్ డ్రైవింగ్, స్పీడింగ్, రోడ్డు డిజైన్ ట్రాఫిక్ నిబంధనలను పాటించడంలో వైఫల్యంగా పరిగణించాల్సి ఉంటుందని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్లు ఉపయోగించడం, సీటు బెల్టులు, హెల్మెట్లు ధరించకపోవడం

తరువాయి 12లో

## కేంద్రం దృష్టికి తెలంగాణ కులగణన

### గవర్నర్‌ను కోరిన సిఎం రేవంత్‌రెడ్డి

### మంత్రులతో కలిసి రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వక భేటీ



**ప్రజాపక్షం / హైదరాబాద్**

కేంద్రం 2025 సంవత్సరంలో చేపట్టే దేశవ్యాప్త జనగణనలో 'తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే'ను పరిగణలోకి తీసుకునే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి గవర్నర్

తరువాయి 2లో



## డెడికేటెడ్ కమిషన్ చైర్మన్‌గా బూసాని బాధ్యతలు

**ప్రజాపక్షం/హైదరాబాద్**

స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బూసాని వెంకటేశ్వరరావు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని డిఎస్‌ఎస్ భవన్ 4వ

తరువాయి 2లో

# సమగ్ర కుటుంబ సర్వే షురూ

### రెండు దశల్లో కొనసాగనున్న సర్వే

### 8 వరకు మొదటి దశ , 9 నుంచి రెండో విడత

**ప్రజాపక్షం/హైదరాబాద్**



ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) మొదటి దశ బుధవారం ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు ఎక్కడికక్కడ సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేను లాంఛనంగా ప్రారంభించారు. కులసర్వేను రెండు దశలో పూర్తి చేయనున్నారు. బుధవారం ప్రారంభమైన మొదటి దశ కులసర్వే ఈ నెల 8వ తేదీ వరకు కొనసాగనుంది.ఇందులో భాగంగా ఈ మూడు రోజుల పాటు ప్రతి ఎన్యుమరేషన్ బ్లాక్‌లోని ప్రతి ఇంటిలో గల కుటుంబాలను నమోదు చేస్తూ వారికి సంబందించిన ఇంటి నంబరు, కుటుంబ యజమాని పేరుతో కూడిన ఇళ్ల జాబితాను

తరువాయి 2లో

### ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి : భట్టి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను బుధవారం నుండి ప్రారంభించామని, ఈ సర్వేలో ప్రతి కుటుంబం కూడా పాల్గొనాలను డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క పిలుపు నిచ్చారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ , కుల సర్వే అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టాలనే మంత్రి మండలి నిర్ణయం ప్రకారం తెలంగాణ శాసన సభ ఫిబ్రవరి 4న తీర్మానించిందని ఆయన గుర్తు చేశారు. దీనికి

తరువాయి 2లో

### ఆటంకాలు కల్పిస్తే చర్యలు : పొన్నం



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను కొందరు రాజకీయం చేస్తున్నారని, వారి మాటలు ప్రజలు నమ్మొద్దని హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సర్వేకు ఆటంకాలు కల్పిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ప్రజలను భ్రమ పెట్టి, భయపెట్టే విధంగా ప్రవర్తించకూడదన్నారు. అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని ప్రతిపక్షాలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో బుధవారం

తరువాయి 2లో




# హైడ్రాతో ఆందోళనొద్దు

### బ్యాంకర్లకు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క భరోసా

### అన్ని విషయాలు పరిశీలన తరువాతే జిహెచ్‌ఎంసి, టౌన్‌ప్లానింగ్ విభాగాలు భవననిర్మాణాలకు అనుమతులు

**ప్రజాపక్షం/హైదరాబాద్**

హైడ్రా విషయంలో బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు భరోసానిచ్చారు. భవన నిర్మాణాలకు హైడ్రా అనుమతులు ఇవ్వబోదని,అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతనే జిహెచ్‌ఎంసి, టౌన్ ప్లానింగ్ విభాగాలు భవన నిర్మాణాలకు అనుమతులను మంజూరు చేస్తాయని స్పష్టం చేశారు. మహిళల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వమే బస్సులను కొనుగోలు చేసి,వాటిని మహిళలకు లీజుకు ఇవ్వాలని

తరువాయి 2లో

### నిర్బంధాలతో మొదలై..

# పోరాటాలతో ఎదిగి




రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ నీడన లక్ష కుటుంబాలు

సిపిఐ ఖమ్మం జిల్లా కౌన్సిల్‌లో కూనంనేని

**ప్రజాపక్షం/ ఖమ్మం**

త్యాగాలు, పోరాటాల సమ్మిళితమే భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. నిర్బంధాలతో మొదలై త్యాగాలు, పోరాటాలతో ఎదిగిందని, తెలంగాణ వ్యాప్తంగా లక్ష కుటుంబాలు కమ్యూనిస్టు పార్టీ నీడన ఉన్నాయన్నారు. సిపిఐ ఖమ్మం జిల్లా

తరువాయి 2లో

### జమ్ముకశ్మీర్ ప్రత్యేక హోదా

## పునరుద్ధరణ తీర్మానం ఆమోదం



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌కు గతంలో ఉన్న ప్రత్యేక హోదాను పునరుద్ధరణకు ఎన్నికైన ప్రతినిధులతో చర్చలు జరపాలని కేంద్రాన్ని కోరుతూ జమ్ముకశ్మీర్ శాసనసభ బుధవారం ఒక తీర్మానం ఆమోదించింది. దీనిపై బిజెపి సభ్యులు నిరసనలు వ్యక్తం చేశారు. వారు తీర్మానం ప్రతులను చించివేసి, స్పీకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సభలో గందరగోళ దృశ్యాలు, బిజెపి సభ్యుల ముక్తకంఠ నిరసనలు సభా కార్యకలాపాలకు తరచు అంతరాయం కలిగించాయి. దీనితో తుదకు స్పీకర్ సభను మరునాటికి వాయిదా వేశారు. ప్రత్యేక హోదాను 'ఏకపక్షంగా తొలగించడం'పట్ల 'ఆందోళన' కూడా వ్యక్తం చేసిన తీర్మానాన్ని ఎటువంటి చర్చా లేకుండానే ఆమోదించారు. గందరగోళ దృశ్యాల మధ్య స్పీకర్ మూజువాణి వోటు నిర్వహించారు. తీర్మానానికి ఆమోద ముద్రతో తమ మేనిఫెస్టో వాగ్దానాల్లో ఒకదానిని అమలు పరిచామని అధికార నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) వెల్లడించింది. 'అసెంబ్లీ తన పని చేసింది' అని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చెప్పారు. పిడిపి, పీపుల్స్ కాన్ఫరెన్స్, సిపిఐ (ఎం) సభ్యులు మూజువాణి వోటు సమయంలో తీర్మానాన్ని సమర్థించారు. అనేక రాజకీయ పార్టీలు తీర్మానం ఆమోదం పట్ల హర్షం వ్యక్తం చేయగా, ఇది 'అర్థమనస్కమైన' యత్నమని పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ అన్నారు. తీర్మానాన్ని 'ఇంకా మెరుగైన రీతిలో' రూపొందించి ఉండవలసిందని ఆమె అన్నారు. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన 370 అధికరణాన్ని మోడీ ప్రభుత్వం 2019లో రద్దు చేసి, పూర్వపు రాష్ట్రాన్ని

తరువాయి 2లో

# ఇజ్రాయెల్ రక్షణమంత్రిపై వేటు

## ప్రజా నిరసన : నేతన్యాహూ రాజీనామాకు డిమాండ్





**టెల్అవీవ్ :** ఇజ్రాయెల్ మంత్రివర్గంలో విభేదాలు వచ్చాయి. ప్రధాన మంత్రి బెంజిమన్ నేతన్యాహూ, రక్షణమంత్రి యోవ్ గాలంట్ ఇద్దరూ పరస్పర నమ్మకం కోల్పోయారు. దీంతో రక్షణమంత్రి గాలంట్‌ను పదవి నుండి తొలగిస్తున్నట్లు ప్రధానమంత్రి నేతన్యాహూ ప్రకటించారు. అందరికీ దిగ్భ్రాంతి కలిగించేలా ఈ ఆకస్మిక ప్రకటన చేశారు. తనకు విధేయుడుగా ఉన్న విదేశాంగమంత్రి కట్స్‌ను రక్షణమంత్రిగా నేతన్యాహూ నియమించారు. దీంతో ఇజ్రాయెల్‌లో నిరసన ప్రదర్శనలు చెలరేగాయి. ప్రధానమంత్రి నేతన్యాహూ తక్షణం రాజీనామా చేయాలని,కొత్త రక్షణమంత్రి బందీలవిడుదలపైనే ప్రధానంగా దృష్టి సారించాలని నిరసన ప్రదర్శకులు డిమాండ్ చేశారు. టెల్ అవీవ్‌కు చెందిన బైబిల్ అధ్యయనా ప్రొఫెసర్ యెరాహ్ అమిట్ ఈ పరిణామాలపై వ్యాఖ్యానిస్తూ, నేతన్యాహూ ఇజ్రాయెల్ దేశానికి అత్యంత ప్రమాదకారి అనీ, ఆయన వైదొలగాలనీ, దేశంకోసం చిత్తశుద్ధితో పనిచేసే వారు ఆ బాధ్యతల్లో ఉండాలని పేర్కొన్నారు. నేతన్యాహూకు, గాలంట్‌కు మధ్య దీర్ఘకాలంగా సంబంధాలు సరిగ్గా లేవు. గాజాలో యుద్ధ వ్యూహంపై వారు సమావేశాల్లో తరచు విభేదిస్తూ అరుపులు, కేకలు వేసుకుంటున్నారు. ఏడాదికాలంగా ఈ పరిస్థితి మరింతగా మితిమీరింది. ఐతే గాజాలో గత ఏడాది అక్టోబరులో యుద్ధం ప్రారంభించడానికి చాలా నెలలకు ముందుగానే గాలంట్‌ను రాజకీయ విభేదాల కారణంగా నేతన్యాహూ మంత్రివర్గం నుండి తొలగించారు. తర్వాత తీవ్రస్థాయిలో ఆయనపై ఒత్తిడి, వ్యతిరేకంత రావడంతో గాలంట్‌ను తిరిగి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. తమ ఇద్దరి మధ్య విశ్వాసం సన్నగిల్లిపోయిందనీ, అందుకే ఆయనను మంత్రివర్గం నుండి తొలగించాననీ నేతన్యాహూ వివరణ ఇచ్చారు. మూడు విషయాలలో గాలంట్‌తో తమకు విభేదాలు వచ్చాయని చెప్పారు. గాజాలో ఇంకా మిగిలిపోయిన బందీలను వెనక్కు తీసుకురావాలంటే అత్యంత బాధాకరమైన రాయితీలను బలవంతంగా భరించి ఇవ్వాలని ఆయనకున్న నమ్మకం కూడా అందులో ఒకటని నేతన్యాహూ చెప్పారు. యుద్ధం ఇప్పుడు మధ్యదశలో ఉందనీ, ఈ కీలక తరుణంలో ప్రధానమంత్రి, రక్షణమంత్రి మధ్య పూర్తి విశ్వాసం, పరస్పర నమ్మకం చాలా అవసరమని, గాలంట్‌కు తనకుమధ్య ఈ విషయంలో సంక్షోభం వచ్చిందని ఆయన వివరణ ఇచ్చారు. ఐతే పదవి కోల్పోయిన తర్వాత గాలంట్ సోషల్ మీడియాలో ఒక పోస్టింగ్ పెడుతూ, ''ఇజ్రాయెల్ భద్రతే తన జీవితంలో ఎప్పటికీ ప్రధానమైన అంశం'' అని పేర్కొన్నారు. బందీలను విడిపించగలమని, ఐతే ఎంతో బాధాకరమైన త్యాగాలు చేయవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

**శిథిలాల నుండి 30 దేహాలను కిందికి లాగిన సహాయ బృందాలు**

ఎలాంటి హెచ్చరికలూ లేకుండా ఇజ్రాయెల్ సైన్యం చేసిన దాడుల్లో మరణించిన పాలస్తీనియన్ల 30 మృత దేహాలను సహాయ బృందాలు బుధవారంనాడు అపార్ట్‌మెంట్లనుండి కిందకు లాగారు. ఇంకా శిథిలాల్లో ఎంతమంది ఉన్నారో, ఎంతమంది సజీవులుగా ఉన్నారో తెలియదని వారు చెప్పారు. గాలింపు చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. మంగళవారం రాత్రి ఎలాంటి హెచ్చరికలూ లేకుండా ఇజ్రాయెల్ సైన్యం దాడులు చేయడంతో డజన్లసంఖ్యలో పాలస్తీనియన్లు మరణించారు. రక్షణమంత్రి గాలంట్‌ను తొలగించిన తర్వాత కూడా హమాస్‌పై సైనిక ఒత్తిడి, దాడులు కొనసాగుతాయని నేతన్యాహూ ప్రకటించారు. 2023 అక్టోబరు 7వ తేదీన హమాస్ దాడిచేసి 1,200 మందిని కాల్చి చంపి మరో 250 మందిని బందీలుగా తీసుకుపోయింది. ఆ తర్వాత గాజాలో ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించింది. ఈ యుద్ధంలో 13 నెలలుగా 43వేలమందికిపైగా పాలస్తీనియన్లు మరణించారు. మరోవైపు హిజ్బొల్లాపై కూడా దాడులు చేసి లెబనాన్‌లో 3000మందిని ఇజ్రాయెల్ సైన్యం హతమార్చింది.




## ఉ.కొరియా – ఉక్రేన్ సేనల మధ్య యుద్ధానికి రంగం సిద్ధం

**కీవ్ :** ఉత్తర కొరియా–ఉక్రేన్ సైన్యాలమధ్య మొదటిసారి యుద్ధం జరగనున్నది. ఈ రెండు సేనలమధ్య యుద్ధానికి పూర్తిగా రంగం సిద్ధమైంది. దక్షిణ కొరియా ప్రసార మాధ్య సంస్థ కెబిఎస్ ప్రతినిధికి ఉక్రేన్ రక్షణ శాఖామంత్రి రస్టెమ్ ఉమెరోవ్ ఇచ్చిన ఇంటర్వ్యూలో బుధవారంనాడు ఈ విషయం చెప్పారు. ఉత్తర కొరియా సేనలు రష్యాలో మోహరించాయన్న వార్తలపై పాశ్చాత్యదేశాలు స్పందించకపోవడాన్ని ఉక్రేన్ దేశాధ్యక్షుడు వోలోదమైర్ జెలెన్‌స్కీ ఇప్పటికే తీవ్రంగా ఖండించారు. ఉక్రేన్–ఉత్తర కొరియా సేనవల మధ్య మొదటిసారి ప్రత్యక్ష యుద్ధానికి రంగం సిద్ధమైందని అన్నారు. దీనివల్ల ప్రపంచ అస్థిరతలో ఒక సరికొత్త అధ్యాయం ప్రారంభమైనట్లు కాగలదని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. ఐతే ఉత్తర కొరియా–ఉక్రేన్ సేనలు సరిహద్దుల్లో ప్రత్యక్షంగా యుద్ధానికి తలపడే అవకాశాలు ఉండవని దక్షిణ కొరియా అభిప్రాయపడింది. కుర్స్క్ సరిహద్దుల్లో 11,000 మంది ఉత్తర కొరియా సైనికులు మోహరించి ఉన్నారని ఇప్పటికే ఉక్రేన్ ప్రకటించింది. ఐతే దీనిపై రష్యాగానీ, ఉత్తర కొరియాగానీ ప్రత్యక్షంగా ఖండన ప్రకటనలు చేయలేదు.

**కొరియాతో సైనిక ఒప్పందానికి రష్యా ఎగువసభ ఆమోదం**

**మాస్కో :** ఉత్తరకొరియా చేస్తున్న సైనిక సహాయ ఒప్పందాన్ని రష్యా పార్లమెంటు ఆమోదించింది. రష్యా ఎగువసభ ఫెడరేషన్ కౌన్సిల్ బుధవారంనాడుఈ ఒప్పందాన్ని ఆమోదించింది. తొలుత రష్యా దిగువసభ డ్యూమా గడచిన అక్టోబరునెలలో ఈ ఒప్పందాన్ని ఆమోదించి ఎగువసభకు పంపింది. ఉక్రేన్‌తో యుద్ధం నిమిత్తం 10 వేలమంది ఉత్తర కొరియా సైనికులు సహాయం చేసేందుకు రష్యాలో మోహరించారని అమెరికా ధృవీకరించిన రెండు రోజుల తర్వాత రష్యా ఎగువసభ ఈ సైనిక ఒప్పందానికి ఆమోదం తెలియజేసింది. ''సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం''పై రష్యా అధ్యక్షుడు వ్లదిమీర్ పుతిన్ ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్‌తో కలిసి గడచిన జూన్‌మాసంలో సంతకాలు చేశారు. పుతిన్ ప్యాంగ్‌యాంగ్‌లో ఆరు నెలల క్రితం పర్యటించినప్పుడు ఈ సంతకాలు జరిగాయి. రష్యా కుర్స్క్ ప్రాంతంలో 10 వేలమంది ఉత్తర కొరియా సైనికులు మోహరించారని అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ సోమవారంనాడు మీడియాకు చెప్పారు. ఉక్రేన్‌పై పోరాటం చేసేందుకు ఈ సైన్యం త్వరలో యుద్ధంలో చేరుతుందని ఆయన చెప్పారు.

## కాంట్రాక్టు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

పిలవాలని జలమండలి అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**ఆరేళ్లు గడిచినా.. పనులే ప్రారంభం కానీ వైనం..**

పాత టెండర్ల ప్రకారం ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి నీళ్లను మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్, అక్కడి నుంచి లిఫ్ట్ చేసి కేశవాపురం చెరువును నింపాలని ప్రతిపాదనలు రూపొందించారు. కేశవాపురం చెరువులో 5 టిఎంసిల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్‌గా నిర్మించాలని ప్రతిపాదించారు. అక్కడి నుంచి ఘన్‌పూర్ మీదుగా హైదరాబాద్‌కు 10 టిఎంసిల తాగునీటిని అవసరాలకు సరఫరా చేయాల్సి ఉంది. ఆరేళ్లు గడిచినా ఈ పనులు ప్రారంభంకాలేదు. గత ప్రభుత్వ హయంలో భూసేకరణ చిక్కులతో పాటు అనాలోచితమైన అలైన్‌మెంట్ కారణంగా పనులు ముందుకు సాగలేదని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఉత్తర్వులలో స్పష్టం చేసింది. గత ప్రభుత్వం అటవీ భూములు, రక్షణ శాఖ భూముల నుంచి ప్రాజెక్టును డిజైన్ చేయటం, ఎంచుకున్న పైపులైన్ మార్గం సరిగ్గా లేకపోవటంతో పనులు ముందుకు సాగలేదని ఉత్తర్వులలో వివరించింది. తక్కువ ఖర్చుతో గ్రేటర్ సిటీకి తాగునీటి సరఫరాతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలలో నీటిని నింపేందుకు ఎక్కువ భాగం గ్రావిటీతో వచ్చేలా కొత్త అలైన్‌మెంట్ ప్రకారం పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## సమగ్ర కుటుంబ సర్వే షురూ

(మొదటి పేజీ తరువాయి)

తయారు చేయడంతో పాటు స్టిక్కర్ ని ఇంటి గోడల పై అంతికించనున్నారు. ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్న రెండవ దశలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టనున్నారు. ఈ సర్వేకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక ఉపాధ్యాయులతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో మొత్తం 94,750 ఎన్యుమరేటర్లుగా నియమించారు. వీరంతా సర్వే షెడ్యూల్‌లో పొందుపర్చిన 56 ప్రధాన ప్రశ్నలతో పాటు, 19 అనుబంధ ప్రశ్నలతో కలుపుకొని మొత్తం 75 ప్రశ్నలకు సంబంధించిన సమాచారాన్ని ప్రతి కుటుంబం నుంచి సర్వే సిబ్బంది సేకరించనున్నారు. మొత్తం 94,750 ఎన్యుమరేటర్లలో జిహెచ్ఎంసి పరిధిలో 24,488 మంది మిగిలిన ప్రాంతాలకు సంబంధించి 70,262 మందిని పని చేయనున్నారు. అదేవిధంగా సర్వే పర్యవేక్షణకు గాను రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 9,478 మంది సూపర్ వైజర్లను నియమించగా, ఇందులో జిహెచ్ఎంసి పరిధి లో 2,332, ఇతర ప్రాంతాల్లో 7,146 మందికి బాధ్యతలను అప్పగించారు. సర్వే పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు గాను ఎన్యుమరేటర్లపై ఒత్తిడి లేకుండా రోజు వారిగా 150 ఇళ్లను కేటాయించారు. ఎన్యుమరేషన్ బ్లాక్ లో సుమారు 150 2 175 కుటుంబాలు ఉంటాయి. అదేవిధంగా క్షేత్రస్థాయిలో సర్వే సజావుగా సాగేందుకు ప్రతి ఈబి కి ఒక ఎన్యుమరేటర్ ను ప్రతి 10 ఎన్యుమరేటర్లను పర్యవేక్షించ డానికి ఒక సూపర్ వైజర్ ని నియమించారు. జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్, మండల, మున్సిపాలిటీలలో నోడల్ అధికారిగా నియమించిన జిల్లా స్థాయి అధికారులు సర్వే పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. క్షేత్ర స్థాయిలో సర్వే పూర్తైన తరువాత మండ ,జిల్లా స్థాయి లో సర్వే సమాచారాన్ని కంప్యూటరీకరించనున్నారు.

**రాష్ట్ర వ్యాప్తంగా 1,17,44,954 కుటుంబాలు :**

రాష్ట్రం లో మొత్తం 1,17,44,954 కుటుంబాలు ఉండగా అందులో జిహెచ్ఎంసి పరిధిలో 28,32,490, ఇతర ప్రాంతాల లో 89,12,464 కుటుంబాలు ఉన్నాయి. దీంతో రాష్ట్రం లో మొత్తం 87,092 ఎన్యుమరేషన్ బ్లాక్ లు గుర్తించగా, అందులో 19,328, జిహెచ్ఎంసి పరిధిలో ఇతర ప్రాంతాలు 67.764 ఉన్నాయి.

## కేంద్రం దృష్టికి తెలంగాణ కులగణన

(మొదటి పేజీ తరువాయి)

జిష్ణుదేవ్ వర్మను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బుధవారం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే తీరును సిఎం రేవంత్‌రెడ్డి గవర్నర్‌కు వివరించారు. రాజ్ భవన్‌లో బుధవారం గవర్నర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భేటీ అయ్యారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియకు సంబంధించి పూర్తి స్థాయి వివరాలను గవర్నర్‌కు సిఎం వివరించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే విషయంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవనుందని సిఎం, మంత్రులు గవర్నర్‌కు వివరించారు. ఎంపిలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరామ్ నాయక్, సిఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, గుత్తా అమిత్ రెడ్డి గవర్నర్‌తో జరిగిన సమావేశంలో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన సోదరుడి కూతురు వివాహానికి గవర్నర్‌ను సిఎం రేవంత్ రెడ్డి ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ఆటంకాలు కల్పిస్తే చర్యలు : పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రభాకర్ ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సర్వేతో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి కాబోతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని, 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారన్నారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టికర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళ్లు ఉన్నాయని, సర్వే కోసం 87 వేల 900 ఎన్యుమరెటర్లు నియమించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19 వేలకుపైగా ఎన్యుమరేటర్లు నియమించామని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ పాల్గొనాలి : భట్టి

(మొదటి పేజీ తరువాయి)

అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తొలిసారిగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ మోడల్‌ను భవిష్యత్తులో యావత్ దేశవ్యాప్తంగా అమలు చేసుకునే స్థాయిలో ఈ సర్వే జరగాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ సర్వే కొరకు ఉపాధ్యాయులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులను ఎన్యుమరేటర్లుగా ఎంపిక చేశామన్నారు. ఇలా ప్రతి ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబి) కి ఒక ఎన్యుమరేటర్‌ను నియమిస్తామని ఇలా ప్రతి ఎన్యుమరేటర్ సిబ్బంది పనితీరును పర్యవేక్షించేందుకు ఒక సూపర్ వైజర్‌ను నియమిస్తామన్నారు. కాంగ్రెస్ సర్కారు చేస్తున్న సర్వేపై బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలను డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తిప్పికొట్టారు. కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావుల నిర్వాకం వల్లే రాష్ట్రానికి ఈ దుర్గతి పట్టిందని, 1947కి ముందున్న ఫ్యూడల్ వ్యవస్థను తెచ్చేలా ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణ నివేదిక ప్రభుత్వానికి అందినట్లే విద్యుత్ కమిషన్ విచారణ అందిందా? అందితే వాటి వివరాలు ఏంటన్న ప్రశ్నకు భట్టి విక్రమార్క స్పందిస్తూ త్వరలో ఆ వివరాలను ప్రజల ముందు ఉంచుతామన్నారు.

## తీర్మానం ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

జమ్ముకశ్మీర్, లడాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. జెకె ఉప ముఖ్యమంత్రి సురీందర్ చౌదరి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 'జమ్ముకశ్మీర్ అస్తిత్వాన్ని, సంస్కృతిని. ప్రజల హక్కులను పరిరక్షించిన ప్రత్యేక ప్రతిపత్తి, రాజ్యాంగ గ్యారంటీలను ఈ శాసనసభ పునరుద్ఘాటిస్తోంది, వాటిని ఏకపక్షంగా తొలగించడం పట్ల సభ ఆందోళన వ్యక్తం చేస్తోంది' అని తీర్మానం తెలియజేసింది. పునరుద్ధరణకు సంబంధించిన ఏ ప్రక్రియ అయినా జాతీయ సమైక్యతను, జమ్ముకశ్మీర్ ప్రజల హక్కులను పరిరక్షించాలని అసెంబ్లీ ఉద్ఘాటిస్తోందని తీర్మానం తెలిపింది. ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మతో సహా బిజెపి సభ్యులు తీర్మానాన్ని వ్యతిరేకించారు. సభా కార్యక్రమాల జాబితాలో ఇది భాగం కాదని వారు వాదించారు. 'మేము తీర్మానాన్ని తిరస్కరిస్తున్నాం. మాకు ఇచ్చిన కార్యక్రమాల జాబితాలో ఎల్‌జి ప్రసంగంపై చర్చ ఉన్నది' అని సునీల్ శర్మ చెప్పారు. ఇక్కడ పార్టీలు పోటాపోటీ పడుతున్నాయని, అసలు ఇదేమీ జరగదని వారికి తెలుసు అని ఎల్‌ఒపి అన్నారు. ఆ చట్టాన్ని దేశంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య ఆలయం (పార్లమెంట్) ఆమోదించింది' అని సునీల్ శర్మ తెలిపారు. శర్మ వ్యాఖ్యలు అధికార పక్షానికి ఆగ్రహం కలిగించాయి. సభలో గందరగోళ దృశ్యాలు కానవచ్చాయి. ఎన్‌సి, బిజెపి సభ్యుల్లో చాలా మంది గట్టిగా కేకలు వేయడం కనిపించింది. బిజెపి సభ్యులు తీర్మానం ప్రతులు చించివేసి, సభ ప్రాంగణంలో విసిరివేశారు.

## బూసాని బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

అంతస్తు లోని కార్యాలయంలో ఛైర్మన్‌గా బూసాని వెంకటేశ్వరరావు, సెక్రటరీగా ఐఎఫ్ఎస్ అధికారి, బిసి గురుకులాల సెక్రటరీ బడుగు సైదులు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపల నివేదిక తయారు చేయడానికి ఈ కమిషన్ పనిచేస్తుందని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్‌తో డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ భేటీ : డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు బుధవారం ఖైరతాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయంలో బిసి కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయ ప్రకాష్ , తిరుమలగిరి సురేందర్ , రంగు బాలలక్ష్మి లను మర్యాదపూర్వకంగా కలిశారు. డెడికేటడ్ కమిషన్ ఛైర్మన్ గా బాధ్యతలను స్వీకరించిన అనంతరం నేరుగా బిసి కమిషన్ కార్యాలయానికి వెళ్లిన ఆయన అక్కడ ఛైర్మన్‌తో పాటు కమిషన్ సభ్యులతో భేటీ అయ్యారు.

## కేంద్రం ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ పథకం కింద నాణ్యమైన ఉన్నత విద్యా సంస్థల (క్యుహెచ్ఇఐలు)లో ప్రవేశం పొందే ఎవరైనా కోర్సుకు సంబంధించిన ట్యూషన్ ఫీజు, ఇతర ఖర్చుల పూర్తి మొత్తానికి బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి హామీ రహిత, గ్యారంటర్ రహిత రుణాలు పొందేందుకు అర్హులు అవుతారు. 'నాణ్యమైన ఉన్నత విద్య అభ్యసనకు దేశంలోని ఏ యువతనూ ఆర్థిక ఇబ్బందులు నిరోధించకుండా చూసేందుకు ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసే పిఎం విద్యాలక్ష్మి పథకాన్ని మంత్రివర్గం ఆమోదించింది' అని వైష్ణవ్ ఢిల్లీలో విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 860 విద్యా సంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ. 7.50 లక్షల వరకు రుణం లభించనున్నది. రుణంలో 75 శాతం వరకు బ్యాంకులకు కేంద్ర గ్యారంటీ ఇవ్వనున్నది. ఎఫ్‌సిఐలో మూల ధనం అవసరాలకు రూ. 10,700 కోట్లు కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు మంత్రి చెప్పారు. పిఎం విద్యాలక్ష్మి పథకం ద్వారా ఏటా 22 లక్షల మందికి పైగా ప్రతిభావంతులైన విద్యార్థులకు లబ్ధి చేకూరనున్నది. ఇది సరళమైన, పారదర్శకమైన విద్యార్థి హిత ప్రక్రియ అని మంత్రి తెలిపారు. రూ. 8 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న వారికి ఈ పథకం వర్తింపచేయనున్నారు. రూ. 10 లక్షల లోపు వరకు రుణాలపై 3 శాతం వడ్డీ రాయితీ కల్పించనున్నారు. ఏదైనా ప్రభుత్వ స్కాలర్‌షిప్ లబ్ధిదారులు ఈ పథకానికి అనర్హులు. విద్యార్థులు పిఎంవిద్యాలక్ష్మి వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

## ట్రంప్ ఘన విజయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఎన్నికలలోనూ ఒకేపార్టీకి ఓట్లు వేస్తున్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహా ప్రపంచనేతల నుండి ట్రంప్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ట్రంప్ గెలుపు బాటలో ఉన్నారన్న వార్త రాగానే స్టాక్ మార్కెట్లు పరుగులు తీయగా ఇరాన్ కరెన్సీ మాత్రం చరిత్రలో ఎన్నడూలేనంత క్షీణస్థాయికి పడిపోయింది. ఫ్లోరిడా వెస్ట్‌పామ్ బీచ్‌లో ఈ సందర్భంగా ట్రంప్ ఆనంద సందోహం మధ్య అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతూ, అమెరికా ప్రజలు అసాధారణమైన, ఎంతో శక్తిమంతమైన తీర్పు ఇచ్చారన్నారు. అమెరికాకు స్వర్ణయుగం తెస్తానని వాగ్దానం చేశారు. ''ఇకమీదట అమెరికాకు స్వర్ణయుగమే, అమెరికా మనకు ఎంతో బలమైన, అపూర్వమైన తీర్పు ఇచ్చింది, ఇలాంటి తీర్పు ఇంతకు ముందు ఎవ్వరూ చూసి ఉండరు, నిజంగా నేను నమ్ముతున్నా, ఇది యావత్ రాజకీయ జీవితంలో మహోన్నతమైన సమయం, దేశంలో ఇలాంటి విజయం మరోటి లేదు, ఒకదేశంగా మనందరం ఐక్యం కావాల్సిన సమయమిది'' అని తన మద్దతుదారులతో అన్నారు. ఆ సమయంలో ట్రంప్ కుటుంబ సభ్యులందరూ ఆయనవెంటే ఉన్నారు. అమెరికా అధ్యక్షుడుగా వరుస విజయంతో పదవి చేపట్టకుండా మధ్యలో నాలుగేళ్ళ విరామం తర్వాత మళ్ళీ దేశాధినేతగా గెలిచి ట్రంప్ చరిత్ర సృష్టించారు. ఈ విజయం కోసమే ఆయన 2020 నుండి సామ,దాన,భేద, దండోపాయాలు ప్రయోగిస్తూ వచ్చి చివరకు విజేతగా నిలిచారు. ట్రంప్ రాజకీయ జీవితంలో, అమెరికా చరిత్రలో ఇది ప్రముఖ ఘట్టంగా నమోదైంది.

**మోదీ అభినందనలు**

డోనాల్డ్ ట్రంప్ విజయానికి చేరువలో ఉన్నారన్న వార్త రాగానే భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎక్స్ వేదికగా ట్రంప్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఆయనతో ఇంతకుముందు నాటి తీపి జ్ఞాపకాల చిత్రాలను ఎక్స్ వేదిక ద్వార పంచుకున్నారు. ''కంగ్రాచ్యులేషన్స్ ఫ్రండ్'' అని సందేశం పంపారు. భారత్–అమెరికా మధ్య సంబంధాలను తదుపరి మరింత పటిష్టవంతం చేసేందుకు, సహకార పునరుద్ధరణను ముందుకు తీసుకువెళ్ళేందుకు తాను ఎదురుచూస్తున్నానని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రపంచశాంతికోసం కలిసి కృషి చేద్దామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల బాగుకోసం పనిచేద్దాం, ప్రపంచ శాంతిని ప్రోత్సహిద్దాం, ప్రపంచ స్థిరత్వం, ప్రపంచ పురోగతికోసం పాటుపడదాం అని ఎక్స్ వేదికగా మోదీ పోస్టింగ్ పెట్టారు. గతనెలలోనే ఒక సందర్భంగా మోదీపై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. ఆయన తన స్నేహితుడన్నారు. ఆయన గొప్ప వ్యక్తి అన్నారు.

**శాంతియుత సహజీవనమే**
**చైనా విధానం: మావో నింగ్**

అమెరికాతో చైనా విధానంలో ఎలాంటి మార్పూ ఉండదని ఆ దేశ విదేశాంగమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ చెప్పారు. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల్లో జయభేరి మోగించిన తర్వాత బుధవారంనాడు మావో నింగ్ మీడియాతో మాట్లాడుతూ, ఇరుదేశాలమధ్య పరస్పర గౌరవం, శాంతియుత సహజీవనం, ఉమ్మడి ప్రయోజనాలకోసం పరస్పర సమకారం అనే సాధారణ సూత్రాల ప్రాతిపదికపైనే అమెరికాతో చైనా సంబంధాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. అమెరికా ఎన్నికల ఫలితాలు చైనాతో సంబంధాలలో బలమైన ప్రభావం చూపిస్తాయా? అని అడిగిన ప్రశ్నకు మావో నింగ్ పైవిధంగా స్పందించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరిని ప్రజలు ఎన్నుకుంటారనేది ఆ దేశ అంతర్గత విషయమని, దానిపై తాము స్పందించబోమన్నారు. వాణిజ్యానికి సంబంధించి దిగుమతులపై టారిఫ్‌లు గణనీయంగా పెరుగుతాయని అడిగిన ప్రశ్నకు ఊహాజనితాలకు తాను ఇప్పుడే స్పందించలేనన్నారు. కాగా ఇంతకుముందు నాలుగు సంవత్సరాల పాలనలో చైనా పట్ల అనుసరించిన వైఖరినుండి ట్రంప్ గుణపాఠాలు నేర్చుకుని ప్రవర్తిస్తే ప్రపంచానికి రాబోయే నాలుగు సంవత్సరాలలో శుభం కలుగుతుందని చైనా రెన్‌మిన్ యూనివర్సిటీ అంతర్జాతీయ అధ్యయనాల విభాగం అసోసియేట్ డీన్ జిన్ కేన్‌రోంగ్ వ్యాఖ్యానించారు.

**తుదిశ్వాస వరకూ**
**మీకోసం పోరాడతా:ట్రంప్**

''దేవుడు ఏదో ఒక గొప్ప కారణంతోనే నా ప్రాణాలు కాపాడాడు'' అని డోనాల్డ్ ట్రంప్ అన్నారు. గెలిచిన తర్వాత వెస్ట్‌పామ్ బీచ్‌లో జరిగిన సభలో తన మద్దతుదారులతో ట్రంప్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రచార సమయంలో ఆయనపై రెండుసార్లు జరిగిన హత్యా ప్రయత్నాలను ప్రస్తావించారు. అమెరికాకు ఇది స్వర్ణయుగమన్నారు. ఎవరూ ఊహించనివిధంగా మనం ఎన్నో ఆటంకాలను, సమస్యలను అధిగమించి ముందుకు ప్రయాణించి వచ్చామని, ఇప్పుడు మనం అత్యంత విశ్వసనీయమైన రాజకీయ ఘట్టాన్ని సాధించామని స్పష్టమైందని ట్రంప్ అన్నారు. ''ఇంతటి అపూర్వమైన, అసాధారణ గౌరవం నాకు ఇచ్చినందుకు అమెరికా ప్రజలకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, ప్రతిఒక్కరోజూ నేను మీ కోసమే పోరాటం చేస్తాను, నా తుదిశ్వాస వరకూ మీకోసం పోరాడతాను, మీ కోసం, మీ కుటుంబాలకోసం, మీ భవిష్యత్ కోసం పోరాటం చేస్తాను'' అన్నారు. ''అమెరికాకు క్షేమంగా ఉండేట్టు చేస్తాం, బలంగా, శక్తిమంతంగా, సంపద్వంతంగా ఉండేట్టు చేస్తాం, అమెరికా గడ్డపై ఉన్న ప్రతి ఒక్క పౌరుణ్ణీ నేను కోరుతున్నా, ఈ గొప్ప లక్ష్యాన్ని సాధించేందుకు నాతో కలవండి'' అన్నారు. అంతేకాకుండా కీలక రాష్ట్రాలలో మేం గెలిచాం, జార్జియా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్, నార్త్ కరోలినా, నెవాడా, అలాస్కా ఈ ప్రాంతాలన్నీ అంటే నాకు నాకు చాలా ఇష్టం, నేను వాటిని ప్రేమిస్తాను, ఈ ప్రాంతాల్లో మాకు కనీసం 315 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు వస్తాయనుకుంటున్నాన్నారు. తన ఎన్నికల ప్రచారం అనేక విధాలుగా ఎంతో చారిత్రకమైనదన్నారు. చరిత్రలో లేనివిధంగా యువకులు, వృద్ధులు, మహిళలు అందరినీ సమీకరించాం, వారందరూ మా వెంట ఉన్నారు, ఈ రాత్రి ఈ సభకు అన్ని ప్రాంతాల నుండీ వారు వచ్చారు, ఆఫ్రికా, ఆసియా, అరబ్, ముస్లిం, హిస్పానిక్ తదితర అన్ని సంతతులకు చెందిన అమెరికా పౌరులూ ఇక్కడకు వచ్చారు, ఇదెంతో అందమైన దృశ్యం అని ట్రంప్ అన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో తాను 900 సభల్లో పాల్గొన్నానన్నారు.

**తొలి మహిళా అధ్యక్షురాలు**
**కాలేకపోయిన కమలా హారిస్**

అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్‌కు తీవ్ర ఆశాభగం కలిగించాయి. అమెరికా చరిత్రలో ఇంతవరకూ ఒక్క మహిళ కూడా అధ్యక్ష పదవికి ఎన్నిక కాలేదు. ఈసారి గెలుస్తామని ఆమె గట్టిగా భావించారు. చివరి నిమిషం వరకూ కూడా సర్వేలలో ఆమె స్వల్ప ఆధిక్యం కనబరిచారు. కానీ జోబైడెన్ పాలనలో ఆర్థిక సమస్యలు, పశ్చిమ ఆసియాలో యుద్ధ ప్రభావం కమలా హారిస్‌కు తీవ్ర నష్టం కలిగించాయని అంచనావేస్తున్నారు. దాంతో అమెరికాకు తొలి మహిళా అధ్యక్షరాలయ్యే అవకాశాన్ని ఆమె కోల్పోయారు. ఓట్ల లెక్కింపు ధోరణి తనకు అనుకూలంగా లేదని హారిస్‌కు తెలియడంతో ఆమె ఎలక్షన్ వాచ్ పార్టీ ఇంటర్వ్యూను రద్దు చేసుకున్నారు. ఇప్పట్లో ఆమె ఈ ఫలితాలపై స్పందించే అవకాశం లేదు. బైడెన్ పోటీ నుండి వైదొలగిన తర్వాత కమలాహారిస్ రంగప్రవేశం చేశారు.

## హైడ్రాతో ఆందోళనొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పని చేయాలని, రుణాల మంజూరులో నిబంధనలను సరళతరం చేయాలని కోరారు. పెద్ద సంఖ్యలో ఇండస్ట్రియల్ పార్కులను తీసుకురాబోతున్నాయని, ఇందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. హైదరాబాద్ లోని ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో భట్టి విక్రమార్క బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు హైదరాబాద్‌లో రూ.3000 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని నిర్ణయించామని, దీనిని రూ.5 వేల కోట్లకు పెంచాలని అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది రూ. 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించిందని,వీలైతే అంతకు మించి వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారు. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు 9 నుంచి 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయని, ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుందని, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం మాత్రం 98 శాతానికి పైగా ఉన్నదని భట్టి వివరించారు. బ్యాంకర్లు స్వయం సహాయక సంఘాల మహిళలకు తక్కువ వడ్డీ రేట్లకే ఎక్కువ మొత్తంలో రుణాలు ఇవ్వాలని సూచించారు. సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, పార్కులు, సరస్సులను ఆక్రమించుకోకుండా హైడ్రా పర్యవేక్షిస్తుందని భట్టి వివరించారు.గిరిజన ప్రాంతాల్లో రూ.200 కోట్లను మాఫీ చేయండి..లేదా వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేయండి గిరిజన ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాలు సుమారు రూ 200 కోట్ల రుణాలను తీసుకున్నారని, ఈ రుణాలను వారు తిరిగి చెల్లించలేని పరిస్థితుల నేపథ్యంలో ఆ రుణాలను మాఫీ చేయాలని, లేదంటే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసే అవకాశాన్ని పరిశీలించాలని భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు రూ. 12 వేల కోట్ల పైగా టర్నోవర్ చేస్తున్నారన్నారు. బ్యాంకర్లు విశాలా దృక్పథంతో సహకరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, ఆర్థికాభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిశీల రాష్ట్రంగా ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నామని, ఇందుకు బ్యాంకర్లు కూడా ముందుకు రావాలన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్, సెర్ప్ సిఇఒ దివ్య దేవరాజన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ టికె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతో ఎదిగి

(మొదటి పేజీ తరువాయి)

కౌన్సిల్ సమావేశం బుధవారం పగడాల మల్లేష్ అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాంబశివరావు మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భావంలోనే అనేక నిర్బంధాలు ఎదుర్కొన్నదని , దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ కమ్యూనిస్టులు అనేక పోరాటాలు చేశారని బ్రిటిష్‌కు వ్యతిరేకంగా భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపు నిచ్చింది కమ్యూనిస్టులేనన్నారు. కమ్యూనిస్టులు లేకుంటే ప్రస్తుత కశ్మీర్‌ల భారతదేశ నడిబొడ్డున తెలంగాణ రగులుతూనే ఉండేదని సాంబశివరావు తెలిపారు. నాలుగువేల మంది బలిదానం తెలంగాణ స్వరూపాన్ని, జీవనశైలిని మార్చడంతో పాటు పేదలు తలెత్తుకు బతికేలా చేసిందన్నారు. జమీందారులు, జాగీరుదారి వ్యవస్థలు పోయి పేదలకు భూమి దక్కిందని అది కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితమేనన్నారు. 99 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానం కమ్యూనిస్టు పార్టీ కార్మికుల, కర్షకుల, మహిళలు, యువజన, విద్యార్థుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించి అపూర్వ విజయాలు అందుకుని ఎందరికో బాసటగా నిలిచిందన్నారు. అనేక మంది వీరుల త్యాగాలపైన కమ్యూనిస్టు పార్టీ నిర్మితమైందని ఇక ముందు కూడా ఆ దిశగానే కమ్యూనిస్టు పార్టీ ప్రయాణం సాగుతుందన్నారు. డిసెంబరు 26 నుండి జరగనున్న వందేళ్ల సంబురంలో పార్టీ విస్తరణే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించినట్లు సాంబశివరావు తెలిపారు. మారిన రాజకీయ పరిస్థితులు, పాలకుల తీరు, ఆర్థిక అంతరాలు, కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తు చేస్తున్నాయని కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు కోరుకుంటున్న నేపథ్యంలో వారి అవసరాలకు అనుగుణంగా పార్టీని విస్తరిస్తూ బలోపేతం చేస్తామన్నారు. గ్రామ గ్రామాన వందేళ్ల ఉద్యమ చరిత్రను వివరిస్తూ నూతన శక్తులను, వ్యక్తులను పార్టీ ఉద్యమం వైపు ఆకర్షిస్తూ యువతను కార్యోన్ముఖులను చేస్తూ ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహిస్తామని సాంబశివరావు తెలిపారు. వందేళ్ల సంబుర సభ నల్లగొండలో డిసెంబరు 30న జరగనుందని ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలు మొదలవుతాయని ఆయన తెలిపారు. బిజెపి అభివృద్ధిని మరిచి మతాన్ని నమ్ముకున్నదని మత ప్రాతిపదికనే ప్రభుత్వ కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. మతం అధికారం కార్పొరేట్ సంపద కలగలిసి దేశాన్ని పాలిస్తున్నాయని కూనంనేని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేకతను దేశ వ్యాప్తంగా సొమ్ము చేసుకోవడంలో వైఫల్యం చెందుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పాలన సాగడం లేదని ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ప్రభుత్వ విధానాలుండాలని మిత్రపక్షంగా కోరుకుంటున్నామని కూనంనేని తెలిపారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ వందేళ్ల సంబుర కార్యక్రమాలను వివరించగా జిల్లాలో జరిగిన పార్టీ కార్యక్రమాల నివేదికను జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక రంగంలో.. రాష్ట్రాన్ని అగ్రస్థానంలోకి తెస్తాం

జహీరాబాద్ నిమ్జ్ ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తాం
పరిశ్రమల రాకతోనే ఉద్యోగ, ఉపాధి, రాష్ట్రానికి పేరు వస్తుంది
పారిశ్రామిక రంగంలో తెలంగాణను అగ్రస్థానంలోకి తీసుకువస్తాం
'టిజిఐఐసి' చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** పారిశ్రామిక రంగంలో తెలంగాణను అగ్రస్థానంలోకి తీసుకువస్తామని టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. ఈసారికి జహీరాబాద్ నేషనల్ ఇన్‌వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్స్ (నిమ్జ్) ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామని, గత ప్రభుత్వ హయాంలో దండుమల్కాపూర్‌లో పనులు జరిగినట్లే ఇక్కడ జరిపిస్తామన్నారు. పరిశ్రమల రాకతోనే పేద, మధ్యతరగతి ప్రజానీకానికి ఉద్యోగ, ఉపాధి లభిస్తుందని, అదే సమయంలో రాష్ట్రానికి పేరు వస్తుందని నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. పరిశ్రమల ఏర్పాటులో గత సర్కారు నిర్వాకం, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో టిజి ఐఐసిని ఎలా ముందుకు తీసుకువెళ్లబోతున్నది తదితర విషయాలను ఆమె ప్రజాపక్షం ఇంటర్వ్యూలో పంచుకున్నారు.

**ప్రశ్న : రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయి? వాటి అభివృద్ధిపై టిఎస్ఐఐసి తీసుకుంటున్న చర్యలు ఏంటి?**

**నిర్మలా జగ్గారెడ్డి :** పారిశ్రామిక రంగంలో తెలంగాణను అగ్రస్థానంలోకి తీసుకువస్తాం. కొన్నేళ్ల క్రితం కోవిడ్ 19 వ్యాధి ప్రపంచాన్ని చుట్టిముట్టిన క్రమంలో హైదరాబాద్ నుండి తొలిసారిగా కోవాక్సిన్ వ్యాగ్సిన్ అందుబాటులోకి వచ్చింది. ఈ వ్యాధితో 1600లకు పైగానే తెలంగాణ బిడ్డలు మృత్యువాత పడ్డారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం సుల్తాన్‌పూర్‌లోని మెడికల్ డివైజెస్ పార్కుల ఏర్పాటుకు అత్యధికంగా ప్రాధాన్యత ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. సుమారు 50 ఎకరాల్లో రూ.250కోట్లతో అక్కడ పనులు జరగుతున్నాయి. వీటిలో మెడికల్ రంగానికి చెందిన 250 పరిశ్రమలతో పాటు ఇతర రంగాల పరిశ్రమలు కొలువుదీరబోతున్నాయి. మహిళా పారిశ్రామికవేత్తల పరిశ్రమలు కూడా అందులో ఉండడం శుభ పరిణామం. కాగా దండుమల్కాపూర్‌లో టిజిఐఐసి పరిధిలో 1860 ఎకరాల స్థలం ఉంది. ఇప్పటి వరకు 500 ఎకరాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తున్నాం. దాదాపు 90 శాతం వరకు పనులు పూర్తయ్యాయి. మిగతా స్థలాన్ని కొత్త పరిశ్రమల ఏర్పాటు కోసం లే అవుట్‌ను సిద్ధం చేయిస్తున్నాం.

**ప్రశ్న : జహీరాబాద్ నిమ్జ్‌పై మీ వైఖరి ఏమిటి?**

**జవాబు :** సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్‌లో 3245 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఇటీవలే ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో ఈసారికి జహీరాబాద్ నిమ్జ్ ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తాం. ఇప్పటికే గ్రీన్ ఫీల్డ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీల పేరిట దేశంలో 12 సిటీలను మొత్తం 28,602 కోట్లతో ఏర్పాటునకు కేంద్రం ఆమోదం తెలుపగా, ఇందులో తెలంగాణలోని జహీరాబాద్ కూడా ఒకటి కాగా, ఏపిలో మరో రెండు వస్తున్నాయి. ఈక్రమంలో టిజిఐఐసి ఆధ్వర్యంలో భూసేకరణపై పలు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే నారాయణ్‌ఖేడ్, ఆందోల్ నియోజకవర్గాల పరిధిలో 200 ఎకరాల చొప్పున 400 ఎకరాల భూ సేకరణ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే చేశాం. జహీరాబాద్ నిమ్జ్ కోసమని గతంలో రైతుల నుండి 3 వేల ఎకరాలు సేకరించగా వివిధ కారణాల వల్ల ఈ కేసు కోర్టులో పెండింగ్‌లో ఉంది. వెనుకబడ్డ ప్రాంతం కావడంతో ఇక్కడ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటునకు సిఎం రేవంత్ సానుకూలంగా ఉండడంతో అటు సంగారెడ్డిలో కూడా మరో 160 ఎకరాల భూమిని సిద్ధం చేశాం. భూపాలపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు ఉండడంతో ఇతర జిల్లాల నుండి కూడా తమ జిల్లాల్లోనూ ఇండస్ట్రియల్ పార్కు కావాలని డిమాండ్లు వస్తున్నాయి. వీటితో పాటు న్యాల్‌కల్ మండలంలో అస్సైన్డ్ భూములు ఎక్కువగా ఉండడం.. వాటిని ఇచ్చేందుకు కొందరు ముందుకు వస్తుండడంతో దీనిపై త్వరలో ప్రభుత్వంతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటాం.



**ప్రశ్న : గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరిశ్రమల పేరుతో తీసుకున్న భూములకు పరిహారం అందలేదంటున్నారు కదా?**

**జవాబు :** రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా ఇంకా ఓపెన్ ప్లాంట్లుగానే చాలా స్థలాలు ఉన్న మాట వాస్తవం. కరోనా కారణంగా ఆర్థిక ఇబ్బందులు వచ్చాయని, మీ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇస్తే నూతన పరిశ్రమలు కడతామని పలువురు చెబుతున్నారు. ఈ విషయంలో సిఎం రేవంత్ రెడ్డితో చర్చించి ముందుకు వెళ్తాం. పరిశ్రమల ఏర్పాటు కోసం భూములు తీసుకున్న పారిశ్రామికవేత్తలను ఇబ్బంది పెట్టాలన్న ధోరణి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం లేదు. అయితే తీసుకున్న భూముల్లో పరిశ్రమలు నెలకొల్పేలా చూడడమే తమ విధి.. ధర్మం కూడా. ఆ దిశగా వారిని ఆదేశిస్తాం.

**ప్రశ్న : భూ కేటాయింపుల్లో మహిళలకు ఎంత శాతం? ఎస్‌సి, ఎస్‌టిలకు ఎంత శాతం ఇస్తారు?**

**జవాబు :** ఎస్‌సి, ఎస్‌టిలకు ఇప్పటికే 5 శాతం రిజర్వేషన్ ఉంది. దీనికి తోడుగా మహిళలకు మరో 5 శాతం రిజర్వ్ చేయిస్తాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే తమ ఉద్దేశం. తద్వారా మహిళలను పారిశ్రామికవేత్తలుగా నిలబెడతాం.

**ప్రశ్న : సిఎం రేవంత్ చెబుతున్న ఫోర్త్ సిటీపై టిజి ఐఐసిగా మీ వైఖరి ?**

**జవాబు :** రాజధాని హైదరాబాద్ శివారులో రింగ్ రోడ్డు, ట్రిపుల్ ఆర్‌ఆర్‌ఆర్‌ల మధ్యలో ఫోర్త్ సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయిస్తోంది. ఇప్పటికే సిఎం రేవంత్‌రెడ్డి ఈ ఫోర్త్ సిటీ ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అక్కడ ఫోర్త్ సిటీలో అభివృద్ధి పనులతో పాటు పరిశ్రమలు ఏర్పాటు కోసం కృషి చేస్తాం. ఫోర్త్ సిటీ ఏర్పాటు అయితే తెలంగాణ మరింతగా అభివృద్ధి చెందుతుంది.

**ప్రశ్న : పరిశ్రమల కోసం భూములు ఇచ్చిన రైతులకు ఏమి ఇస్తున్నారు?**

**జవాబు :** గత బిఆర్ఎస్ ప్రభుత్వ పరిశ్రమల ఏర్పాటు పేరిట భూములు తీసుకుని తమకు నష్టపరిహారం, ఇండ్లు కట్టిస్తామని చెప్పిందని, కానీ ఇప్పటికీ ఇవ్వలేదని బాధితులు చెబుతున్నారు. వారికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ.6లక్షల చొప్పున డబ్బులు ఇవ్వడంతో పాటు అవసరమైన పేద రైతులకు ఆయా చోట్ల భూ డిమాండ్‌ను బట్టి 300 నుండి 600 గజాల స్థలం ఇండ్లు కట్టుకునేందుకు భూములు కేటాయిస్తాం.

**ప్రశ్న : కొత్త పరిశ్రమలు ఇప్పటివరకు ఎన్ని వచ్చాయి? దీనికి ఎంత ఇన్‌వెస్ట్‌మెంట్ అయింది? ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయి?**

**జవాబు :** పరిశ్రమల పరంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో మూడు నెలల్లో జాబ్ మేళా పెట్టబోతున్నాం. ఉద్యోగపరంగా కాకుండా ఉపాధి కల్పిస్తాం. చదువుతోనే ఉద్యోగం అనకుండా ప్రతి ఒక్కరినీ ఉపాధి బాట చూపిద్దామని సిఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని, ప్రతి మనిషికి ఒక కళ ఉంటుందని, ఆ కళలో వారిని రాణింపజేసేలా చూస్తామన్నారు. ఇందు కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కింద వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగం, ఉపాధి కూడా చూపుదామని సిఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారన్నారు. తెలంగాణ ఏర్పడ్డ క్రమంలో దేశం మొత్తం తెలంగాణ వైపే చూసిందని చైనా, జపాన్ లాంటి దేశాలు కూడా తెలంగాణ వైపే చూస్తున్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మన పిల్లలు ఇక్కడ చదువుకొని విదేశాల బాట పట్టారని, ఇక్కడ పరిశ్రమలు ఉండి ఉంటే ఉద్యోగం, ఉపాధి కూడా వారికి ఇక్కడే వచ్చి ఉండేది. అదే ఉద్దేశంతో పరిశ్రమల అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారు.



## నీటి కోసం వానరం పాట్లు

**ప్రజాపక్షం/తాడ్వాయి :** మండలంలోని తాడ్వాయి మేడారం రోడ్డులో కామారం రోడ్డు సమీపాన గల బోరింగ్ వద్ద వానరం తాగునీటి కోసం తండ్లాడుతుంది. ప్రజాపక్షం కెమెరాకు ఈ ఫోటో బుధవారం చిక్కింది.

## కొండాపూర్‌లో ఎక్స్‌పీరియన్స్ విక్టర్ రాకెట్స్ సెంటర్ స్టోర్ ప్రారంభం

**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** ప్రపంచంలోనే టాప్ 2 బ్యాడ్మింటన్ బ్రాండ్ సిసి విక్టర్ రాకెట్స్ స్పోర్ట్స్ స్టోర్‌ను హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ క్రీడల ప్రత్యేక సలహాదారు, మాజీ ఎంపి జితేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి, బ్యాట్మెంటన్ హౌత్సాహికురాలు, సినీతార రెజీనా, బ్యాడ్మింటన్ ప్లేయర్లు అశ్వినీపొన్నప్ప, హెచ్ఎస్. ప్రణయ్‌లు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తైపీ తైవాన్‌లో 1968లో స్థాపించబడిన ఈ బ్రాండ్ నగరంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్నారని విక్టర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ స్టోర్ లోపల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టుతోపాటు భారతీయ వినియోగదారులకు కూడా తైవాన్ ఆధారిత బ్యాడ్మింటన్ బ్రాండ్ ఉత్పత్తులైన దుస్తులు, గ్రిప్స్, కిట్ బ్యాగ్‌లు, రాకెట్లు, షూలు వంటి నాణ్యమైన బ్యాడ్మింటన్ పరికరాలను అందించడానికి భారత మార్కెట్లోకి ప్రవేశపెట్టారని తెలిపారు. ఇందులో షటిల్ కాక్స్, స్ట్రింగ్స్ ఇతర బ్యాడ్మింటన్ సంబంధిత ఉత్పత్తులు విక్టర్ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా 427 షోరూమ్‌లను కలిగి ఉండగా.. భారతదేశంలో మాత్రం ఇది మొట్టమొదటి ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కావడం విశేషమని తెలిపారు. కార్యక్రమంలో విక్టర్స్ భారత జనరల్ మేనేజర్ సిబెన్ హ్సియుంగ్, మాజీ ప్రోబ్యాడ్మింటన్ ఆటగాడు, జోన్ అకాడమీలను నడుపుతున్న అర్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## 14న ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు

సచివాలయంలో విద్యార్థులతో 'ముఖాముఖి' కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటన



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** బాలల దినోత్సవం నవంబర్ 14వ తేదీన ఫేజ్ 2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేస్తామని, అదే రోజు 15 వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలోగా నిర్మాణాలు పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోందని సిఎం చెప్పారు. నేటి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సిఎం పిలుపునిచ్చారు. ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లా వైరా, మధిర నియోజకవర్గాల నుంచి, మహాత్మా జ్యోతిబాపూలే, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ పాఠశాల, కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామసాయం రఘురామ్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎంఎల్‌ఎ మనోహర్‌రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖిగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిదని, ఉన్నత చదువులు చదివి భవిష్యత్‌లో మీరు సచివాలయంలో అడుగుపెట్టాలని, పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యమని, అందరికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుతో పాటు నుపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని, విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని, టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటిఐలను ఎటిసిలుగా మారుస్తున్నామన్నారు. సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రభుత్వం ఉద్యోగ భద్రతను కల్పిస్తోందని, చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయని, ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్రంపై పోరాటానికి వామపక్షాలు ముందుంటాయి

చాడ వెంకటరెడ్డి




**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయడానికి వామపక్షాలు ఎప్పుడూ ముందుంటాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ప్రొఫెసర్ సాయిబాబా సంస్మరణ సభకు అయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వామపక్ష భావజాలను, ఉద్యమాలను ముందుకు తీసుకుపోవడానికి సాయిబాబా మాదిరిగానే ఐక్యవేదికను ఏర్పాటుచేసి కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తు ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకుపోవడానికి సిపిఐ ముందు ఉంటుందని అన్నారు. బడుగు బలహీనవర్గాల కోసం నిరంతరం పోరాటం చేసి సాయిబాబా బాటలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

**ప్రొఫెసర్ సాయిబాబా అశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి**
**వీక్షణం పత్రిక సంపాదకులు వేణుగోపాల్**

బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసి, కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణిని వ్యతిరేకించి చివరికి తన ప్రాణాలను త్యాగం చేసి సాయిబాబా అశయాలను కొనసాగించడం నిజమైన నివాళి అని వీక్షణం ప్రతిక సంపాదకుడు ఎన్.వేణుగోపాల్ అన్నారు. బుధవారం జెఎసి ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ సాయిబాబా సంస్మరణ సభలో అయన పాల్గొని మాట్లాడుతూ 90 శాతం అంగవైకల్యం కలిగిన సాయిబాబా దాదాపు 40కి పైగా ఐక్యవేదికలు నిర్మించి బడుగుబలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి ప్రజలపక్షాన నిలబడి నిజమైన సామాజిక విప్లవ కారుడిగా ప్రపంచ దేశాలను పర్యటించి, ప్రజా సంఘాలను ఏకం చేసి ఉద్యమ బాటను నడిపిన యోధుడని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నియంతృత్వ విధానాలను ప్రశించే వాళ్ళను, ప్రజా సమస్యలను రాసేవాళ్లను అర్బన్ నక్సలైట్‌గా ఊపా కేసులు, పిడి కేసులు పెట్టి ఉద్యమాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నావారిని ప్రజలు క్షమించరని అన్నారు. ప్రజల కోసం పోరాడే వారిని ప్రజలే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జెఎసి నాయకుడు కవ్వ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలకు జెఎసి కోకన్వీనర్ వీరన్న యాదవ్, సారయ్య, జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు కేడం లింగమూర్తి, రవీందర్, లింగారెడ్డి, అనిల్‌గౌడు, పౌరహక్కుల నాయకులు కుమారస్వామి, బాలస్వామి, రాజయ్య, ప్రభకర్‌తో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలను అరికట్టడంలో.. తెలంగాణ పోలీసులు భేష్

మంత్రి శ్రీధర్‌బాబు
హెచ్‌సిఎస్‌సి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్- 2024'లో




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రోజు రోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలను నిరోధించడంలో తెలంగాణ పోలీసులు దేశంలోనే అగ్రభాగాన నిలిచారని, నేరాల నిరోధానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నారని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సిఎస్‌సి) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన 'సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్ 2024' కార్యక్రమానికి శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలలో బాధితులు ఎక్కువగా విద్యావంతులే ఉండడం గమనార్హమన్నారు. సైబర్ నేరాల నిర్మూలనకు హ్యాక్ సమ్మిట్లో నిపుణుల సూచనలు, సలహాలు కీలకం అవుతాయని అన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని, సైబర్ నేరాలు కట్టడి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందన్నారు. టిజి సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా మంచి ఫలితాలను సాధిస్తున్నామన్నారు. హైదరాబాద్ రియల్ గ్లోబల్ సైబర్ సిటీగా రూపొందుతుందని, సైబర్ మోసాలకు గురికాకుండా ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం చిత్రీకరించిన వీడియోలను విడుదల చేశారు. సైబర్ సెక్యూరిటీ సమ్మిట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. హెచ్‌సిఎస్‌సి చైర్మన్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ సివి ఆనంద్ మాట్లాడుతూ.. పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు ప్రజలను దోచుకోవడానికి కొత్త కొత్త పద్ధతులలో వస్తున్నారన్నారు. ఈ ఏడాది సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయని, రాష్ట్రంలో 36 రకాల సైబర్ నేరాలు (డిజిటల్ అరెస్ట్, ట్రేడింగ్, సెక్స్టార్షన్, ఇన్‌స్టాంట్ లోన్స్) వంటివి ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్టులు ఆందోళన కలిగిస్తున్నాయని, ఉన్నత విద్యావంతులే నేరస్థుల ఉచ్చులో చిక్కుకుని ఎక్కువగా మోసపోతున్నారన్నారు. చాలా సవాళ్ల మధ్య సైబర్ నేరస్థులను తెలంగాణ పోలీసులు పట్టుకువస్తున్నారు. ఈ సంవత్సరం రూ.36 కోట్ల వరకు బాధితులకు తిరిగి ఇచ్చామని సివి.ఆనంద్ తెలిపారు. హ్యాక్ 2.0 కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా టాలీవుడ్ నటుడు అడవి శేషు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, మహారాష్ట్ర అడిషనల్ డిజిపి బ్రిజేష్ సంగ్, హెచ్‌సిఎస్‌సి జనరల్ సెక్రటరీ శేఖర్‌రెడ్డిలతో పాటు ఐపిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## పర్యవేక్షణ లేకనే ఆహార కలుషిత ఘటనలు

అంజయ్య నాయక్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో ఆహారం కలుషితం కావడానికి ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడమే కారణమని తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.అంజయ్య నాయక్ మండిపడ్డారు. గిరిజన సంక్షేమ శాఖ సిఎం వద్దే ఉండడం పని ఒత్తిళ్ల కారణంగా దృష్టి సారించకపోవడం, ఈ శాఖకు ముఖ్య కార్యదర్శి, కమిషనర్ ఒక్కరే కావడంతో అజమాయిషీ లేకుండాపోయిందన్నారు. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం వాంకిడిలో గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఫుడ్‌పాయిజన్ ఘటనలో తీవ్ర అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థినులు జ్యోతి(7వ తరగతి), మహాలక్ష్మి(8వ తరగతి)లను బుధవారం అంజయ్య నాయక్ పరామర్శించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడిన ఆయన వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అంజయ్య నాయక్ మాట్లాడుతూ ఈ 10నెలల కాలంలోనే నాగర్ కర్నూలు, సూర్యాపేట, మేడ్చల్, వరంగల్ వంటి అనేక జిల్లాలలో గిరిజన సంక్షేమ హాస్టళ్లలో జరిగిన ఘటనలు మరువకముందే వాంకిడీలో ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ సంఘటన చోటుచేసుకోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వాంకిడిలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలల్లో ఆహార కలుషితం ఘటన చోటుచేసుకుని రోజులు గడుస్తున్నా కారణాలను తేల్చడంలో గిరిజన సంక్షేమ శాఖ ,రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందాయని పేర్కొన్నారు. ఫుడ్ పాయిజన్ అసలైన కారణాలను తెలుసుకోకుండా మంత్రులు తలో మాట మాట్లాడడం బాధ్యతారహితమని మండిపడ్డారు. మంత్రులు చెప్పిన కారణాలు పూర్తి అవాస్తవమని ఆయన ఆరోపించారు. ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలను తెలుసుకుని సంబంధిత అధికారులపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలపై పెద్ద ఎత్తున తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో పోరాడం చేపడుతామని ఆయన హెచ్చరించారు.

34 మంది ఫుడ్ పాయిజన్ బారినపడితే ఇప్పటికీ ఎనిమిది మంది మంచిర్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, మరో ముగ్గురు విద్యార్థినులు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను ఆరా తీసినా ఆయన వారికి మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థినులను పరామర్శించిన వారిలో తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కోశాధికారి స్వరూప నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జర్పుల శివనాయక్,రమావత్ పాండు నాయక్ ఉన్నారు.

## 'అక్రిడిటేషన్'లపై కసరత్తు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జర్నలిస్టుల అక్రిడిటేషన్ నియమ, నిబంధనల రూపకల్పనపై కసరత్తు కొనసాగుతోంది. మార్గదర్శకాల కోసం ఏర్పాటు చేసిన 'సీనియర్ పాత్రికేయుల కమిటీ' బుధవారంనాడు హైదరాబాద్‌లోని సమాచార భవన్‌లో రెండవసారి సమావేశమైంది. కమిటీ అధ్యక్షుడు, మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ ఎస్.హరీశ్, కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ (సీనియర్ సంపాదకులు), ఎంఎల్‌సి ఆమెర్ అలీ ఖాన్, ఆర్.రవికాంత్ రెడ్డి (ది హిందూ), కె.నరహరి (సీనియర్ ఫోటో జర్నలిస్ట్), సమాచార శాఖ ఇన్‌చార్జ్ డైరెక్టర్ జగన్‌తో పాటు సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్రిడిటేషన్స్‌కు సంబంధించి, నూతన నియమ, నిబంధనలపై ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సుదీర్ఘంగా చర్చించారు. 16న మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. ఆ సమావేశంలో అక్రిడిటేషన్స్‌కు సంబంధించిన మార్గదర్శకాల విషయంలో తుదినిర్ణయం తీసుకోనున్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
**డివిజన్-14, జిహెచ్ఎంసి.**
**NIT. No. 38/E.E.14/GHMC/2024-25, తేది: 05.11.2024**
**పని పేరు:** జిహెచ్ఎంసి, కెజెడ్, డివిజన్-14 కింద వివిధ పనులు. **అంచనా విలువ / ఇసివి:** రూ.148.35 లక్షలు, **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది మరియు సమయం:** 07.11.2024న ఉ.11.00గం.ల నుండి 14.11.2024న ఉ.11.00గం.ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ -14, జిహెచ్ఎంసి, 5వ అంతస్తు అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in, పటాన్‌చెరు సర్కిల్-22లో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-14, జిహెచ్ఎంసి
DIPR R.O. No. : 6272-PP/CL/ADVT/1/2024-25, Date: 06-11-2024

**ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ పోయినవి**
నేను అనగా **మహమ్మద్ అలీమ్ ఖాన్ తండ్రి పేరు ఖాలెందర్ ఖాన్,** ఇంటి నంబరు: 7-64/4/D/3/2, అర్బత్ కాలనీ, బాన్సువాడ మండలం, జిల్లా కామారెడ్డి. గత నెల తేదీ 15-10-2024 నాడు ఇంటి నుండి కట్టే మిషన్‌కు మోటార్ సైకిల్‌పై సోమేశ్వర్ శివారుకు వెళుతుండగా నా యొక్క **ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ (1648/2016)** పోయినవి. డాక్యుమెంట్స్ దొరికినచో కింది నంబర్‌కు ఫోన్ చేసి తెలుపగలరు.
**Cell: 9121789675**

ఫోకస్

# కళాతరంగం

## కలగలసిన ఆటాపాటా..



మానసికోల్లాసానికి ఆటలు, పాటలను మించిన మార్గం లేదు. పాటల ద్వారా ఆటలను... ఆటల నేపథ్యంలో పాటలతో క్రీడాభిమానులను అలరిస్తున్న కాలికట్ (కేరళ)లోని మలబార్ క్రిస్టియన్ కళాశాల మాజీ ప్రొఫెసర్ వశిష్ట్ మరో ఆల్బమ్‌ను విడుదల చేశారు. ఇందులోని నాలుగు పాటలను వశిష్ట్ స్వయంగా రచించగా, ఆయద స్టూడెంట్ సిలూ ఫాతిమాతో ఆలపించింది. 'క్రీడా స్ఫూర్తి... ప్రపంచ శాంతి' ట్యాగ్ లైన్‌గల ఈ ఆల్బమ్‌లో మొదటి పాట ఒలింపిక్స్ విశిష్టతను తెలియచేస్తుంది. లెజెండరీ సాకర్ క్రీడాకారులు డిగో మారడోనా, లియోనెల్ మెస్సీలపై ఒక్కో పాట ఉంది. క్రికెట్ దిగ్గజం సచిన్ తెండూల్కర్‌పై ఓ పాట ఉంది. క్రీడాస్ఫూర్తి అలవడితే సమాజం ప్రశాంతంగా ఉంటుందని, క్రీడా సంబంధాల ద్వారా దేశాల మధ్య ఐక్యత, అవగాహన పెరుగుతాయని అంటున్న వశిష్ట్ తన తదుపరి ఆల్బమ్‌కు సన్నాహాలు చేస్తున్నట్టు ప్రకటించారు.

## 'పొపాయ్'కి ప్రేరణ ఫిగెల్

కార్టూన్లు అంటే ఇష్టపడేవారికి 'పొపాయ్' పాత్ర తెలిసే ఉంటుంది. అతని విచిత్రమైన చేష్టలు నవ్వుపుట్టిస్తాయి. ఆ కార్టూన్ క్యారెక్టర్‌కు ప్రేరణ ఒక మనిషి అంటే ఆశ్చర్యం కలగక మానదు. అతని పేరే ఫ్రాంక్ 'రాకీ' ఫిగెల్. అతను 1868లో పోలాండ్‌లో జన్మించిన ఫిగెల్, చిన్నతనంలోనే అమెరికా వలసవెళ్లి, ఇల్లినాయిస్‌లోని ఒక చిన్న పట్టణంలో స్థిరపడ్డాడు. యువకుడిగా ఉన్నప్పుడు అతను తరచు సముద్రం వద్దకు వెళ్లేవాడు. కాలక్రమేణ అక్కడి సెయిలర్లతో పరిచయం ఏర్పడింది. తనంతరం మర్చంట్ మెరైన్‌లో ఉద్యోగిగా మారాడు. సుమారు 20 సర్వీసు అనంతరం రిటైర్ అయ్యాడు. అనంతరం ఫిగెల్ ఇల్లినాయిస్‌లోని చెస్టర్ నగరంలో ఓ బార్‌లో బౌన్సర్‌గా నియమితుడయ్యాడు. ఈ క్రమంలో బారులో తాగి, ఏదైనా కారణాలతో ఘర్షణలకు దిగే వారిని నియంత్రించే క్రమంలో పోరాటాలు అనివార్యమయ్యాయి. నిజానికి తరచు గొడవ పడడం, ఎవరో ఒకరిపైన చేయిచేసుకోవడం అతని ప్రవృత్తి. అదే వృత్తిగా లభించడంతో రెచ్చిపోయాడు. తరచు యుష్టియుద్ధాలకు దిగేవాడు. ఈ ఘర్షణల వల్ల అతని కన్ను దెబ్బతిని వికృతంగా మారింది. దీనికి తోడు ఎప్పుడూ పైప్‌ను పీలుస్తూ ఉండేవాడు. ఎవరితోనైనా మాట్లాడాలంటే పైపును నోటికి ఒకవైపు ఉంచే సంభాషించేవాడు. బౌన్సర్‌గా తన ఖాళీ సమయంలో అతను తాను గొప్ప నావికుడినంటూ గొప్పలు చెప్పుకునేవాడు. తన సాహసకృత్యాలను



కష్టమర్లు, తోటి పనివారికి కథలుకథలుగా చెప్పేవాడు. అభియనాన్ని కూడా జతచేసి వర్ణించేవాడు. 'పొపాయ్' కార్టూన్ పాత్ర సృష్టికర్తీ ఎల్జీ క్రిస్లర్ సెగర్ చెస్టర్‌లో పెరిగాడు. యువకుడిగా ఉన్నప్పుడు ఫిగెల్‌ను కలిసేవాడు. ఆ పాత నావికుడు చెప్పే కథలు వింటూ గంటల తరబడి కూర్చునేవాడు. కొన్నేళ్ల తర్వాత సెగర్ కార్టూనిస్ట్ అయ్యాడు. 'థింబుల్ థియేటర్' అనే కామిక్ స్ట్రిప్‌ను అభివృద్ధి చేశాడు. తన కొత్త కామిక్ స్ట్రిప్ 'పొపాయ్ ది సెయిలర్ మ్యాన్'లో కీలక పాత్ర పొపాయ్‌కి మోడల్‌గా ఉండాలని అతను ఫిగెల్‌ను కోరాడు. అడిగిందే తడవుగా ఫిగెల్ అంగీకరించాడు. 'ఆలివ్ ఆయిల్' కూడా వాస్తవంగా ఒక వ్యక్తిని స్ఫూర్తిగా తీసుకొని సృష్టించినట్టు సెగర్ పలు సందర్భాల్లో పేర్కొనేవాడు. ఆ పాత్రను డోరా పాస్కెల్ ఆకృతి, ఆమె మాటతీరు ఆధారంగా నిర్మించాడు. 'పొపాయ్' కార్టూన్ స్ట్రిప్ అద్భుత విజయం సాధించగా, పిగెల్‌తో సెగర్ మిత్రత్వాన్ని చిరకాలం కొనసాగించాడు. అప్పుడప్పుడు అతనికి ఆర్థిక సాయం కూడా చేసేవాడు. 'పొపాయ్' అద్భుత సాసహకృత్యాలు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొందగా, ఆ పాత్రకు ప్రేరణనిచ్చిన ఫిగెల్‌కు తన ఆదాయంలో కొంత మొత్తాన్ని ఇవ్వడం వల్ల నష్టమేమీ లేదని అంటూ ఉండేవాడు. మొత్తానికి 'పొపాయ్' కార్టూన్ కారక్టర్ కారణంగా ఫిగెల్ మృత్యుంజయుడయ్యాడు. అతనితో పాటు సెగర్ కూడా చరితార్థుడయ్యాడు.



## ఘూమర్ నృత్యం



మన దేశంలో ఎక్కువ ప్రాచుర్యం పొందిన నృత్యరీతుల్లో ఘూమర్‌ను ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈ నృత్యానికి హర్యానా పుట్టినిల్లు. ప్రత్యేకించి మహిళలు మాత్రమే ప్రదర్శించే ఈ నృత్యం ప్రేక్షకులను అలరిస్తుంది. నృత్యకారిణులు చక్కటి అవగాహనతో, పద విన్యాసంతో, మెలికలు తిరుగుతూ నర్తిస్తారు. నర్తకీమంపలు నృత్యం చేస్తున్నప్పుడు సముద్రపు అలల్లా సుడులు తిరిగే వారి దుస్తుల కదలికల సొగసును వర్ణించడానికి మాటలు చాలవు. పెళ్ళిళ్ళు, తీజ్ వంటి పండగలు, ఇతర సంస్కృతిక సమావేశాల్లో ఈ నృత్య ప్రదర్శన ప్రేక్షకుల్లో, నర్తకుల్లో ఐక్యతను ఉత్సవ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. ఘూమర్ అనే రంగుల నృత్య ప్రదర్శన కనులకు విందు. మోకాళ్ల దిగువకు వుండే పొడవాటి పై దుస్తులు (ష్కర్టులు), రంగురంగుల దుపట్టాలతో వారి



నర్తన, కనులను తిప్పుకోనివ్వకుండా మైమరిపిస్తుంది. నృత్యం సమ్మోహన లయను కలిగి ఉంటుంది, ఇది పతాకస్థాయి సమీపించే కొద్దీ ప్రదర్శన వేగం పుంజుకుంటుంది. ఘూమర్, సాంప్రదాయ 'భిల్' తెగ జానపద నృత్యం. కేవలం పాడటం, నృత్యం చేయడం మాత్రమే కాదు, ఇది స్త్రీత్వానికి చిహ్నంగా ఉంది, యువతులు తాము ఇప్పుడు స్త్రీ తత్వం (పరిపూర్ణత)లోకి అడుగుపెడుతున్నామని ప్రకటించే ఒక ఆచారం. మార్వార్ ప్రాంతం ఘూమర్ నృత్యానికి కు ప్రసిద్ధి చెందింది.ఇందులో రాజస్థాన్ సమూహం తొలకరి సమయంలో, దీపావళి, హోలీ మరియు ఇత ర ఆచారాలు వంటి సందర్భాలలో నృత్యం చేస్తారు.స్త్రీలు అరచేతులు కొట్టడం, వేళ్ల విడదీయడం మరియు మెలికలు తిప్పడం వంటి మనోహరమైన సంజ్ఞలను ఉపయోగిస్తు పురుషులతో కలిసి పాడటం, నృత్యం చేయడం వంటివి ఉంటాయి. ఇది బహుశా దాని జానపద వస్త్ర ధారణ కు ఎక్కువగా ప్రసిద్ధి చెందింది చోలీ (రవికె ), ఘాగ్రా లేదా చనియా (పూర్తి లేదా మోకాలి పొడవుతో తిరుగుతున్న దుస్తులు), ముఖాన్ని కప్పి ఉంచే అపారదర్శక ముసుగులు ఈ వన్నీ నర్తించే మహిళకు వన్నె తెస్తాయి. వారి అలంకరణ దుస్తులు వారి అందాన్ని ద్విగుణికృతం చేస్తాయి

## జానపద కళలు.. చరిత్ర పాఠాలు..

నృత్యాలు, ఇతర జానపద కళారూపాలు ఆయా కాలాల సమాజ రీతులను వెల్లడిస్తాయి. వివిధ ప్రాంతాల చరిత్ర, ఆచారవ్యవహారాలు, నమ్మకాలపై జానపత సంస్కృతి ఆధారపడి ఉంటుంది. సమాజ సమూహాల మూలాలకు సంబంధించిన అంతర్‌దృష్టులను ఇవి భవిష్యత్ తరాలకు అందచేస్తాయి. కళాకారులు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలి వెళ్లినప్పుడు, వారి జానపద కళలు కొత్త రూపాన్ని సంతరించుకుంటాయి. ఉదాహరణకు హర్యానాలోని జానపద నృత్యాలపై రాజస్థాన్, పంజాబ్ తదితర పొరుగు రాష్ట్రాల ప్రభావం కనిపిస్తుంది. దస్తుల నుంచి సంగీత వాయిద్యాల వరకూ... పద విన్యాసాల నుంచి హావభావాల వరకూ.. అన్ని కోణాల్లోనూ పరస్పర ప్రభావం గోచరమవుతుంది. కాగా, కొన్ని ప్రాంతాలకు ప్రత్యేకించిన జానపద సాహిత్యం, కళా



శైలి ఉంటాయి. ముఖ్యంగా నృత్య రీతులకూ, ప్రాంతాలకు అవినాభావ సంబంధం ఉంటుంది. భరతనాట్యం అనగానే తెలుగు రాష్ట్రాలు గుర్తుకొస్తే.. భాంగ్రా అంటే పంజాబ్ అని టక్కున చెప్పేస్తారు. ఎన్నో విలక్షణ నృత్యరీతులు మన దేశంలో విరాజిల్లుతున్నాయి.

## వేగవంతంగా ధాన్యం కొనుగోలు

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్



**ప్రజాపక్షం/భువనగిరి :** ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని తెలంగా ణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. యాదా ద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా రైతు సంఘం సమావేశం ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ హాజరై మాట్లాడుతూ ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమచేయాలని అన్నారు. రైతులకు రూ.2 లక్షల పైబడిన రుణాలను వెంటనే మాఫీ చేయాలని రైతులు పండించిన పత్తి క్వింటాలకు మద్దతు ధర రూ.10,000 ఇవ్వాలని పశ్య పద్మ డిమాండ్ చేశారు. బోనసు దొడ్డ వడ్లకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరు రాజయ్య, రైతు సంఘం నాయకులు ఉప్పుల కొమరయ్య, జక్క దయాకర్ రెడ్డి, తెడ్డుఆంజనేయులు మల్లారెడ్డి, సంగం గణేష్ రామకృష్ణ, అంజయ్య, నల్లవెల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## సామిల్ వర్కర్స్ వేతనాలు పెంచాలి

### ఎఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** సామిల్ వర్కర్స్ వేతనాల పెంచాలని ఎఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, గౌరవ అధ్యక్షుడు పనస ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. వరంగల్ సామిల్ వర్కర్స్ యూనియ న్ కార్మికుల వేతనాల పెంపుకై జరిగిన సమావేశంకు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు దామర కుమార్, సురాసి రాజు ముకుందం అధ్యక్షతన బుదవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామిల్ వర్కర్స్ యూనియన్ కార్మికుల జీతభత్యాలు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచుకునే ఆనవాయితీ ఉందని అందులో భాగంగానే అక్టోబర్31వతేది వర కు పాత అగ్రిమెంటు అయిపోతుందని, అందుకు అనుగుణంగా వరంగల్ సా మిల్ ఆధ్వర్యంలో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సామిల్ అండ్ , టింబర్ డిపో ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు వేతనాల పెంపు అగ్రిమెంటు అక్టోబర్26 రోజున అగ్రిమెంట్ నోటీస్ ఇవ్వడం జరిగిందని, కా నీ సామిల్ అండ్ టింబర్ ఓనర్స్ అసోసియేషన్ వారు కార్మికులతో చర్చలు జరపకుండానే ఓనర్స్ మాత్రమే కూర్చొని మేము ఎలాంటి వేతనాలు పెంచలేమని తిరిగి నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో కార్మికుడి రెక్కడితే గాని డొక్క నిడే పరిస్థితులు కళ్ల కొట్టొచ్చినట్టుగా అవుపడతాయి నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, మరి వైద్యం, విద్య అంతుచిక్కని పరిస్థితులలో కార్మికుడు కొట్టుమిట్టాడుతున్నారు. సామిల్ కార్మికుల గత ఒప్పందం కంటే 50శాతం పెంచి వేతనాల అగ్రిమెంట్ను రాతపూర్వకముగా కార్మికులకు మరియు కార్మిక సంఘాల నాయకులకు టింబర్ ఓనర్స్ అసోసియేషన్ చర్చలు జరిపి ఇవ్వాలని లేని పక్షంలో సమ్మె తప్ప మరొకటి లేదని వారు అన్నారు. ఈనెల నవంబర్ 15వ తేదీ నుండి కార్మికులు సమ్మెకు పోవాల్సి వస్తుందని దీనికి ప్రధాన బాధ్యత సామిల్ అండ్ టింబర్ ఓనర్స్ అసోసియేషన్ దే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని వాడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదుగుల బక్కయ్య, ప్రవీణ్ కుమార్, రాజేంద్రప్రసాద్ , ఎస్.కె సత్తార్, వెన్నం రవి, అశోక్, యస్ కే యఖుబ్ , జన్ను ముత్యం, కృష్ణ. రోయల రమేష్, టి. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## తుదిశ్వాస వరకూ... కమ్యూనిస్టుగానే మల్లయ్య



### కాచిరాజుగూడెంలో సంస్మరణ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఎత్తిన ఎర్రజెండా విడవకుండా తన తుదిశ్వాస వరకు ఎర్రబోయిన మల్లయ్య కమ్యూనిస్టుగానే కొనసాగారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇటీవల మృతి చెందగా బుధవారం ఖమ్మంరూరల్ మండలం కాచిరాజుగూడెంగ్రామంలో దశదినకర్మను నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణసభలో కూనంనేని మాట్లాడారు...అనేక పార్టీలు అధికారం కోసం పుట్టి అవి పోగానే కనుమరుగవుతుంటాయన్నారు. కానీ కమ్యూనిస్టు పార్టీలు అధికారం కోసం కాకుండా తాడిత, పీడిత ప్రజల కోసం పనిచేస్తూ ఎప్పుడూ అజరామరంగానే ఉంటాయన్నారు. అటువంటి పార్టీలో గౌరవం, నిజాయతీ, నిబద్ధత ఉంటాయని, ఆ సభ్యుడిగా మరణించిన తర్వాత కప్పే ఎర్రజెండా వాటికి నిదర్శనంగా పేర్కొన్నారు. మల్లయ్యను ఆదర్శంగా తీసుకుని నేటి యువత ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర రామ్మూర్తి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేములు, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, పగీళ్ల వీరభద్రం, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటుకల రామకృష్ణ, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు పాసంగుల చందర్రావు, సాదిక్‌అలీ, శ్రీను తదితరలు పాల్గొన్నారు.

## జనార్ధన్ సేవలు మరువలేం

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్

**ప్రజాపక్షం / జనగామ ప్రతినిధి :** సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు , బసి సంఘాల జిల్లా అధ్యక్షులు మంగళంపల్లి జనార్ధన్ సేవలు మరువలేమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాల మల్లేష్ అన్నారు. మంగళంపల్లి జనార్ధన్ ఇటీవల మృతి చెందగా ఆయన సంతాప సభ బుధవారం జనగామ పట్టణంలోని పంక్షన్‌హాల్‌లో జరిగింది. సంతాప సభకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. మంగళంపల్లి జనార్ధన్ చిన్న వయస్సు నుండే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితులై సిపిఐలో చేరి చివరి వరకు పనిచేశారన్నారు. అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని, వ్యవసాయ కార్మికులకు కూలి రేట్ల కోసం పోరాటాలు చేసిన జనార్ధన్ చేనేత కార్మక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా వారి హక్కులు, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వం నుండి అందించాల్సిన సహాయం కోసం పోరాటం చేశారన్నారు. బిసి హక్కుల సాధన సమితి నాయకుడిగా బిసి హక్కుల కోసం పోరాటం చేశాడని, నేడు కులగణన జరగడం అంటే అలాంటి పోరాటాలే కారణమయ్యాయన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన జనార్ధన్ అమరుడైనప్పటికి ప్రజల గుండెల్లో మాత్రం చెరగని ముద్ర వేసుకున్నాడన్నారు. ఆయన చేసిన అనేక ఉద్యమాల ద్వారా పేదలకు ఎంతో మేలు జరిగిందని, నేడు ప్రతి ఒక్కరు ఆయన ఆశయాల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జనార్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డి సాయిలుగౌడ్, యాదాద్రి జిల్లా కార్యదర్శి అశోక్, సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్, మోటే శ్రీశైలం, రావుల సదానందం, బట్ల బాబు, మచ్చ బాలనర్సయ్య, వైకుంఠం, లక్ష్మి నరసయ్య, జి సఖి, బట్టు పాండు, సిహెచ్ మల్లేశం, గట్టు మల్లయ్య, భూమయ్య, తదతరులు పాల్గొన్నారు.



## దోపిడీ పాలకవర్గాలపై సిపిఐ సమరశీల పోరాటాలు

### సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి



**ప్రజాపక్షం / నర్సంపేట :** దోపిడి పాలకవర్గాలపై పోరాటాలు చేసిన సిపిఐ, భూ సంస్కరణ చట్టాన్ని తీసుకొచ్చి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర సిపిఐదని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. సిపిఐ వరంగల్ మండల సమి తి సభ్యుల సమావేశం గాంధీ నగర్‌లో మేడిది అశోక్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీకి డిసెంబర్ ఒక్కోటోవతేది నాటికి 100 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా వాడవాడలో ఎర్రజెండాలు ఎగురవేసి పార్టీ చరిత్రను ప్రజలకు తెలిసే విధంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని, అందుకోసం సిపిఐ కార్యకర్తలు కార్యముకులై ముందుకు సాగాలని ఆయన అన్నారు. దేశంలో దోపిడీ పాలకవర్గాలు అవలంబించే దోపిడి విధానాలకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలుగా ప్రజల పక్షాన నిలబడి అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాడింది. కమ్యూనిస్టు పార్టీ దున్నేవాడికే భూమి కావాలని భూసంస్కరణలు వచ్చే విధంగా పోరాడి సాధించి లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచింది సిపిఐ అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె బాష్మియాలు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పాలక పార్టీలు ప్రజలకు అనేక వాగ్ధానాలు చేసి ఎన్నికల తర్వాత ఆ వాగ్ధానాలను విస్మరించి పాలను సాగిస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న గుడిసె వాసులకు పట్టలు ఇచ్చి అని వసతులు కల్పించేందుకు ప్రభుత్వాం చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ మండల కార్యదర్శి బుస్స రవీందర్ ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు, ఏఐవైఎఫ్,ఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్బంధాలతో పరిపాలన సాగిస్తున్నారు : నెల్లికంటి



**ప్రజాపక్షం/మర్రిగూడ :** కార్మిక రైతాంగ హక్కుల కోసం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న అసమాన త్యాగాలు చేసిన సిపిఐ వందవ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం సిపిఐ మర్రిగూడెం మండల సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సత్యం మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు లేని దోపిడీ లేని సమాజం నిర్మించాలని అసమాన త్యాగాలు చేస్తూ కార్మిక కర్షక రాజ్యం కోసం పోరాటం చేస్తున్న సిపిఐ పార్టీ సుదీర్ఘ ప్రయాణం సాగిస్తుందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మాత్రము విభజన చేస్తూ కార్పొరేట్ వర్గాలకు దేశాన్ని తాకట్టు పెడుతూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతుందని అన్నారు. రాజ్యాంగ విలువలని తుంగలో తొక్కి నిర్బంధాలతో పరిపాలన సాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కుల గణనను చేయడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, సహయ కార్యదర్శి బి.సురేష్ , మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలి

### ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీలో భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) జిల్లా జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదనూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన మహాలక్ష్మి పథకంని వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అనేక హామీ లు ఇచ్చి నెరవేర్చలేదు అని అన్నారు. హక్కుల పైన,చట్టాల పైన మహిళలు చైతన్యవంతం కావాలని కోరారు. భారత జాతీయ మహిళా సమా ఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యును మరింత బలోపేతం చేయాలని మహిళా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కోరిమి సుగుణ, గోలి లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ విలువలను ధ్వంసం చేసేందుకు మోదీ యత్నం

### ప్రియాంకా గాంధీ విమర్శ



**వయనాడ్ :** సమానత్వం, న్యాయం, లౌకికవాదం వంటి రాజ్యాంగ విలువలను విధ్వంసం చేసేందుకు బిజెపి, నరేంద్ర మోదీ సహా ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వయనాడ్‌లో ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న యుడిఎఫ్ అభ్యర్థి ప్రియాంకా గాంధీ వాద్రా విమర్శించారు. కాషాయ పార్టీపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు. బిజెపి గత దశాబ్ద కాలం నుంచి విభజన రాజకీయాలకు పాల్పడుతుందని, వాస్తవ సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించి మరోసారి అధికారంలోకి రావాలని చూస్తోందని దుయ్యబట్టారు. మళప్పురం జిల్లా వండూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని చెరుకోడ్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ప్రియాంక పాల్గొని మాట్లాడారు. దేశంలో విభజన రాజకీయాలు పెరిగితే రోజువారీ జీవితంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి నోచుకోవన్నారు. అనంతరం వయనాడ్ నియోజకవర్గంలోనే తుఫూర్, కాళికవు పట్టణంలోనూ నిర్వహించిన సమావేశాల్లో ప్రియాంక మాట్లాడారు. తనను ఎన్నుకున్న ప్రజలను విస్మరించి అధికారంలో ఉండేందుకు వారిని ఉపయోగించుకునే నాయకుడు మోదీ అని ప్రియాంక ఆరోపించారు. అధికారంలో ఉన్నంత కాలం ప్రజలను విభజించడానికి వివిధ వర్గాలు, ప్రజలలో అపనమ్మకం, భయాన్ని వ్యాప్తి చేసే నాయకుడని ప్రియాంక మండిపడ్డారు. ప్రజల అవసరాలను విస్మరించారని, అతని ఏకైక లక్ష్యం ఎలాగైనా అధికారంలో ఉండటమేనని దుయ్యబట్టారు. మోదీ ప్రభుత్వ రంగ సంస్థలను (పిఎస్‌యు) తన 'వ్యాపార స్నేహితులకు' విక్రయించారని, బడా వ్యాపారాలకు రూ. 16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని, రైతులకు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు నామ్‌కే వాస్తే మద్దతు ఇస్తున్నారని ప్రియాంక విమర్శించారు. చిన్న, మధ్యతరహా వ్యాపారాలను 'దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక' అని ఆమె అభివర్ణించారు. అవి దేశానికి గణనీయమైన ఉపాధిని అందిస్తున్నాయని, అయితే వారికి రైతుల మాదిరిగానే మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. వయనాడ్‌లో తన ఐదు రోజుల ప్రచారంలో భాగంగా నాల్గవ రోజు ప్రియాంక మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ విధానం వల్ల నిరుద్యోగం పెరిగిందని, గత దశాబ్దంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని పేర్కొన్నారు. వివిధ వర్గాల మధ్య భయం, అపనమ్మకాన్ని వ్యాప్తి చేసే వ్యూహాలను ఆమె ఖండించారు. అలాంటి వారికి భారత రాజకీయాల్లో స్థానం ఉండదని హెచ్చరించారు. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ, సుగంధ ద్రవ్యాలు వంటి నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన వయనాడ్‌లో వ్యవసాయంలో భవిష్యత్తును చూడని చాలా మంది రైతులు ఉన్నారని ఆమె అన్నారు. నియోజకవర్గంలో తాగునీరు, విద్య, వైద్యం అందుబాటులో లేకపోవడం, విద్యార్థులతో సహా నివాసితులు విదేశాల్లో అవకాశాలను వెతుక్కునేలా చేయడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు. పార్లమెంట్‌లో, ఇతర వేదికలలో వారి ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తానని హామీనిచ్చారు. వాయనాడ్ కు తాను 'ఫైటర్' అవుతానని ప్రియాంక ఓటర్లకు భరోసా ఇచ్చారు. 'నేను వెనకడుగు వేయను. మీ కోసం పోరాడతాను. నిరాశపరచను. ఇప్పుడు మనం కుటుంబంగా ఉన్నాము' అని చెప్పుకొచ్చారు.

# దేశంలో కుల గణన జరగాలి

### 50 శాతం రిజర్వేషన్ల గోడను బద్దలు కొడతాం : రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ :** దేశంలో కుల గణన జరగాలని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మరోసారి ఉద్ఘాటించారు. కుల గణన వల్ల దళితులు, ఒబిసిలు, ఆదివాసీలకు జరిగిన అన్యాయం బహిర్గతమవుతుందని పేర్కొన్నారు. కుల గణనకు నిజమైన అర్థం న్యాయమని, తమ పార్టీ కూడా '50 శాతం' రిజర్వేషన్ పరిమితి గోడను బద్దలు కొడుతుందన్నారు. ఈనెల 20న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బుధవారం నాగ్‌పూర్‌లో జరిగిన సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్‌లో రాహుల్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్), అధికార బిజెపిపై ప్రతిపక్ష నాయకుడు తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని, ఆ తరువాత దేశ గళంపైకూడా దాడి చేస్తారని ఆరోపించారు. కుల గణన వల్ల సాధారణ (కేటగిరీ), దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, మహిళలు తదితరులందరికీ న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కుల గణన అన్నింటినీ తేటతెల్లం చేస్తుందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం కేవలం పుస్తకం మాత్రమే కాదు, జీవన విధానం, జీవన తత్వశాస్త్రమని రాహుల్ స్పష్టం చేశారు. కుల గణన అనేది అభివృద్ధికి ఆదర్శమని ఆయన అన్నారు. కుల గణనపై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ఏ వైఖరి తీసుకుంటున్నది, ఏం చెప్పదల్చుకున్నారో వెల్లడించాలన్నారు. మీరు ఏమి చేసినా కుల గణన జరుగుతుందని తాను చెప్పాలనుకుంటున్నానన్నారు. కుల గణన గురించి మాట్లాడినప్పుడల్లా రాహుల్ గాంధీ దేశాన్ని విభజించాలని చూస్తున్నారని మోదీజీ అంటున్నారని, 90 శాతానికి పైగా ఉన్న ప్రజలకు న్యాయం జరిగేలా పోరాడుతున్నానని దేశానికి చెప్పాలని ప్రధాని నరేంద్ర మోదీనుద్దేశించి వ్యాఖ్యానించారు. సమానత్వం, ఒక మనిషి-ఒక ఓటు, ప్రతి ఒక్కరి గౌరవం, ప్రతి మతం, కులం, రాష్ట్రం, భాష గురించి రాజ్యాంగంలో పేర్కొన్నారన్నారు. 'కానీ ఆర్‌ఎస్ఎస్, బిజెపికి చెందిన వ్యక్తులు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని, కేవలం పుస్తకంపైనే దాడి కాకుండా, దేశ గళంపైనా దాడి చేస్తున్నారన్నారు. దేశంలో ఎన్నికల సంఘం వంటి అనేక సంస్థలు రాజ్యాంగం ఇచ్చిన బహుమతి అని గాంధీ అన్నారు. రాజులు, యువరాజులకు ఎన్నికల సంఘం ఉండేది కాదని ఆయన పేర్కొన్నారు. అదానీ కంపెనీల్లో ఒక్క దళిత, ఒబిసి, ఆదివాసీ కూడా కనిపించరన్నారు. దళితులు, ఒబిసిలు, గిరిజనులకు ప్రభుత్వ ఉన్నత పదవులు, న్యాయవ్యవస్థ, కార్పొరేట్లు, ఇతర ముఖ్యమైన సంస్థలలో ప్రాతినిధ్యం లేకపోవడం మన ముందున్న అతిపెద్ద ప్రశ్న అన్నారు. ఐదు శాతం మంది ప్రజలు దేశాన్ని నడుపుతున్నారని, స్టాక్ మార్కెట్ పెరిగినప్పుడే వారికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. రాజ్యాంగం లేకుండా ఐఐటీలు, ఐఐఎంల వంటి పబ్లిక్ హెల్త్ కేర్, విద్యాసంస్థలు ఉండవని ఆయన అన్నారు. ఆర్‌ఎస్ఎస్ నేరుగా రాజ్యాంగంపై దాడి చేయదని, ఎందుకంటే తాము ఓడిపోతామని భయపడుతుందని, రహస్యంగా, వివిధ రూపాల్లో 'వికాస్' (అభివృద్ధి), 'ప్రగతి' (ప్రగతి), ఆర్థిక వ్యవస్థ వంటి పదాలను ఉపయోగించి దాడి చేస్తోందని విమర్శించారు. శిశు మందిరాలు, ఏకలవ్య పాఠశాలల వంటి విద్యా సంస్థల ద్వారా ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగంపై పరోక్షంగా దాడి చేస్తుందన్నారు.

# నాందేడ్ నార్త్ బరిలో 33 మంది

### అత్యల్పంగా షహదా స్థానంలో ముగ్గురు పోటీ

**ముంబయి :** మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలకు ఈనెల 20వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల 4వ తేదీనతో నామినేషన్ల ఉపసంహారణ ప్రక్రియ ముగిసింది. నాందేడ్ ఉత్తర అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధికంగా 33 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నందుర్బర్ జిల్లాలోని షహదా స్థానంలో అత్యల్పంగా ముగ్గురు పోటీలో ఉన్నారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్ బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలను వెల్లడించింది. మొత్తం 288 సీట్లలో 4,140 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. రాష్ట్రంలో మొత్తం 9.7 కోట్ల ఓటర్లు ఉండగా, 18–19 ఏళ్ల వయస్సుగల వారు 22,22,704 మంది ఉన్నట్లు ఎన్నికల కమిషన్ అధికారి చెప్పారు. మహారాష్ట్రలో 6,101 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు, 6.41 లక్షల మంది దివ్యాంగులు, 1.16 లక్షల మంది సేవా ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల ముఖ్య అధికారి ఎస్. చోకలింగం తెలిపారు. ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగేందుకు ముంబయి, థానె, పుణెలోని నివాసిత కాంప్లెక్స్‌లలో పోలింగ్ కేంద్రాలను పెంచామని, 1,181 కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అదే విధంగా స్లమ్ ఏరియాల్లో 210 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సిఇఒ వెల్లడించారు. రాష్ట్రంలో సరిపడినన్ని ఇవిఎంలు ఉన్నాయన్నారు. మొత్తంగా 1,00,186 పోలింగ్ స్టేషన్లు, 2,21,600 బ్లాలట్ యూనిట్లు, 1,21,886 కంట్రోల్ యూనిట్లు, 1,32,094 వివిప్యాట్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. 288 స్థానాల్లో 142 మంది సాధారణ అబ్జర్వర్లు, 41 మంది పోలీస్ అబ్జర్వర్లు, 71 మంది వ్యయ సూపర్‌వైజర్లు ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఈనెల 23వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది.

# సిద్ధరామయ్యను ప్రశ్నించిన లోకాయుక్త పోలీసులు

### కేసును సిబిఐకి అప్పగించాలని బిజెపి ఎమ్మెల్యే టిఎస్.శ్రీవాత్సవ డిమాండ్



**మైసూర్ :** కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు మైసూరు నగర అభివృద్ధి సంస్థ (ముడా) స్థల కేటాయింపు కేసు మెడకు చుట్టుకున్న పామును తలపిస్తోంది. లోకాయుక్త పోలీసులు బుధవారం నాడు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ముడా స్థల కేటాయింపు కేసులో ప్రశ్నించారు. విచారణకు హాజరు కావాలంటూ లోకాయుక్త పోలీసులు ఆయనకు సమన్లు జారీచేయడంతో సిద్ధరామయ్య లోకాయుక్త ముందు హాజరయ్యారు. కాగా, లోకాయుక్త సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్‌పి) టిజె.ఉదేష్ నేతృత్వంలోని విచారణ బృందం ముఖ్యమంత్రిని అడిగిన ప్రశ్నలకు స్పందించారని అధికార వర్గాలు వెల్లడించాయి. 'దాదాపు రెండు గంటలపాటు సిద్ధరామయ్యను ప్రశ్నించే ప్రక్రియ కొనసాగింది' అని లోకాయుక్త అధికారి ఒకరు చెప్పారు. లోకాయుక్త పోలీసులు ఎఫ్ఐఆర్‌లో ముఖ్యమంత్రి పేరును 'ఎ1' (అక్యూజ్‌డ్ నెంబర్ 1) గా చేర్చారు. ఆయన సతీమణి బిఎం.పార్వతి పేరిట మైసూరు నగర అభివృద్ధి సంస్థ 14స్థలాలను కేటాయించడంలో అవకతవకలు చోటుచేసుకున్నాయన్న అభియోగాలను సిఎం సిద్ధరామయ్య ఎదుర్కొంటున్నారు. అక్టోబరు 25న ఎఫ్ఐఆర్‌లో 'ఎ2' నమోదు అయినటువంటి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సతీమణిని లోకాయుక్త ప్రశ్నించింది. సిద్ధరామయ్య, ఆయన సతీమణి, బావమరిది మల్లికార్జునస్వామి మరియు దేవరాజ్ స్వామి వారి నుంచి భూమిని కొనుగోలు చేసి పార్వతికి బహుమతిగా ఇచ్చాడు. ఇతరుల పేర్లను కూడా మైసూర్ లోకాయుక్త పోలీస్ సంస్థ సెప్టెంబరు 27న నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నది. అయితే స్వామి, దేవరాజ్‌లను ఇప్పటికే లోకాయుక్త పోలీసులు ప్రశ్నించారు. లోకాయుక్త విచారణ నేపథ్యంలో ప్రతిపక్ష బిజెపి ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. బిజెపి ఎమ్మెల్యే టిఎస్. శ్రీవాత్సవ నేతృతవ్వంలో నిరసనకారులు సిద్ధరామయ్యను గద్దెదిగాలని, దర్యాప్తు ఎదుర్కోవాలని నిలదీస్తున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి పదవిలో ఉంటే ఆయనపై దర్యాప్తు ఎలా నిష్పక్షపాతంగా సాగుతుందని వారు ప్రశ్నిస్తున్నారు. అందుకే ఈ కేసును సిబిఐకి అప్పగించాలని బిజెపి ఎమ్మెల్యే శ్రీవాత్సవ డిమాండ్ చేస్తున్నారు.

**అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చా..**
**వారికి నిజమే చెప్పా : సిఎం సిద్ధరామయ్య**

మైసూరు నగర అభివృద్ధి సంస్థ (ముడా) కేసులో లోకాయుక్త పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను సమాధానం ఇచ్చానని, వారికి నిజమేచెప్పానని లోకాయుక్త పోలీసుల విచారణ ముందు హాజరైన తర్వాత సిద్ధరామయ్య చెప్పారు. ఆయనను మొదటి నిందితుడిగా లోకాయుక్త పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చిన విషయం తెలిసిందే. దాదాపు రెండుగంటలపాటు విచారణ కొనసాగింది. ప్రతీది చట్టపరంగానే జరుగుతోంది. బిజెపి, జెడి(ఎస్) తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయి. 'లోకాయుక్త పోలీసులు ముడా స్థల కేటాయింపు కేసు విచారణలో భాగంగా నన్నుఅడిగిన ప్రశ్నలు అన్నింటికీ నేను సమాధానం ఇచ్చాను. వారు రికార్డు చేశారు. వారు తదుపరి విచారణ కొనసాగిస్తారు' అని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ సందర్భంగా చెప్పారు. ఏదైనా తప్పు జరిగిందా లేదా అనేది న్యాయస్థానం నిర్ణయిస్తుంది. తన ప్రతిష్టపై ఇప్పటి వరకూ ఎలాంటి మచ్చలేదని, ఇప్పటి వరకూ తనకు వ్యతిరేకంగా వచ్చినవన్నీ కేవలం ఆరోపణలు మాత్రమేనని సిఎం సిద్ధరామయ్య చెప్పారు. తనపై వచ్చిన తప్పుడు ఆరోపణలు అన్నింటికీ నేను స్పందించానని, ఆ ఆరోపణలు వాస్తవమేనా? కాదా? అని పోలీసుల దర్యాప్తు సమయంలో తేలుతుందని, న్యాయస్థానాలు ఆ ఆరోపణలపై తీర్పు ప్రకటిస్తుందని ఆయనను సిఎం సిద్ధరామయను అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# హిమాచల్‌ప్రదేశ్ పిసిసి రద్దు

**సిమ్లా :** కాంగ్రెస్ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. హిమాచల్‌ప్రదేశ్‌లో పిసిసి యూనిట్‌ను రద్దు చేసింది. దీనికి పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ అధికారికంగా ప్రకటించింది. 'రాష్ట్రంలోని పిసిసి యూనిట్‌తో పాటు జిల్లా, బ్లాక్ కమిటీలు రద్దు చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి పార్టీ అధిష్ఠానం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుంది'' అని పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో వెల్లడించారు. కాగా.. 2019లోనూ కాంగ్రెస్ ఇలాంటి ప్రయత్నమే చేసింది. ప్రస్తుతం పిసిసిగా చీఫ్‌గా ఉన్న ప్రతిభా సింగ్‌ను ఇటీవల సిడబ్ల్యుసిలోకి తీసుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో పిసిసి విభాగాన్ని రద్దు చేసినప్పటికీ అధ్యక్షుడిగా కుల్‌దీప్ సింగ్ రాథోడ్‌ను నియమించింది. ప్రస్తుతం రద్దు చేయడం కాంగ్రెస్ ప్రణాళికలో భాగమంటూ సంబంధిత వర్గాలు తెలిపాయి.

# యుపి ప్రభుత్వంపై 'సుప్రీం' ఆగ్రహం

### నోటీసులు ఇవ్వకుండా ఆక్రమణ పేరుతో ఇల్లు కూల్చివేస్తారా?
### బాధితుడికి రూ.25లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశం

**న్యూఢిల్లీ :** 2019 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రోడ్డు విస్తరణ సందర్భంగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రాత్రికి రాత్రే ఒక వ్యక్తి ఇల్లును అక్రమంగా కూల్చివేసిన సంఘటనపై బుధవారం సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి డివై.చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం సీరియస్ అయ్యింది. రోడ్డు విస్తరణ సమయంలో ఆక్రమణల తొలగింపునకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు , కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించేలా మర్గాదర్శకాలు జారీచేసింది. సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి డివై.చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ జెబి.పార్థివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసులో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. 2019లో రోడ్డు విస్తరణలో భాగంగా ప్రభుత్వం తన ఇంటిని కూల్చివేయడాన్ని ఆక్షేపిస్తూ మహరాజ్‌గంజ్ జిల్లా నివాసి మనోజ్ తిబ్రేవాల్ ఆకాశ్ సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను త్రిసభ్య ధర్మాసనం విచారణ చేసింది. 'మీరు రోడ్డు విస్తరణలో ఆక్రమణల తొలగింపు పేరుతో రాత్రికి రాత్రే బుల్డోజర్లతో ఇంటిని నేలమట్టం చేయలేరు. మీరు ఆ కుటుంబానికి ఇంటిని ఖాళీ చేసేందుకు సమయం ఇవ్వలేదు. ఆ ఇంట్లో ఉన్న వస్తుసామగ్రి సంగతేమిటి?' అని ధర్మాసనం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రాతినిధ్యం వహించిన న్యాయవాదిని ప్రశ్నించింది. మహరాజ్‌గంజ్ జిల్లాలో ఇంటిని కూల్చివేసిన సంఘటనపై వెంటనే విచారణ చేపట్టాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై.చంద్రచూడ్ త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.ఆ ఇల్లు ఆక్రమణ పరిధి కిందకు వచ్చిందని కనుగొన్నప్పుడు ఆక్రమణదారుకు ప్రభుత్వం ఆక్రమణ స్థలం నుంచి ఇంటిని తొలగిస్తున్నామని నోటీస్ ఇవ్వాల్సి ఉండేదని, లౌడ్ స్పీకర్ పట్టుకుని ఇల్లు ఖాళీచేయాలని ఆదేశిస్తే అది సహజన్యాయ సూత్రాలకు విరుద్ధమేనని స్పష్టం చేసింది.
ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బాధితుడైన పిటిషన్‌దారుకు రూ.25లక్షల నష్ట పరిహారాన్ని చెల్లించాలని బెంచ్ ఆదేశించింది. రోడ్డు విస్తరణ కోసం ఆక్రమణల తొలగింపు కోసం ఒక ప్రొసీజర్ పాటించేలా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాం తాలకు మార్గదర్శకాలు రూపొందించిన ఆదేశాల కాపీని దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కారదర్శులకు పంపించాలంటూ డివై.చంద్రచూడ్ బెంచ్ రిజిస్ట్రార్ (జ్యుడిషియల్)ను ఈ సందర్భంగా ఆదేశించింది

# సిఆర్‌డిఎ పరిధి 8,352 కి.మీ

### అమరావతి ఒఆర్‌ఆర్, విజయవాడ తూర్పు బైపాస్‌కు గ్రీన్ సిగ్నల్
### డేటా సెంటర్, డ్రోన్, సెమీకండక్టర్ డిస్‌ప్లే పాలసీలకు ఆమోదం
### రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు



**అమరావతి :** రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) సహజ పరిధి అయిన 8,352.69 చదరపు కిలోమీటర్లకు పునరుద్ధరించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. దీనిలో భాగంగా 1069.55 చ.కి. సత్తెనపల్లి మున్సిపాలిటీని, పల్నాడు జిల్లా పరిధిలోని ఆరు మండలాల్లోని 92 గ్రామాలను, బాపట్ల జిల్లా 5 మండలాల పరిధిలోని 62 గ్రామాలు సీఆర్‌డీఏ పరిధిలోకి రానున్నాయి. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఐదో ఇక్యాబినెట్ సమావేశం వివిధ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. మంత్రివర్గ సమావేశ వివరాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు. డ్రోన్ వినియోగాభిరుచిని పెంచేలా, అత్యవసర, ఇతర సేవలను వేగవంతం చేసేలా రాష్ట్ర డ్రోన్ కార్పొరేషన్ రూపొందించిన పాలసీకి, ఆంధ్రప్రదేశ్ డేటా సెంటర్ పాలసీ 4.0 కి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ సెమీకండక్టర్ అండ్ డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ 4.0ని కూడా ఆమోదించింది. అమెరికా, యూరప్ దేశాలకు సంబంధించిన సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమలు గుజరాత్, కర్నాటక, మహారాష్ట్రల్లో ఏర్పాటయ్యాయి. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌ను కూడా తీర్చిదిద్దేందుకు ఈ పాలసీ ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రివర్గం అభిప్రాయపడింది.

**మంత్రివర్గం తీసుకున్న మరికొన్ని నిర్ణయాలు ఇవే...**

ల్యాండ్ గ్రాబింగ్ (నిషేధం) చట్టం 1982 ని రద్దు చేస్తూ ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు2024 అమలుకు సంబంధించిన ముసాయిదా బిల్లు కు ఆమోదం. ఈ చట్టం ప్రకారం 10 నుంచి 14 సంవత్సరాల పా టు శిక్ష, గ్రాబ్ చేయబడిన ల్యాండ్ విలువతో పాటు నష్టపరిహారా న్ని కూడా వసూలు చేస్తారు. ప్రభుత్వ భూముల రక్షణకు పదునైన చట్టం అమల్లోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కసరత్తులో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

పంచాయతీరాజ్ పరిధిలో 4.45 లక్షల పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు రూ.331 కోట్లు చెల్లించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సదరు కాంట్రాక్టర్లకు 12 శాతం వడ్డీ కూడా ఇవ్వాలన్న విషయంపై ప్రభుత్వం పరిశీలన చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

జ్యుడీషియల్ ఆఫీసర్ల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 61 సంవత్సరాలకు పెంపు

ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ చట్ట సవరణల ఆర్డినెన్స్‌ల స్థానంలో రూపొందించిన మూడు ముసాయిదా బిల్లులకు ఆమోదం

చిత్తూరు జిల్లా కుప్పం ప్రధాన కేంద్రంగా కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ పునరుద్ధరణ

పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి కోసం పిఠాపురం ప్రధాన కేంద్రంగా పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు

కోర్సు పూర్తి అయిన వెంటనే విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేయాలనే లక్ష్యంతో ఫీజు రీయంబర్స్‌మెంట్ పాత పద్ధతిలో కళాశాలలకు జమ. గత ప్రభుత్వంలో అమలు చేసిన విధానానికి ప్రస్తుత ప్రభుత్వం స్వస్తి పలికింది.

కాకినాడ జిల్లా పిఠాపురంలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా అభివృద్ధి, 66 నూతన పోస్టులు మంజూరు

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ (సవరణ) చట్టం 2020 లోని సెక్షన్ 3ని సవరించడానికి ముసాయిదా బిల్లు ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. 1990లో 6 పైసలు ఉన్న ఎలక్ట్రిసిటీ డ్యూటీని 2020లో రూ.1.00కు పెంచడం జరిగింది. అయితే ప్రైవేటు పెట్టుబడిదారులు ఈ ఎలక్ట్రిసిటీ డ్యూటీ నుంచి తప్పించుకునేందుకు కోర్టులకు వెళ్లారు. ఈ క్రమంలో ఎలక్ట్రిసిటీ డ్యూటీ బకాయిలను వసూలు చేసేందుకు ఈ ముసాయిదా బిల్లును రూపొందించారు.

50 ఎకరాల వరకు ఏపీఐఐసీ ద్వారా పరిశ్రమల యూనిట్లకు భూమిని కేటాయించే విధానం పునరుద్ధరణ

అవుటర్ రింగ్ రోడ్, అమరావతి సిటీ, విజయవాడ తూర్పు బైపాస్ మంజూరు కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఆమోదం

రాజధాని అమరావతికి అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్‌ఆర్) ను 189 కిలోమీటర్ల పొడవున నిర్మించాలన్నది ప్రతిపాదన. ఎక్స్‌ప్రెస్ హైవేలు, ఎకనమిక్ కారిడార్లు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, పారిశ్రామిక పార్కులను ఓఆర్‌ఆర్‌కు అనుసంధానించనుండడంతో రాజధానికి ఆకర్షణగా నిలుస్తాయి. ఓఆర్‌ఆర్ పరిధిలోకి బెంగళూరువిజయవాడ కారిడార్, విజయవాడనాగపూర్ కారిడార్, ఎన్‌హెచ్16, ఎన్‌హెచ్65, ఎన్‌హెచ్30, ఎన్‌హెచ్216హెచ్, ఎన్‌హెచ్544, ఎన్‌హెచ్541జీ వంటివి అనుసంధానమవుతాయని మంత్రి పార్థసారధి వివరించారు.

# ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..



### ట్రక్కు ఆటోను ఢీకొట్టడంతో 10మంది మృతి, నలుగురికి గాయాలు
### తీవ్ర విచారం వ్యక్తం చేసిన సిఎం యోగీ ఆదిత్యనాథ్, ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాథక్

**హర్దోయ్ (ఉత్తరప్రదేశ్) :** ఉత్తర ప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇక్కడి బిల్‌గ్రామ్ ప్రాంతంలోని రహదారిపై బుధవారం ఒక ట్రక్కు ఆటోను ఢీకొట్టిన సంఘటనలో 10మంది మృతి చెందారు. వీరిలో ఆరుగురు మహిళలు సహా ముగ్గురు పిల్లలు, ఒక వ్యక్తి ఉన్నారు. మరో నలుగురు క్షతగాత్రులు అయ్యారు. ఒక మోటర్ సైకిల్‌ను తప్పించే ప్రయత్నంలో ట్రక్కు ఆటోను ఢీకొట్టడంతో నుజ్జునుజ్జు అయ్యిందని ఒక సీనియర్ పోలీస్ అధికారి వెల్లడించారు. హర్దోయ్ జిల్లాలోని రోషన్‌పూర్ గ్రామానికి సమీపంలో ఉన్న బిల్‌గ్రామ్‌మాధవ్‌గంజ్ రోడ్డుపై యాక్సిడెంట్ జరిగిందని మధ్యాహ్నం 1230 గంటల సమయంలో స్థానిక పోలీసులకు సమాచారం అందింది. ఈ రోడ్డు ప్రమాద సంఘటన వివరాలను ఎస్‌పి నీరజ్ జాదౌన్ విలేకరులకు వెల్లడించారు. మృతిచెందిన 10మంది వ్యక్తుల్లో ఆరుగురు మహిళలు, ముగ్గురు పిల్లలు, ఒక వ్యక్తి ఉన్నారని, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారని నీరజ్ జాదౌన్ తెలిపారు. తాను డాక్టర్లతో మాట్లాడగా క్షతగాత్రులకు ఎటువంటి ప్రమాదం లేదని, వారిని మెరుగైన చికిత్స కోసం జిల్లా హాస్పిటల్‌కు తరలించామని డాక్టర్లు తెలియజేశారని ఎస్‌పి విలేకరులకు వివరించారు. ఆటోలో మొత్తం 15మంది ప్రయాణికులు ఉన్నారని, ఆటో మాత్రం బాగా నుజ్జునుజ్జు అయ్యిందని చెప్పారు. మృతిచెందిన వారిని మాధురి (25), సునిత (28), సత్యం కుష్వానా(12), ఆషి(16), రాధ(21), గౌకారన్ (11), నీలమ్(30), విమ్లేష్ (20)గా గుర్తించినట్లు తెలిపారు. అయితే ఇతరులు ఇద్దరిని ఇప్పటి వరకు ఇంకా గుర్తించలేదని చెప్పారు. రమేష్, సంజయ్, విమ్లేష్ఆనంద్, కిషోర్ గాయపడ్డారని విలేకరులకు వివరించారు. మృతుల కుటుంబసభ్యులతో మాట్లాడామని, రోడ్డు ప్రమాదానికి కారణమైన ట్రక్కును స్వాధీనం చేసుకున్నామని ఎస్‌పి నీరజ్ జాదౌన్ చెప్పారు. అయితే ప్రమాదానికి కచ్చితమైన కారణం ఏందన్నది ఇప్పటి వరకు నిర్ధారణ కాలేదని ఎస్‌పి తెలియజేశారు. మోటారుసైకిల్‌ను తప్పించబోయి ట్రక్కు ఆటోను ఢీకొట్టిందని స్థానికులు తెలియజేశారని, ఈ విషయమై విచారణ జరుగుతోందని చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆటో డ్రైవర్ పారిపోయాడని, అతడి కోసం వెతుకుతున్నామని తెలియజేశారు. కాగా ఈ రోడ్డు ప్రమాదంలో 10మంది దుర్మరణం చెందడంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారికి సాధ్యమైనంతమేరకు మెరుగైన చికిత్స అందజేయాలని ముఖ్యమంత్రి జిల్లా అధికారులను ఆదేశించారు. ఉపముఖ్యమంత్రి బ్రజేష్ పాథక్ కూడా రోడ్డు ప్రమాదంలో పదిమంది మృతి చెందడం పట్ల తన సంతాపం తెలియజేశారు. ఈ రోడ్డు ప్రమాద సంఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తంచేస్తూ, ఇది ఎంతో బాధాకరం అన్నారు. ఉపముఖ్యమంత్రి బ్రజేష్ పాథక్ వైద్యఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. క్షతగాత్రులకు తగిన చికిత్స అందించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

# అంతరిక్ష కేంద్రంలో సునీతా విలియమ్స్‌కు అనారోగ్యం

**వాషింగ్టన్ :** స్టార్‌లైనర్‌లో తలెత్తిన సమస్యల వల్ల అంతరిక్ష కేంద్రంలో ఉన్న ఇద్దరు నాసా వ్యోమగాముల్లో సునీతా విలియమ్స్‌అనారోగ్యానికి గురైనట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. దీనికి సంబంధించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. అందులో సునీతా విలియమ్స్ బరువు తగ్గినట్టుగా , బుగ్గలు లోపలికి వెళ్లినట్టుగా కనిపిస్తున్నారు. ఆమెపోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని, అందువల్లే బలహీనంగా కనిపిస్తున్నారని అమెరికాకు చెందిన శ్వాసకోశ సంబంధిత వ్యాధుల నిపుణుడు డాక్టర్ వినయ్ గుప్తా ఆందోళన వ్యక్తం చేశారు. అంతరిక్షంలో ఉన్నవారికి స్పేస్ ఎనీమియా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు నిపుణులు పేర్కొంటున్నారు. స్పేస్‌లో ఉన్నప్పుడు వ్యోమగాముల్లో ఎర్రకణాలు క్షీణించే స్థితినే స్పేస్ ఎనీమియా అంటారు. 'మైక్రో గ్రావిటీ'కి ఎక్కువ కాలం గురైనప్పుడు ఎర్రరక్త కణాల ఉత్పత్తితో పోలిస్తే అవి క్షీణించే రేటు వేగంగా ఉంటుంది. ఒక వ్యోమగామి అంతరిక్షం లోకి ప్రవేశించిన వెంటనే శరీరం స్పేస్ ఎనీమియాకు గురవడం మొదలవుతుందని నాసా నివేదిక చెబుతోంది. ఎర్రరక్త కణాలను నాశనం చేయడం ద్వారా మైక్రోగ్రావిటీ పరిస్థితుల్లో శరీరం ఆక్సిజన్ అవసరాలను తగ్గించుకుంటుంది. శరీరంలో సమతుల్యతను కాపాడే క్రమంలో వాటి సంఖ్య తగ్గిపోతూ ఉంటుంది. దాంతో అలసట, నిస్సత్తువ, శారీరక, మానసిక పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపించొచ్చు. అలాగే గుండె పనితీరు దెబ్బతినే అవకాశమూ ఉంది. 8 రోజుల మిషన్‌లో భాగంగా వ్యోమగాములు సునీత , విల్‌మోర్ జూన్ 6న బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన సంగతి తెలిసిందే. వాస్తవానికి జూన్ 14న వీరిద్దరూ భూమికి తిరుగుపయనం కావాల్సి ఉండగా, వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతో వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు వీరు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లోనే ఉండనున్నట్టు తెలుస్తోంది.

# మహా వికాస్ అఘాడీ' కీలక హామీలు!

**ముంబయి:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా విపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ) కూటమి పలు కీలక హామీలు కురిపించింది. ముంబయిలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార ర్యాలీలో కూటమి ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు హామీలను ప్రకటించారు. మహిళలందరికీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ప్రతినెలా రూ.3వేలు చొప్పున ఇస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారు. రాష్ట్రంలో మహావికాస్ అఘాడీ కూటమి ప్రభుత్వం ఏర్పాటైతే కిసాన్ సమృద్ధి యోజన కింద రైతులకు రూ.3లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని ఎన్సీపీ (ఎస్‌పీ) అధ్యక్షుడు శరద్ పవార్ అన్నారు. సకాలంలో రుణం చెల్లిస్తే రూ.50 వేలు ప్రోత్సాహకం ఇస్తామన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4వేలు చొప్పున భృతి చెల్లిస్తామని శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే హామీ ఇచ్చారు.

Indian Bank
**ఇండియన్ బ్యాంక్**

**వాహన వేలం విక్రయ ప్రకటన**

| బ్రాంచ్ పేరు | రుణగ్రహీత పేరు & చిరునామా | వాహనం రకం | రిజిస్ట్రేషన్ నెంబర్ & సంవత్సరం | రిజర్వ్ ధర (రూ.ల్లో) | ఇఎండి ధర (రూ.ల్లో) |
|---|---|---|---|---|---|
| న్యూ నల్లకుంట బ్రాంచ్ | శ్రీమతి వెగేస్న కౌసల్య మరియు శ్రీ వేగేస్న ప్రతాప్ రాజు | వాహన మోడల్: గుర్ఖా 4×4 ఎఫ్ఎం2.6 సిఆర్ 2400 డబ్ల్యుబి(3+డి) బిఎస్6, నలుపు రంగు, డీజిల్ వాహనం | రిజిస్ట్రేషన్ నెంబర్: TS07JT4567 చాసిస్ నెంబర్: MC1D4EKAXPP ఇంజిన్ నెం.D72009048 | 13.50 లక్షలు | 1.35 లక్షలు |

పైన పేర్కొన్న ఇఎండి మొత్తాన్ని 27-11-2024 ఉ.గం.11-00 తేదీన లేదా అంతకంటే ముందుగా జమ చేసిన పార్టిసిపెంట్స్ కొరకు ఓపెన్ వేలం నిర్వహించబడును, సదరు మొత్తాన్ని డీడీ/పే ఆర్డర్ రూపంలో ఇండియన్ బ్యాంక్, న్యూ నల్లకుంట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట చెల్లించాలి. వేలం తేది & సమయం: 28-11-2024 తేదీన ఉదయం గం.11-00. బ్రాంచ్ మేనేజర్: శ్రీ ఎ.వెంకటేశ్వర్లు, బ్రాంచ్ మేనేజర్: 9948123054 మరియు సదా ఏజెంట్: మెసర్స్ విన్ విన్ ఫైనాన్షియల్ సర్వీసెస్, శ్రీ సునీల్, 9985506415. వాహన తనిఖీ 26-11-2024 తేదీన నిర్వహించబడును. వేలంలో సఫలీకృతులైన బిడ్డర్ ఆఫర్ మొత్తాన్ని నెఫ్ట్/ఆర్‌టిజిఎస్/బ్యాంక్ టీఆర్ఆఫ్ ద్వారా వేలం జరిగిన రోజే చెల్లించాల్సి ఉంటుంది. "ఎక్కడ ఎలా ఉందో అదే విధంగా" విధానం ప్రకారం వాహన వేలం నిర్వహించబడును. పూర్తి వివరాల కోసం అనగా, షరతులు మరియు నిబంధనల కోసం ఔత్సాహిక బిడ్డర్లంతా దయచేసి ఇండియన్ బ్యాంక్, న్యూనల్లకుంట బ్రాంచ్ వద్ద సంప్రదించాలి. వేలాన్ని అంగీకరించే అధికారంతో పాటుగా ఎలాంటి కారణం చూపకుండా వేలాన్ని రద్దు చేసే అధికారం అధీకృత అధికారికి ఉంటుందని తెలియజేయనైనది.

తేది:06-11-2024
ప్రదేశం: హైదరాబాద్
సం/- చీఫ్ మేనేజర్
ఇండియన్ బ్యాంక్

తెలుగు జాతీయ దినపత్రిక
ప్రజాపక్షం
PRAJAPAKSHAM
గురువారం, నవంబరు 07

## ట్రంప్‌కే అమెరికన్‌ల పట్టం

అమెరికా సంయుక్త రాష్ట్రాల (యుఎస్‌ఎ) 47వ అధ్యక్షునిగా రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ రెండవ పర్యాయం ఎన్నికకు ప్రాధాన్యత ఉంది. 2016 ఎన్నికల్లో "అమెరికా ఫస్ట్" నినాదంతో తొలిసారి ఎన్నికైన ట్రంప్ 2020 ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి జో బైడన్ చేతిలో ఓడిపోయి వరుసగా రెండవటరం ఎన్నికకు దూరమైనారు. ఎన్ని ఆరోపణలొచ్చినా, కేసులు దాఖలైనా పట్టువిడవని విక్రమార్కునిలాగా తాజా అధ్యక్ష ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిత్వం సంపాదించి ఘనవిజయం సాధించటం విశేషం. ఇది రిపబ్లికన్ పార్టీకి సమగ్ర, సంపూర్ణమైన విజయం. అధ్యక్ష, ఉపాధ్యక్షులతోపాటు ప్రతినిధుల సభలో మెజారిటీ నిలుపుకుంది, సెనేట్‌లో మెజారిటీ సాధించింది. ఇప్పుడు ఏ బిల్లుకైనా చట్టసభల ఆమోదం లభించటమైనా సులువు – వీటో అధికారం వినియోగించాల్సిన అవసరం అధ్యక్షునికి రాకపోవచ్చు. ఎన్నికల విషయానికొస్తే, ట్రంప్ రెండు పర్యాయాలూ మహిళా ప్రత్యర్థులనే – 2016లో హిల్లరీ క్లింటన్, ప్రస్తుతం కమలా హారిస్ – ఓడించటం మరో విశేషం. 2016 ఎన్నికల్లో ట్రంప్‌కు హిల్లరీకన్నా 28లక్షల ప్రజల ఓట్లు తగ్గాయి. కాని 30 రాష్ట్రాలు గెలిచి 304 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు పొంది ఆమెను 227 ఓట్లకు పరిమితం చేశాడు. ఇప్పుడు ట్రంప్ మెజారిటీ పాపులర్ ఓట్లు, ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు పొందగలిగారు. హిల్లరీ క్లింటన్ విదేశాంగమంత్రిగా రాణించినా అధ్యక్ష ఎన్నికల్లో ఓడిపోయారు. బైడన్ ఉపాధ్యక్షురాలిగా ఉన్న కమలా హారిస్ సామర్థ్యాలు, చాతుర్యం గూర్చి ఓటర్లకు పెద్దగా తెలియదు. అనూహ్యమైన పరిస్థితుల్లో బైడన్ స్థానే ఆమె డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి అయినారు. ఆలస్యంగా ఎన్నికల రణక్షేత్రంలో దిగిన నల్లజాతి మూలాలున్న ఈ మహిళ (ఇండియన్ మూలాలు కూడాను) ఓటర్లను ఒప్పించటానికి, మెప్పించటానికి ఎంతో శ్రమించారు. మహిళను దేశాధ్యక్షురాలిగా అంగీకరించే స్థాయికి తామింకనూ ఎదగలేదని అమెరికన్‌లు నిరూపించుకున్నారు. హారిస్ స్వల్ప ఆధిక్యం, క్లోజ్, నెక్–టు–నెక్ అంటూ ఎన్నికల్లో ఉత్కంఠత నెలకొల్పిన ఒపీనియన్ పోల్‌స్టర్స్ ఘోరంగా విఫలమైనారు. రెడ్ (రిపబ్లికన్), బ్లూ (డెమొక్రటిక్) స్టేట్స్ దాదాపు యథాతథమే. అయితే అధ్యక్ష ఎన్నిక ఫలితాన్ని నిర్దేశించే ఏడు స్వింగ్ (ఊగిసలాట) రాష్ట్రాలు గత ఎన్నికలకు భిన్నంగా ఈ పర్యాయం ట్రంప్ వైపు మొగ్గటంతో రిపబ్లికన్‌పార్టీ సంపూర్ణ విజయం సాధించింది.

ఆర్థిక, సైనిక మహాశక్తి అయిన అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితం ప్రపంచ వ్యవహారాలపై ఎప్పుడూ ప్రభావం చూపుతుంది. అందువల్ల కల్లోలంగా ఉన్న పశ్చిమాసియా, రష్యా–ఉక్రేన్ యుద్ధం, ఆర్థిక మాంద్యం వంటి కొన్ని అంశాలపై ట్రంప్ ప్రెసిడెన్సీ ఇప్పుడూ ప్రభావం చూపుతుంది. ప్రపంచ ప్రజాభిప్రాయానికి భిన్నంగా పాలస్తీనా, ఎమెన్, లెబనాన్‌పై ఇజ్రాయిల్ సైనిక దాడులు కొనసాగుతున్నాయి. ఇరాన్–ఇజ్రాయిల్ మధ్యకూడా జ్వాలలు రగులుకుంటున్నాయి. ఈ యుద్ధ జ్వాలలను చల్లార్చటం ట్రంప్ ముందున్న పెద్ద సవాలు. గాజాపై ఇజ్రాయిల్ నిత్యం బాంబుదాడులతో వందలమంది ప్రాణాలు తీస్తున్నా, దాడులు ఆపాలంటూ ఇజ్రాయిల్‌కు విజ్ఞప్తులు చేస్తూ, రెండోవైపున పుష్కలంగా ఆయుధాలు సరఫరా చేస్తున్న బైడన్ ప్రభుత్వ వైఖరి అధ్యక్ష ఎన్నికల్లో హారిస్‌కు హాని చేసిఉండవచ్చు. యుద్ధాలు ఆపి – శాంతి నెలకొల్పుతానన్న ట్రంప్ బుర్రలో ఉన్న ఆలోచనలేమిటో స్పష్టం కాలేదు – అదే ఆయన ప్రత్యేకత. "అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా తీర్చిదిద్దుతా" అన్నది ట్రంప్ నినాదం కాబట్టి ఆర్థిక వ్యవస్థ, నాటో రక్షణ వ్యయం ఆయన ఎజండాలోకి వస్తాయి. నాటో కూటమి వ్యయాన్ని సభ్యదేశాలు పంచుకోవలసిందేనని, లేకపోతే వాటి భద్రతను అవే చూసుకోవాలని ఆయన పదేపదే అంటున్న మాట. ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం, ఉపాధి కల్పన, చట్టవిరుద్ధ వలసల నిలుపుదల, విదేశాల్లోని అమెరికన్ కంపెనీలపై సుంకాలు తదితర అంశాలు ఆయన ఎజండాలోని ప్రధానాంశాలు. తమ ఇబ్బందులకు చైనా వాణిజ్య పద్ధతులు కారణమంటూ నిందలు, ఆంక్షలు, బెదిరింపులు తెరపైకి వస్తాయి. అదే సమయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో స్నేహం, అలాగే ఇరాన్‌తో కూడా సఖ్యత ట్రంప్ విధానంగా ఉండవచ్చు.

ట్రంప్ ఎన్నిక భారత్‌కు సానుకూలాంశంగా మన ప్రభుత్వం భావిస్తున్నది. ట్రంప్ – మోదీ మంచి మిత్రులు. ట్రంప్‌ను "మై బెస్ట్ ఫ్రెండ్" అని సంబోధిస్తారు ప్రధాని నరేంద్ర మోదీ. ట్రంప్‌ది వ్యాపారి మనస్తత్వం – స్వయంగా పెద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారి. ట్రంప్ తమ స్వలాభం విడనాడి ఎవరికీ ఏమీ చేయరనటానికి చిన్న ఉదాహరణ – ఆయన గతంలో అధ్యక్షుడిగా ఉన్న కాలంలో తమ హార్లీ – డేవిడ్‌సన్ మోటారు బైక్‌లపై మన ప్రభుత్వం సుంకం తగ్గించనందున ప్రతి చర్యలు తప్పవని హెచ్చరించటం గుర్తు చేసుకోదగింది. ట్రంప్‌తో స్నేహం వల్ల మన దేశానికి ఏదైనా మేలు జరిగితే స్వాగతించుదాం.

# జాతీయోద్యమాలకు దిక్సూచి లెనిన్ 'శాంతి డిక్రీ'

## నేటికీ పాఠాలు నేర్పుతున్న రష్యన్ 'అక్టోబర్ మహావిప్లవం'



డి.రాజా
సిపిఐ ప్రధాన కార్యదర్శి

**ప్రస్తుత భౌగోళిక రాజకీయ దృశ్యంలో బహుముఖ సంఘర్షణలు, కూటములు అల్లుకొని ఉన్నాయి. అమెరికా సామ్రాజ్యవాదం అస్థిరీకరణ శక్తిగా వ్యవహరిస్తోంది. అమెరికా సంయుక్త రాష్ట్రాల జోక్యపూరిత విదేశాంగ విధానం, సైనిక జోక్యం, ఆర్థిక ఆంక్షలు, పాలకుల మార్పిడిని ప్రోత్సహించే లక్షణాలతో ప్రాంతీయ అస్థిరత్వానికి పాల్పడుతుంది. ప్రత్యేకించి తూర్పు ఆసియా, దక్షిణ ఆసియాలో ఈ రకమైన జోక్యం కనిపిస్తుంటుంది. ఈ సామ్రాజ్యవాద వైఖరి ప్రపంచ భౌగోళిక రాజకీయ దృశ్యాన్ని సంక్లిష్టం చేయడమే కాకుండా ఐక్యరాజ్య సమితి పాత్రను కుదించివేస్తోంది. బహుళ ధ్రువ ప్రపంచంలో ఉద్రిక్తతలను అమెరికా పెంచి పోషిస్తున్నది. స్థిరమైన, న్యాయమైన ప్రపంచ వ్యవస్థ కోసం జరిగే శోధనను సవాలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రపంచం, దేశీయ వ్యవహారాలలో, ప్రత్యేకించి భారతదేశంలో శాంతి, స్థిరత్వం, పరస్పర గౌరవం, సామరస్యం తీసుకువచ్చేందుకు – 1917లో సంభవించిన రష్యన్ విప్లవ పాఠాలు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉన్నవి.**

మొదటి ప్రపంచ యుద్ధం, విశాల ప్రపంచ రాజకీయ చిత్రపటం నేపథ్యంలో 1917 నవంబర్ 26న లెనిన్ జారీ చేసిన శాంతి డిక్రీ (డిక్రీ ఆన్ పీస్) కీలక ఘట్టం. బోల్షివిక్ విప్లవం నుంచి ఉద్భవించిన ఈ డిక్రీ తక్షణమే వైరాలను నిలిపివేసి, ఆక్రమణలు, పరిహారాలు ప్రస్తావన లేకుండా శాంతి చర్చలు జరపాలని ప్రతిపాదించింది. మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా మానవాళికి జరిగిన ఘోర నష్టానికి ఈ చర్య సాహసోపేతమైన ప్రత్యక్ష స్పందన. యుద్ధాన్ని ఆపివేయాలని విస్తృతంగా వ్యాపించిన ఆకాంక్షను ప్రతిబింబిస్తూ లెనిన్ పిలుపునిచ్చారు. ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటూ శాంతి కోసం పోరాడే వారిగా తనను, పార్టీని నిరూపించుకునేందుకు బోల్షివిక్‌ల కోసం లెనిన్ భారీ మద్దతును కూడగట్టగలిగారు. సామ్రాజ్యవాద ఆకాంక్షలతో యుద్ధంలో పాల్గొంటున్న ఇతర శక్తులకు ఈ చర్య పూర్తి విరుద్ధమైనది.

లెనిన్ సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ దశను విశ్లేషించి, దానికి ప్రత్యామ్నాయంగా సోషలిజాన్ని ముందుకు తీసుకువచ్చారు. ప్రపంచంలో శాంతి, అభివృద్ధి కోసం సోషలిజం నిలబడుతుంది. ఉమ్మడి బాగు, సంతోషం, సంపద, శ్రేయస్సు కోసం సోషలిజం కృషి చేస్తుంది. అన్ని రకాల దోపిడీ, బానిసత్వాలను సోషలిజం అంతం చేస్తుంది. అన్నిరకాల వివక్షలు, అన్యాయాల నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తుంది.

ఆ కాలంలో ప్రపంచ పరిస్థితులు పరిశీలిస్తే యుద్ధం కారణంగా విస్తృతంగా భ్రమలు తొలగిపోయాయి. ప్రత్యేకించి ఐరోపా శక్తుల ప్రయోజనాల కోసం తమ వనరులు, ప్రజలు దోపిడీకి గురవుతున్న వలస దేశాలలో ఇది స్పష్టంగా కనిపించేది. కేవలం రష్యాలోనే కాకుండా అనేక వలస దేశాలు, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు పెరుగుతున్న దేశాలలో కూడా శాంతి పిలుపు ప్రతిధ్వనించింది. వలస దేశాలలోని ప్రజలలో స్వయం నిర్ణయాధికారం, స్వాతంత్ర్యం కోసం బలహీనపడుతున్న సామ్రాజ్యవాద పరిస్థితులను తాము ఉపయోగించుకోగలమన్న ఆశను లెనిన్ డిక్రీ ప్రకాశింపజేసింది. ఆసియా, ఆఫ్రికా, మధ్య ఆసియాల్లో విస్తృతంగా విప్లవపవనాలను వ్యాపింపజేయటం ద్వారా వలస పాలనను త్రోసివేయటానికి కృషి చేస్తున్నఅనేక జాతుల ఆకాంక్షలపై సోవియెట్ ఇచ్చిన సామ్రాజ్యవాద వ్యతిరేక వైఖరి, శాంతి పిలుపు బలమైన ప్రభావాన్ని చూపింది.

లెనిన్ డిక్రీ పరిణామాలు రష్యాను దాటి విస్తరించి, అంతర్జాతీయ రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపాయి. అనేక వలస దేశాల్లోని ప్రజలు శాంతి, స్వయం నిర్ణయాధికారం పిలుపును తమ పోరాటాలకు బ్లూప్రింట్‌గా భావించి, తమకు అనుగుణంగా అన్వయించుకోవడం ప్రారంభించారు. అది ప్రపంచ వ్యాప్తంగా అనేక జాతీయవాద ఉద్యమాలు ఆవిర్భవించేందుకు దోహదపడింది. బోల్షివిక్ తరహా విప్లవాత్మక మార్పు తీసుకురావాలనే కోరిక, ప్రోత్సాహంతో భారతదేశం, ఈజిప్టు వంటి దేశాలు వలసవాద వ్యతిరేక ఉద్యమాల ఎదుగుదలను చూశాయి. అంతేగాక, యుద్ధానంతర ఒప్పందం, ప్రత్యేకించి పారిస్ శాంతి సమావేశం తరువాత స్వయం నిర్ణయాధికారం అనే భావనకు ఆమోదయోగ్యత పెరిగింది. సామ్రాజ్యవాద శక్తులు మాత్రం ఆ భావాలను తొక్కివేసేందుకు తమ శక్తి మేరకు ప్రయత్నించాయి. లెనిన్ డిక్రీ ఆన్ పీస్ కేవలం రష్యా చరిత్ర దిశను మార్చడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వలసవాద పునాదులను సవాలు చేసే పరివర్తన వాయువులకు కదలిక తీసుకువచ్చింది. సామ్రాజ్యవాద అయోమయం, దోపిడీల మధ్య ప్రపంచ శాంతికి ఒక ఆశాకిరణంగా నిలిచింది.

అదే సమయంలో జాతీయ స్వయం నిర్ణయాధికారం కోసం లెనిన్ పిలుపు వలస దేశాలలో లోతుగా ప్రతిధ్వనించింది. వలస పాలన నుంచి స్వాతంత్ర్యం కోరే వలస వ్యతిరేక ఉద్యమాలకు ఒక శక్తివంతమైన మార్గాన్ని చూపించింది. తమ గమనాన్ని నిర్ణయించుకునే హక్కు ఆయా దేశాలకే ఉందనే లెనిన్ వాక్కులు ఆసియా, ఆఫ్రికాలోని అనేకమంది నాయకులు, కార్యకర్తలను ఉత్తేజపరిచింది. ఆయన ఆలోచనలను సామ్రాజ్యవాద అణిచివేతకు వ్యతిరేకంగా తమ పోరాటాలకు ఆమోదాన్ని ఇచ్చినట్లుగా వారు భావించారు. భారతదేశంలో అనేక ఉద్యమాలలో ఇవే భావనలు వ్యక్తమయ్యాయి. భారత స్వాతంత్ర్యోద్యమం సైద్ధాంతిక పరిణామలపై లెనిన్ డాక్ట్రిన్ ప్రభావం స్పష్టంగా ఉంది. జవహర్‌లాల్ నెహ్రూ వంటి నాయకులు స్వయం నిర్ణయాధికారం, సామ్రాజ్యవాద వ్యతిరేకత వంటి భావాలను తమ రాజకీయ ఎజండాలో చేర్చడం ప్రారంభించారు. భిన్నమైన భారతీయ సమూహాల మధ్య భిన్నత్వంలో ఏకత్వం ప్రాధాన్యతను గుర్తించారు.



1925లో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం ప్రజాసమూహాలపై లెనినిస్టు ఆలోచనల ప్రభావాన్ని ప్రతిబింబించింది. అంతర్జాతీయ విప్లవోద్యమానికి భారత స్వాతంత్ర్య పోరాటాన్ని అనుసంధానం చేయటానికి అది ప్రయత్నించింది. ఈ ఉద్యమాలు, దాని నాయకులు లెనిన్ పిలుపుతో ప్రభావితం కావటమే కాకుండా , అంతిమంగా 1947లో భారత స్వాతంత్ర్యానికి దారి తీసిన విస్తృత ప్రతిఘటనా కథనానికి కూడా దోహదం చేశారు. వలసవాదం నేపథ్యంలో జాతీయ స్వయం నిర్ణయాధికారంపై లెనిన్ ఆలోచనల పరివర్తనా శక్తిని ప్రస్ఫుటంగా ముందుకు తీసుకువచ్చారు.

విశాల భౌగోళిక పరిమాణం, అనేక విభిన్న జాతుల అస్థిత్వాలు రష్యా ఎదుట బలమైన సవాళ్లు ఉంచాయి. ఈ వైవిధ్యాలను దృష్టిలో పెట్టుకొనే సోవియెట్ రిపబ్లిక్ అనే భావన చేయబడింది. జాతుల సమస్యపై లెనిన్ తీసుకున్న వైఖరి భిన్న జాతి సమూహాల స్వయం నిర్ణయాధికార హక్కును బలపరిచింది. ఇది భారతదేశం వంటి బహుళ భాషలు, బహుళ జాతులకు నిలయమైన దేశానికి ప్రాముఖ్యత, ప్రాసంగికత కలిగి ఉంది. అనేక భాషలు, మతాలు, జాతుల నేపథ్యం కలిగి ఉన్న వైవిధ్యభరితమైన భారతదేశ ఐక్యతను పెంపొందించేందుకు, బలమైన సమాఖ్య చట్రానికి వెసులుబాటు కల్పించేందుకు లెనిన్ ఆలోచన మార్గదర్శక సూత్రంగా పనిచేయగలదు. పీడిత జాతుల హక్కుల కోసం లెనిన్ ప్రబోధం పరిపాలన ప్రక్రియలో మైనారిటీల గొంతు వినపడటాన్ని, వారిని భాగస్వాములను చేసే యంత్రాంగ నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నది. తద్వారా విభిన్న సమూహాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించి, అంతా ఒక్కరమనే భావనను పెంపొందిస్తుంది. విస్తృత జాతీయ చట్రంలో స్థానిక అస్థిత్వాల ప్రాధాన్యతను గుర్తించడం ద్వారా భారతదేశం మరింత సమ్మిళిత సమాజం కోసం పాటుపడవచ్చు. ఇది కేవలం వాటిని గుర్తించడమే కాకుండా భిన్నత్వాన్ని వేడుకలా జరుపుకునేందుకు దోహదపడుతుంది. జాతుల అంశంపై లెనిన్ సూక్ష్మ దృష్టి చారిత్రక కళ్లద్దాల నుంచి భారతదేశం తనలోని సంక్లిష్ట అస్థిత్వాల స్వరూపాన్ని పరికించే అవకాశం కల్పించింది. తద్వారా భిన్నత్వంలో ఏకత్వమనే లక్ష్యంతో దేశ భవిష్యత్తులో అన్ని సమూహాలకు భాగం కల్పించటాన్ని అది ఉద్దేశిస్తున్నది.

1917లో రష్యన్ విప్లవ ప్రభావం భారతదేశ స్వాతంత్ర్య పోరాటంపై బలంగా ఉందని మనం గుర్తెరిగి ఉండాలి. అది విభిన్న జాతీయవాద సమూహాలలో నూతన రాజకీయ చైతన్య పవనాలకు స్ఫూర్తినిచ్చింది. జార్ చక్రవర్తి పాలనను బోల్షివిక్‌లు విజయవంతంగా కూలదోయటం, సామ్రాజ్యవాద వ్యతిరేకతను గట్టిగా వక్కాణించటం భారతీయ నాయకులపై, ఉద్యమకారులపై, ముఖ్యంగా దేశంలో ఉద్భవిస్తున్న వామపక్ష ఉద్యమాలపై బలమైన ముద్ర వేసింది. అణగారిన వారి హక్కులు, స్వయం నిర్ణయాధికారం ఆవశ్యకతలకు ప్రాధాన్యతనిచ్చే విప్లవాత్మక ఆలోచన భారత జాతీయవాదులకు ఒక తప్పనిసరి పరిధిని నిర్దేశించింది. బ్రిటీష్ వలస పాలనపై భారత జాతీయవాదులకు భ్రమలు తొలగిపోవటం అప్పటికే పెరుగుతున్నది. ఇది 1925లో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుకు దారి తీసింది. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వివిధ సామాజిక విభాగాలను ఐక్య పరచటంలో, కార్మికులు, కర్షకుల హక్కులను ప్రచారం చేయటంలో అది కీలకమైన పాత్ర పోషించింది. కార్మిక సంఘాల కార్యకలాపాల్లో, రైతు ఉద్యమాల్లో కమ్యూనిస్టు పార్టీ నిమగ్నం కావటం, వలసవాదానికి వ్యతిరేకంగా విశాల పోరాటం నిర్మాణానికి గణనీయంగా తోడ్పడింది. వర్గ పోరాటం, జాతీయ విముక్తి ఉద్యమం మధ్య కీలకమైన అనుసంధానాన్ని ఏర్పరిచింది.

ఈ కాలంలో భారత కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు స్వాతంత్ర్య సాధన పట్ల వారి నిబద్ధతను ఉద్దీప్తం చేశాయి. మార్క్సిస్ట్ సిద్ధాంతాలతో తీవ్రంగా ప్రభావితుడైన భగత్‌సింగ్ వంటి విప్లవకారుడు బ్రిటీష్ అణిచివేత వ్యతిరేక పోరాటానికి స్ఫూర్తి రగిలించి అమరవీరుడయ్యాడు. 1931లో ఆయనను ఉరి తీసిన ఘటన దేశంలో, యువతలో బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఆగ్రహం, చైతన్యాలను పురిగొల్పి, నిజమైన స్వాతంత్ర్యం కోసం వారిలో విప్లవ ఆలోచనలను మరింత బలోపేతం చేసింది. దీనికి తోడు 1940 చివరలో అనేక మంది కమ్యూనిస్టులు తెలంగాణ తిరుగుబాటులో ఆయుధాలు చేపట్టి న్యాయం కోసం ప్రాణాలర్పించేందుకు సంసిద్ధులయ్యారు. అలాంటి యోధుల త్యాగాలు, విశాల కమ్యూనిస్టు ఉద్యమం కేవలం భారత సాతంత్ర్యపోరాటాన్ని సుసంపన్నం చేయడమే కాకుండా వర్గ, జాతీయ పోరాటాల అంతర్గత అనుసంధానం ప్రాముఖ్యతను చాటి చెప్పింది. నేటికీ ఆ త్యాగధనుల వారసత్వం సామాజిక న్యాయం, సమానత్వంపై జరిగే చర్చలను ప్రభావితం చేస్తూనే ఉంది. స్వాతంత్ర్యం కోసం, నవ భారత నిర్మాణం– సోషలిస్టు భారతం కోసం నాటి యోధులు ఎంచుకున్న మార్గంపై రష్యా విప్లవ బలమైన ప్రభావం ప్రస్ఫుటమవుతూనే ఉంది.

## డిజిటల్ యుగంలోనూ... శిశు మరణాలు అత్యంత బాధాకరం

అప్పుడే జన్మించిన సుందర, చిరుదరహాస నవజాత శిశువు సంరక్షణ మనందరి అతి పెద్ద బాధ్యత. పుట్టిన బిడ్డ సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదగడానికి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, పౌర సమాజం, ప్రభుత్వాల సమిష్టి బాధ్యత అని నమ్ముకొంటేనే రేపటి ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుంది. శిశు ఆరోగ్య ప్రాధాన్యాన్ని గుర్తించిన అమెరికా, యూరోప్ దేశాలు 1990ల్లో ప్రారంభించిన శిశు సంరక్షణదినం లేదా ఇన్ఫాంట్ ప్రొటెక్షన్ డేను ప్రతి ఏట 07 నవంబర్‌న ప్రపంచ వ్యాప్తంగా పాటించుట ఆనవాయితీగా మారింది. అల్పాదాయ, మధ్యాదా య దేశాల్లో నేటికీ నవజాత శిశు మరణాల రేటు అధికంగా నమోదు కావడం కలవరపరుస్తున్నది. నవజాత శిశువు శరీరం సున్నితంగా ఉంటుందని గమనించి ఆరోగ్యకర వాతావరణంలో పెంచడానికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలి. శిశువులో రోగనిరోధకశక్తి పెంచడం, తరుచుగా పిల్లల వైద్యుల సలహాలను తీసుకోవడం, పిల్లల పెంపకం పట్ల తగు అవగాహన కల్పించడం లాంటి లక్ష్యాలతో శిశు సంరక్షణ దినం పాటించడం జరుగుతోంది.

**శిశు సంరక్షణ దినం– 2024 థీమ్:** ఈ ఏడాది శిశు సంరక్షణ దినం–2024 థీమ్‌గా మన భవిష్యత్తును రక్షించుకుందాం (ప్రొటెక్టింగ్ అవర్ ఫ్యూచర్) అనే అంశాన్ని తీసుకున్నారు. శిశు సంరక్షణ దినం వేదికగా పిల్లల భద్రత, క్రమపద్ధతిలో పెంపకం, నవజాత శిశు హక్కులను కాపాడడం, అన్ని రకాలైన టీకాలను సరైన సమయాల్లో అందించడం, సమాజ బాధ్యతగా గుర్తించడం, తల్లిదండ్రులకు సరైన అవగాహన కల్పించడం తప్పనిసరిగా చేయా లి.

**చిన్నారుల భారతం:** తల్లి గర్భంలోంచి పేగుబంధాన్ని తెంచుకొని జన్మించిన చిన్నారి అనారోగ్యంతో బాధపడితే ఏ తల్లిదండ్రులూ భరించలేరు. ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 లక్షల మంది చిన్నారులు మరణిస్తున్నారు. వీరిలో 95 శాతం వరకు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే నమోదు అవుతున్నాయి. భారత్ లాంటి దేశాల్లో నవజాత శిశువులు ప్రతి ఏటా 2.5కోట్లు జన్మిస్తుండగా, అందులో 10 లక్షల వరకు మరణించడం కడు విచారకరం. మన దేశం లో నేటికీ అధిక మొత్తంలో శిశు జననాలు ఇంట్లో లేదా సరైన వసతులు లేని ఆసుపత్రుల్లోనే పురుడు పోసుకుంటున్నారు. శిక్షణ పొందిన వైద్య సిబ్బంది లేదా మంత్రసానుల కొరతతో ప్రసవ సమయాల్లోనే మరణించడం గమనిస్తున్నాం. నివారించదగిన శిశు మరణాలకు అవగాహన అనే ఔషధంతో పెంచడం తల్లిదండ్రుల ప్రధాన కర్తవ్యం. భారత్‌లో శిశు మరణాల రేటు(ప్రతి వెయ్యికి 30 మంది)ను 30 లోపుకు తగ్గించడానికి ప్రభుత్వాలు ప్రణాళికలు అమలు పరుస్తున్నా రు. కేంద్ర ప్రభుత్వం, కుటుంబ ఆరోగ్యం, సంక్షేమ శాఖ, యూనిసెఫ్‌లతో కలిసి నేషనల్ నియోనాటాలజీ ఫోరమ్ ప్రతి ఏట నవంబర్ 15–21వరకు వారోత్సవాలునిర్వహిస్తున్నారు.

**పలు జాగ్రత్తలు:** తల్లి ఆరోగ్య ప్రభావం పిల్లలపై ప్రత్యక్షంగా పడుతుంది. తల్లులు సరైన పోషకాహారం తీసుకోవడం, రక్తహీనత లేకుండా జాగ్రత్త పడడం, పిల్లల్లో టీకాలతో రోగనిరోధకశక్తిని పెంచ డం, శిక్షణ పొందిన మంత్రసానులతో ప్రసవం చేయించడం, నవజాత శిశువును వెచ్చని ప్రదేశంలో ఉంచడం, శిశువు వ్యాధి లక్షణాలను గమనిస్తూ వైద్యం చేయించడం, ముర్రుపాలను తప్పనిసరిగా పట్టించడం, కనీసం తొలి ఏడాది వరకు తల్లిపాలతో నే శిశువును పెంచడం, తల్లిబిడ్డలకు ఇన్‌ఫెక్షన్ కలుగకుండా చూడడం, తల్లిదండ్రులకు పిల్లల పెంపకం పట్ల సంపూర్ణ అవగాహన కలిపించడం లాంటి టిప్స్ పాటించే విధంగా శిశు సంరక్షణ దినం వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. శిశు సంరక్షణ దినం వేదికగా పిల్లల పెంపకం పట్ల అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ రేపటి ప్రపంచ ప్రగతికి పునాదులు ఇవ్వగల సామర్థ్యాలు కలిగిన పౌర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములమవుదాం, వారి భవితకు అవసర పోషణనిద్దాం.

**(07నవంబర్ శిశు సంరక్షణ దినం సందర్భంగా)**

డా:బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## భౌతికశాస్త్రంలో తొలి భారతీయ నోబెల్ గ్రహీత సివి రామన్



నవంబర్ 7
సివి రామన్
జయంతి

ఆయన 'అరకొర సదుపాయాలున్న కాలంలోనే భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్న తొలి భారతీయుడు. భారతీయుల ఆధునిక విజ్ఞాన ప్రతిభాపాటవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహావ్యక్తి. 'భారతదేశంలో సైన్స్ అభివృద్ధికై పాటుపడ్డ మహనీయుడు.' చంద్రశేఖర్ వెంకట రామన్. 7, నవంబర్ 1888న తమిళనాడులోని తిరుచురాపల్లిలో చంద్రశేఖర్ అయ్యర్, పార్వతి అమ్మాళ్ దంపతులకు జన్మించిన భరతమాత ముద్దుబిడ్డ 'చంద్రశేఖర్ వెంకట రామన్'. తండ్రి విశాఖపట్నంలో ఎవిఎన్ కళాశాలలో భౌతికశాస్త్ర ఆచార్యునిగా పనిచేయడంవల్ల రామన్ బాల్యం, ప్రాథమిక విద్యాభ్యాసం విశాఖలోనే జరిగింది. చిన్నప్పటి నుండే విజ్ఞాన శాస్త్రంపట్ల ఆసక్తిని కనబరిచేవారు. తండ్రి భౌతిక అధ్యాపకులవడం సైన్స్‌పట్ల కుతూహలం పెంచుకునేలా చేసింది. రామన్ తన పన్నెండవ యేట విశాఖపట్నంలో సెయిం ట్ అలోసియస్ ఆంగ్లో ఇండియన్ హైస్కూల్ హయ్యర్ సెకండరీ విద్యను పూర్తి చేసారు. మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో 1902లో డిగ్రీ ప్రథమశ్రేణిలో బంగారు పతకంతో ఉత్తీర్ణుడైనారు.1907లో అదే కాలేజీ నుండి ఎం.ఎ(ఫిజిక్స్)డిస్టింక్షన్లో ఉత్తీర్ణుడయ్యారు. 18వ ఏట ఈయన రాసిన పరిశోధనా వ్యాసం లండన్ నుంచి వెలువడే ఫిలసాఫికల్ మేగజైన్ లో ప్రచురితమైంది. 1921లో లండన్ నుండి తిరుగు ప్రయాణంలో ఓడలో ప్రయాణిస్తున్నప్పుడు ఆకాశం, సముద్రం నీరు రెండింటికి నీలి రంగు ఉండటం ఆయనను ఆలోచింపచేసింది. సముద్ర జలంలోని అణువులు సూర్యకాంతిని వివిధ వర్ణాలుగా విడదీసి వెదజల్లుతాయి. వివిధ వర్ణాలు వివిధ దశలలో వెల్లివిరుస్తాయి. నీలిరంగు కిరణాలు మాత్రం ఎక్కువ లోతుకు చొచ్చుకుపోయి ప్రతిఫలిస్తాయి. అందువల్ల సముద్రం నీలిరంగులో ఉంటుందని రామన్ వివరించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింపచేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుంది. రామన్ ఎఫెక్ట్ అనేది కాంతి కిరణాన్ని అణువుల ద్వారా మళ్లించినప్పుడు సంభవించే కాంతి తరంగదైర్ఘ్యంలో మార్పును సూచిస్తుంది. కాంతి ఒక అణువును ఎదుర్కొన్నప్పుడు, దానిని వివిధ మార్గాల్లో చెల్లాచెదురు చేయవచ్చు అని ఈ దృగ్విషయం తెలుపుతుంది.

**సత్కారాలు:**1933లో బెంగుళూరుకు వెళ్లి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కి మొదటి భారతీయ డైరెక్టర్ అయ్యారు. అతను అదే సంవత్సరం ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌ని స్థాపించారు. రామన్ తన పూర్వ విద్యార్థి పంచాపకేశ కృష్ణమూర్తితో కలిసి 1943లో ట్రావెన్‌కోర్ కెమికల్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ కో లిమిటెడ్ అనే కంపెనీని ప్రారంభించాడు. ఈ కంపెనీ భారతదేశంలోని మొట్టమొదటి సేంద్రీయ,అర్బన రసాయన తయారీదారులలో ఒకటి. 1954లో 'భారతరత్న' బిరుదు పొందా రు. 1957 లో సోవియట్ యూనియన్ లెనిన్ బహుమతితో సత్కరించింది. రామన్ 1948లో ఐఐఎస్‌సి నుండి పదవీ విరమణ చేసి ఒక సంవత్సరం తర్వాత బెంగుళూరులో రామన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ స్థాపించారు. 21 నవంబర్ 1970 లో మరణించే వరకూ ఇక్కడే పనిచేసారు.

**నోబెల్ బహుమతి ఇంకెంత దూరం? :** మునుముందు మనదేశంలో ఇలాంటి మేధావులను తయారుచేయాలంటే విజ్ఞాన శాస్త్రంలో పరిశోధన అభివృద్ధి సంస్థలను అధిక సంఖ్యలో స్థాపించి మరిన్ని నిధులును ప్రభుత్వాలు కేటాయించాలి. శాస్త్రీయ అనువర్తనాల ప్రాముఖ్యతను గుర్తించేవిధంగా విద్యార్థులను తయారుచేయాలి. త్వరలోనే భౌతికశాస్త్రంలో మరో నోబెల్ బహుమతి మన భారతీయులకు వరిస్తుందని ఆశిద్దాం.

జనక మోహన రావు దుంగ,
8247045230

## మహిళలపై పెరుగుతున్న నేరాలు

భారతదేశం రోజూరోజుకి అభివృద్ధి చెందుతున్న దేశంగా చెప్పుకుంటున్నాం, కానీ రోజూరోజుకి ఇంకో పక్క మహిళలపై, చిన్నారులపై అత్యాచారాలు మానభంగాలు కూడా, చాప కింద నీరులా పెరుగుతున్నాయి. ఇటీవలకాలంలో బెంగాల్ రాష్ట్రంలో ఒక ట్రైనీ డాక్టర్‌ని అతి కిరాతకంగా మానభంగం చేశారు, స్థలం సమయం అంటూ లేకుండా, విచ్చలవిడిగా రేపిస్ట్ లు రెచ్చిపోతున్నారు.

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం 2022 డేటాలో చూస్తే అత్యధికంగా మహిళలపై నేరాలు 4 లక్షల 45 వెలు కేసులు దాటాయి, ప్రతి గంటకు 51 కేసులు నమోదవుతున్నాయి, 2020లో చూస్తే 3,71,503 కేసులు ఉండ గా, 2021లో కాస్త పెరిగి, 4 లక్షల దాటాయి, అయితే ఇందులో మర్డర్ మరియు మూకుమ్మడి దాడి ద్వారా అయ్యే కేసులు 248 ఉన్నాయి, అందులో వరకట్న వేధింపుల వల్ల జరిగే కేసులు కూడ 6వెలకు పైగా నమోదు అయ్యాయి, ఆత్మహత్య కేసులు 5 వేలకు పైగా నమోదు అయ్యాయి, అయితే రాష్ట్రాల వారీగా చూస్తే అత్యధికంగా ఉత్తరప్రదేశ్ ముందు వరసలో ఉంది 3690 కేసులు, తరువాత రాజస్థాన్ 5399 ఉండగా, మధ్యప్రదేశ్ మూడో స్థానంలో ఉన్నాయి,

**'పోర్న్' ప్రభావం:** అయితే ఆధునిక కాలంలో డిజిటల్ టెక్నాలజీ పెరగటం ద్వారా ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ అందుబాటులోకి వచ్చింది, ఇదే సమయంలో పోర్న్ చూడడం కూడా పెరిగిపోయింది, ఇలా పోర్న్ చూసి అలవాటు పడటం కూడా కొంతమేర అత్యాచారాలు, మానభంగాలు జరగడానికి ఒక కారణంగా చెప్పవచ్చు, పోర్న్ బ్యాన్ చేయల్సిందిగా గతంలో ప్రభుత్వం కొన్ని సైట్లు బ్యాన్ చేయగా ఇంకా కొన్ని నడుస్తూనే ఉన్నాయి, కాబట్టి ఇది ఉదాహరణగా చెప్పుకోవాలి.

**'వేషధారణ' ఆధునిక పోకడలు:**

ముఖ్యంగా ఈ ఆధునికకాలంలో ఆధునిక పోకడలు విపరీతంగా పెరిగాయి, ఇంట్లో బయట అంటూ తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఫ్యాషన్ అంటూ విచ్చలవిడిగా డ్రెస్‌లు వేయడం జరుగుతుంది, సమాజంలో ప్రతి ఒక్కరికీ ప్రభావం పడుతుంది, మనం అనుకోవచ్చు ఎవరి ఇష్టం వారిది, బట్టలు వేసుకోవద్దు అనడానికి మీరు ఎవరు అని అంటారు కానీ, స్వేచ్ఛ లేదు అనడం లేదు కానీ స్వేచ్ఛ మితిమీరితే ప్రమాదకరంగా మారుతుంది అని చెప్పాలి, ప్రతి ఒక్కరికీ ఎలాగైనా జీవించే హక్కు ఉంటుంది కానీ దానిని నిర్వీర్యం చేయద్దు అని చెప్పుకోవచ్చు.

**చట్టాలు శిక్షలు:** భారతదేశంలో పురాతన చట్టాలు రూపుమాపి వాటి స్థానంలో కొత్త పేర్లతో నూతన చట్టాలు చేయడం జరిగింది, అందులో మహిళలపై, చిన్నారులపై నేరాలు చేస్తే ఎలాంటి శిక్షలు ఉంటాయో చూద్దాం, భారతీయ న్యాయ సంహిత 2023 ప్రకారం సెక్షన్ 63 ప్రకారం మానభంగం/అత్యాచారం గురించి వివరణ చెప్తుంది. ఒక మహిళ ఇష్టానికి వ్యతిరేకంగా మానభంగం చేస్తే ఆ వ్యక్తికి కనీసం 10 ఏళ్ళు తగ్గకుండా గరిష్ఠ జీవిత కాలం వరకు జైలు శిక్ష, జరిమానా విధింపపడుతుంది, సెక్షన్ 65 ప్రకారం పదహారు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు కలిగిన స్త్రీ పై అత్యాచారానికి పాల్పడితే వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధించబడుతుంది, కనీసం 20 ఏళ్ళు తగ్గకుండా జీవితకాలం వరకు ఖైదు చేయడం జరుగుతుంది,

సెక్షన్ 66 ప్రకారం మానభంగం చేసే క్రమంలో బాధితురాలిని హత్యచేస్తే సెక్షన్ 64లోని సబ్ సెక్షన్ (1)లేక (2) క్రింద నేరంచేసే క్రమంలో బాధితురాలిని గాయపరచటం వలన ఆమె మరణించడం జరగవచ్చు లేక బ్రతికి ఉన్నంత కాలం జీవచ్ఛవంలా బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. అటువంటి పరిస్థితిని కల్పించిన నేరస్తునికి కనీసం 20 ఏళ్లకు తగ్గకుండా జీవిత కాలం కారాగార శిక్ష లేక మరణ శిక్ష విధించబడుతుంది.అయితే సెక్షన్ 70 ప్రకారం సామూహిక మానభంగం గురించి వివరణ చెప్తుంది, ఒకరూ కన్నా ఎక్కువ మంది వ్యక్తులు ఒక గుంపు గా ఒక మహిళపై మానభంగం చేసిన సందర్భాలలోను లేక వారందరు ఒకే విధమైన ఆలోచనలో ఉండి ఒక మహిళను మానభంగం చేసిన సందర్భాలలోను వారిలో ప్రతి ఒక్కరూ నేరానికి పాల్పడినట్టుగా పరిగణించబడుతుంది, అందుకు గాను వారిలో ప్రతి ఒక్కరికీ కనీసం 20ఏళ్ళు తగ్గకుండా జీవిత ఖైదీ (అనగా ఆ వ్యక్తి సహజ జీవితకాలం పోను మిగిలి ఉన్న జీవిత కాలం వరకు జైలు శిక్ష విధించబడుతుంది, ఈ విధంగా భారతీయ న్యాయ సంహిత 2023లో నేరాలకు శిక్షలు ఉన్నాయి, కాబట్టి ప్రభుత్వాలు, కోర్టులు సైతం సంఘటనల నేపథ్యంలో వెంటనే శిక్షలు అమలు చేయాలని, ప్రతి ఒక్కరూ సాటి మహిళలను గౌరవించాలి అని కోరుకుందాం.

బి.కిరణ్ ముదిరాజ్, 9133661793

# భారీ పెట్టుబడులకు ముందుకొచ్చిన 5 దిగ్గజ ఫార్మాకంపెనీలు

పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటిలో యుద్ధ ప్రాతిపదికన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసి ఏడాది కాలంలో పరిశ్రమల నిర్మాణానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలోని ఐదు దిగ్గజ ఔషధ కంపెనీల ప్రతినిధులతో ఆయన బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డా.రెడ్డీస్, అరబిందో, హెటెరో, లారస్, ఎంఎస్ఎన్ మందుల కంపెనీల ప్రతినిధులు పాల్గొని తమ ప్రతిపాదనలను పంచుకున్నారు. ఈ కంపెనీలు ఫార్మా సిటిలో భారీ పెట్టుబడులు పెట్టడానికి సంసిద్ధత వ్యక్తం చేయడం పట్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ఏర్పాటు కానున్న ఫ్యూచర్ సిటిలో ఫార్మా నగరం కూడా భాగంగా ఉంటుందని తెలిపారు. ఈ ఐదు ఫార్మా కంపెనీల్లో ప్రస్తుతం రెండు లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. తొలి దశలో ఒక్కో కంపెనీ 50 ఎకరాల స్థలంలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించినట్టు శ్రీధర్ బాబు తెలిపారు. గ్రీన్ ఫార్మా సిటికి మంచినీరు, విద్యుత్తు సరఫరా పనులు ఇప్పటికే ప్రారంభమైనట్టు ఆయన చెప్పారు. కొంగర కలాన్ నుంచి రీజనల్ రింగ్ రోడ్ వరకు 300 అడుగుల వెడల్పుతో ప్రపంచ స్థాయి రహదారి నిర్మించనున్నట్టు ఆయన తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే నోటిఫికేషన్ వెలువడిందని వివరించారు. వచ్చే జూన్ నాటికి ఈ రోడ్డు టెండర్ల ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. రోడ్డుకు సమాంతరంగా మెట్రో రైలు వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి పరిశ్రమ ప్రత్యేకంగా బాయిలర్లు ఏర్పాటు చేయనవసరం లేకుండా పైపుల ద్వారా వేడి నీటి ఆవిరి (స్టీమ్) అందించే విషయాన్ని పరిశీలిస్తామని వెల్లడించారు. టిజి ఐఐసి నీటిని నేరుగా సరఫరా చేస్తుందని వివరించారు. త్వరలో పరిశ్రమల విద్యుత్తు విధానాన్ని ప్రకటించనున్నట్టు శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సమావేశంలో టిజి ఐఐసి ఎండి డా. విష్ణువర్ధన్ రెడ్డి, పరిశ్రమల శాఖ డైరెక్టర్ డా. మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

### 'డెన్సో' రాకతో వాహనాల పరిశ్రమకు ఊతం

భారీ పెట్టుబడులు, ఆవిష్కరణల అనుకూల వాతావరణంతో వాహనాల ఉత్పత్తి రంగంలో తెలంగాణా కీలక రాష్ట్రంగా అవతరిస్తోందని శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆటోమోటివ్ డిజైన్, చిప్ ల తయారీ, సెన్సార్ ఇంజినీరింగ్ సంస్థలు ఆటోమోటివ్ రంగ అభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడతాయని అన్నారు. బుధవారం జపాన్ కు చెందిన వా హనాల విడిభాగాల తయారీ సంస్థ 'డెన్సో' స్టార్టప్ ఇన్‌క్యూబేటర్ టిహబ్ తో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆటోమోటివ్ రంగంలో దేశం ఇప్పటికే ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని శ్రీధర్ బాబు వెల్లడించారు. మహీంద్రా అండ్ మ హీంద్రా, భారత్ ఫోర్జ్, అమర రాజా బ్యాటరీస్ వంటి దిగ్గజ సంస్థలు అత్యాధునిక ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పడం ద్వారా సంప్రదాయ ఆటోమోటివ్ కాంపోనెంట్స్, నూతన ఎలక్ట్రిక్ వాహన సాం కేతికతలకు తెలంగాణ కేంద్రంగా మారిందని ఆ యన హర్షం వ్యక్తం చేసారు. 'డెన్సో' లాంటి అగ్రగామి సంస్థల రాకతో రాష్ట్రం వాహనాల తయారీ రంగంలో సుస్థిర ఆవిష్కరణలతో మరింత ముం దుకు దూసుకుపోతోందని శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ ఎంఓయు కార్యక్రమంలో డెన్సో భారత ప్రాంతీ య సిఇఓ యశుహిరో లిడా, డైరెక్టర్ ఎయిజీ సోబుయే, వైస్ ప్రెసిడెంట్ తొమొనోరి ఇనుయె, నవీన్ వర్మ, టి హబ్ సిఇఓ సుజిత్ జాగిర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆలయాల అభివృద్ధి

మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాదాయశాఖ చేపట్టిన అభివృద్ధి పనులు సామాన్య భక్తులకు ఎంతో ఊరటనిచ్చాయని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. యాదగిరి గుట్ట టెంపుల్ డెవలప్ మెంట్ అథారిటి (వైటిడిఎ) ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ఖర్చు వివరాలను కచ్చితత్వంతో సమర్పించాలని కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని యాదగిరి గుట్ట టెంపుల్ డెవలప్ మెంట్ అథారిటి (వైటిడిఎ), దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులపై మంత్రి సురేఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కెఎస్ శ్రీనివాస రాజు, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత్ కొండిబా, అడిషనల్ సెక్రటరీ కృష్ణవేణి, ఆర్‌జెసి రామకృష్ణారావు, వైటిడిఎ వైస్ చైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషన్ రావు, యాదగిరి గుట్ట ఇఒ భాస్కర్ రావు, వైటిడిఎ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వైటిడిఎ ఏర్పాటు, వైటిడిఎ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, భూసేకరణ, గత ప్రభుత్వ హయాంలో అర్ధాంతరంగా అభివృద్ధి పనులను నిలిపివేయడానికి గల కారణాలను మంత్రి సురేఖ వైటిడిఎ వైస్ చైర్మన్ కిషన్ రావును అడిగి తెలుసుకున్నారు. అసమగ్ర సమాచారంపై మంత్రి సురేఖ అసంతృప్తిని వ్యక్తం చేశారు. వైటిడిఎ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పరిపాలన అనుమతులు, డిపిఆర్‌ల సమర్పణ, బిల్లుల చెల్లింపు, భూసేకరణ, నష్టపరిహారం చెల్లింపులు తదితర అంశాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని రేపటిలోగా సమర్పించాలని మంత్రి సురేఖ వైటిడిఎ వైస్ చైర్మన్‌ను ఆదేశించారు. ప్రస్తుతం వైటిడిఎ పరిధిలో ఉన్న భూమి, కలెక్టర్ నుంచి భూసేకరణకు రావాల్సిన అనుమతులు, రోడ్లు, హెలిప్యాడ్ నిర్మాణానికి వైటిడిఎ సమీకరించిన భూమి, భూ బదలాయింపు తదితర వివరాలను మంత్రి సురేఖ ఆరా తీశారు. గురువారం సమగ్ర వివరాలతో సమావేశమవ్వాలని వైటిడిఎ వైస్ చైర్మన్ కిషన్ రావును మంత్రి సురేఖ నిర్దేశించారు. శాశ్వతంగా ఏర్పాటుచేసిన కళావేదికలో ప్రతి శుక్ర, శనివారాల్లో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ (కార్తీకమాసం సందర్భంగా సోమవారం కూడా), భక్తులు వేసవి కాలంలో ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేసినట్లు ఇఒ వివరించారు. దేశంలోనే అత్యంత ఎత్తైన స్వర్ణ గోపురం, దేవాలయ పునర్నిర్మాణం తర్వాత నిలిచిపోయిన తీర్థం, శఠగోపాల పునరుద్ధరణ వంటి ఎన్నో పనులను మంత్రి ఆదేశాలతో చేపట్టినట్లు ఇఒ భాస్కర్ రావు వివరించారు.

### బిఆర్ఎస్ హయాంలో మంత్రులకు అపాయింట్‌మెంట్ కూడా ఉండేదికాదు



గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులకు ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కూడా ఉండేది కాదని మంత్రి కొండా సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. మంత్రులు, సిఎంలు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు అందరు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఇందుకు ప్రతి వారం గాంధీ భవన్‌లో గాంధీభవన్‌లో మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమమే నిదర్శనమన్నారు. బుధవారం గాంధీభవన్‌లో జరిగిన మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమంలో కొండా సురేఖ భారీగా తరలివచ్చిన ప్రజల నుంచి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించారు. అధికారులకు ఫోన్‌లు చేస్తూ సమస్యలను వివరి స్తూ పరిష్కారాలను సూచించారు. ఇందిరమ్మ ఇ ళ్లు, పెన్షన్లు, అటవీ భూముల సమస్యలు, ఆరోగ్య సమస్యలు, భూ సమస్యలు, ఉద్యోగ, ఉపాధి సమస్యలపై వినతులు వచ్చాయి. ఈ సందర్భంగా మీడియాతో కొండ సురేఖ మాట్లాడుతూ..కాంగ్రెస్ కార్యకర్తల సమస్యలు పరిష్కరించే విధంగా ముందుకు వెళ్ళాలని పిసిసి తెలిపారన్నారు. ఇది మంచి సంప్రదాయానికి నాంది పలికారని..ఇది నిరంతరం కొనసాగాలన్నారు.

# 'బర్డ్స్ ఆఫ్ తెలంగాణ' పాకెట్ గైడ్‌ను ఆవిష్కరించిన భట్టి విక్రమార్క



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రానికి చెందిన పక్షుల పట్ల భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ (హెచ్‌బిపి) సభ్యులు రూపొందించిన 'బర్డ్స్ ఆఫ్ తెలంగాణ' పాకెట్ గైడ్ ఎంతో ఉపయోగపడుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.హైదరాబాద్, ప్రజా భవన్‌లో 'బర్డ్స్ ఆఫ్ తెలంగాణ' పాకెట్ గైడ్‌ను ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌బిపి అధ్యక్షుడు ఆడెపు హరికృష్ణ తెలంగాణ రాష్ట్రానికి చెందిన పక్షుల ప్రాముఖ్యతను,వాటి ఆవశ్యకతను ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ పుస్తకం తెలంగాణ పక్షుల ఆహారం, వలసలు,పరిరక్షణ స్థితిని తెలుసుకునేందుకు ఈ పాకెట్ గైడ్ ప్రజలకు ఉపయోగ పడుతుందన్నారు. మొత్తం 252 ముఖ్యమైన పక్షి జాతులు ఉన్నాయని, ఈ పాకెట్ గైడ్‌ను రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశా,కళాశాలల విద్యార్థులకు ఉచితంగా అందిస్తామని హరికృష్ణ తెలిపారు.

# బిసి కులాలను బహిష్కరించిన గ్రామాభివృద్ధి కమిటీలపై కఠిన చర్యలు

బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్

**ప్రజాపక్షం /హైదరాబాద్ :** బోగస్ బిసి కుల ధృవీకరణ పత్రాలను పొందినవారితోపాటు బిసి కులాల వారిని బహిష్కరించిన నిజామాబాద్ జిల్లాలోని గ్రామాభివృద్ధి కమిటీలపై కఠిన చర్యలు తప్పవని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ అన్నారు. బుధవారం నుండి ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించి, తమ వివరాలు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని బిసి కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ అధ్యక్షతన కమిషన్ సమావేశమైంది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయ ప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి పాల్గొన్నారు. ఈ సమావేశంలో గత నెల అక్టోబర్ 28 నుండి ఈ నెల 2 వరకు ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, కరీంనగర్ , వరంగల్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ విచారణ కార్యాక్రమాలను కమిషన్ సమీక్షించింది. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. వెనుకబడిన తరగతుల కులాల స్థితిగతులపై ఈ నెల 18 నుంచి 26వ తేదీ వరకు ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాలో బహిరంగ విచారణ చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లాలలో గ్రామాభివృద్ధి కమిటీలు బిసికులాల వారిని సామాజికంగా బహిష్కరించడాన్ని తీవ్రంగా పరిగణించి, ఆ కమిటీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ డిజిపికి లేఖ రాయనున్నమన్నారు. ఈ బహరంగ విచారణ సందర్భంగా కమిషన్ దృష్టికి వచ్చిన వివిధ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సమావేశం నిర్ణయించిందని చెప్పారు.

# పేదలున్న భూములపై 'స్టేటస్‌కో'

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలిలో శిల్పాలేఔట్‌లోని 99 వేల గజాల భూమిని శిల్ప పయనీర్, ఫీనిక్స్ ఇన్ఫోసిటీలకు క్రమబద్ధీకరణ చేయాలనే ప్రభుత్వ ఉత్తర్వుల అమలును యథాతథంగా ఉంచాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఫీనిక్స్ కోరిన మేరకు ఆ భూమిని బ్యాన్డ్ లిస్ట్ నుంచి తొలగించాలని కలెక్టర్‌కు గత ఏడాది జులైలో ప్రభుత్వం మెమో ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ 150 మంది వేసిన పిటిషన్లను జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి బుధవారం విచారించారు. పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్న స్థలాన్ని ఇవ్వడానికి వీల్లేదని పిటిషనర్ల లాయర్ వాదించారు. జీవో 166, 58, 59ల కింద స్థలాల క్రమబద్ధీకరణకు అప్లికేషన్లు కూడా పెట్టుకున్నారని వివరించారు. పేదలను ఖాళీ చేయించి శిల్పా పయనీర్, ఫీనిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఆ జాగా ఇవ్వడాన్ని అడ్డుకోవాలని కోరారు. ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చిన హైకోర్టు విచారణను వచ్చే నెల 4కి వాయిదా వేసింది.

# కులగణనకు బిజెపి వ్యతిరేకం కాదు

ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన మతం, కులమేమిటో చెప్పిన తర్వాతే కులగణనపై మాట్లాడాలని బిజెపి శాసనసభ పక్షా నా యకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన రాహుల్ గాంధీపై తీవ్ర వాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీకి అసలు దేశంలో ఉన్న సంస్కృతి సంప్రదాయాలు తెలుసా? అని ప్రశ్నించారు. ఇలా మాట్లాడినందుకు తనపై కేసులు పెట్టి నా భయపడబోనన్నారు. కులగణనకు బిజెపి వ్యతిరేకం కాదని, ఈ పేరుతో కాంగ్రెస్ కాలయాపన చేస్తోందని ఆయన ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభు త్వం చేసిన సమగ్ర కుల సర్వే వివరాలు ఎందుకు బయట పెట్టడంలేదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డిలో కాంగ్రెస్ నేతలు విడుదల చేసిన బిసి డిక్లరేషన్‌లో 21 హామీలను తక్షణమే అమలు చేయాలని మహేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు.

# స్పీకర్‌కు కోర్టు ఆదేశాలు ఇవ్వజాలవు

ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో వాదనలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిఆర్ఎస్ తరపున గెలుపొందిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ దాఖలైన పిటిషన్లపై కోర్టులు న్యాయ సమీక్ష చేసేందుకు విధివిధానాలు ఉన్నాయని, స్పీకర్ నిర్ణయం తీసుకున్న తర్వాతే కోర్టులు న్యాయసమీక్షకు వీలుందని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ ఏ.సుదర్శన్‌రెడ్డి, ఇతర సీనియర్ అడ్వొకేట్లు బుధవారం హైకోర్టులో వాదించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లలో ఫలానా తేదీలోపు నిర్ణయం తీసుకోవాలని గడువు నిర్ణయించే అధికారం కోర్టులకు లేదన్నారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన పది రోజులకే బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించిందని ఆక్షేపించారు. స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి కనీస గడువు కూడా ఇవ్వలేదన్నారు. దీనికితోడు తమ పిటిషన్లను స్వీకరించడం లేదం టూ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని చెప్పారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై 4 వారాలు గడువిస్తున్నామని, అప్పటిలోగా విచారణ అంశంపై తగిన నిర్ణయం తీసుకోనిపక్షంలో తామే ఉత్తర్వులు జారీ చేయాల్సివస్తుందని సెప్టెంబర్ 9న స్పీకర్ కార్యదర్శికి హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాలను జారీ చేశారు. ఆ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు ధర్మాసనం బుధవారం విచారణను కొనసాగించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై చర్య తీసుకునే వ్యవహారం స్పీకర్ విధుల్లో భాగం. ఇందులో కోర్టుల జోక్యం చేసుకునే పరిధి పరిమితం. నిర్ణయం తీసుకోకముందే స్పీకర్ చర్యలపై న్యాయసమీక్షకు కోర్టులకు అధికారం లేదు.. అని ఎమ్మెల్యేల తరపున సీనియర్ న్యాయవాదులు రవీంద్ర శ్రీవాత్సవ, పి.శ్రీరఘురాంలు వాదించారు. విచారణను గురువారానికి వాయిదా వేసింది.

# క్రీడా పాలసీ రూపకల్పనపై 'శాట్స్' సమీక్ష సమావేశం

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** నూతన క్రీడవిధాన రూపకల్పన, స్పోర్ట్స్ హబ్, సిఎం కప్ క్రీడలు, ఇతర అంశాలపై తెలంగాణ స్పోర్ట్స్ అథారిటి ఆధ్వర్యంలో బుధవారం గచ్చిబౌలి స్టేడియంలో క్రీడ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్, టి పిసిసి అధ్యక్షులు , ఎంఎల్‌సి మహేష్ కుమార్ గౌడ్ శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, క్రీడల సలహాదారులు ఎపి జితేందర్ రెడ్డి, రామగుండం శాసనసభ్యులు , శాప్ మాజీ చైర్మన్ ఎంఎస్ రాజ్ ఠాకూర్, స్పోర్ట్స్ అథారిటి ఎండి సోని బాలదేవి, తెలంగాణ ఒలింపిక్ కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్, వివిధ క్రీడసంఘాల ప్రతినిధులు, శాట్స్ అధికారులు పాల్గొన్నారు.

# మెడికల్ పిజి అడ్మిషన్స్‌లో లోకల్ విధానం చెప్పండి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పీజీ మెడికల్ అడ్మిషన్స్‌లో లోకల్ కోటా విధానంపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కాళోజీ నారాయణరావు యూనివర్సిటీలకు బుధవారం హైకోర్టు నోటీసులిచ్చింది. విచారణను ఈనెల 11వ తేదీకి వాయిదా వేసింది. పీజీ మెడికల్ అడ్మిషన్‌ల నిబంధనలకు సవరణ తీసుకువస్తూ ప్రభుత్వం గత నెల 28న జారీ చేసిన జీవో 148ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం బుధవారం విచారించింది. ప్రభుత్వ వివరణ నిమిత్తం విచారణను వాయిదా వేసింది.

# ఇష్టమొచ్చినట్టు సంతకాలు చేస్తే ఉద్యోగాలు పోతాయ్

'సుంకిశాల కమిటీ' నివేదికను బయటపెట్టండి

ఎవరెప్పుడు అరెస్ట్ అవుతారో చెప్పడానికి పొంగులేటి ఏమైనా హోంమంత్రినా? : కెటిఆర్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సిఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టుగా ఇష్టమొచ్చినట్టు దస్త్రాలపైన సంతకాలు చేస్తే సంబంధిత అధికారులు, ఐఎఎస్‌ల ఉద్యోగాలు ఊడిపోతాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు హెచ్చరించారు. సుంకిశాల ప్రమాదానికి సంబంధించిన కమిటీ నివేదికను వెంటనే బయటపెట్టాలని, కొడంగల్ ఎత్తిపోతల కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మేఘా కృష్ణారెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని, కుంభకోణాలకు పాల్పడుతున్నారని, తాను చెప్పింది తప్పయితే తాను దేనికైనా సిద్ధమేనని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ మూసీ ప్రాజెక్ట్‌ను టెండర్ల ప్రక్రియ కాకముందే ఆ పనులను మేఘా సంస్థకు ఇవ్వడానికి ఏర్పాట్లు చేశారని, గోదావరి నీటిని హైదరాబాద్ కు తరలించేందుకు రూ.11 వందల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్ట్‌ను సిఎం రేవంత్‌రెడ్డి రూ. 5500 కోట్ల అంచనాలు పెంచి, భారీ స్కామ్ చేయబోతున్నారని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సమయంలో ఆర్ ఆర్ ట్యాక్స్ అంశంపైన మాట్లాడారని, దీనిపైన ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని కెటిఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాయదుర్గంలో 84 ఎకరాలను కూడా ఆదానీకి అప్పజెప్పే ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మోదీకి దామగుండం, అదానీకి సిమెంట్ ఫ్యాక్టరీ, మేఘా కృష్ణా రెడ్డికి అన్ని ప్రాజెక్టులు ఇస్తున్నారని ఆరోపించారు. వీళ్లు, వాళ్లు జైలుకు పోతారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందరి జాతకాలు చెబుతున్నారని, ముందు ఆయన ఎప్పుడు జైలుకు పోతారో చూసుకోవాలని కెటిఆర్ ఎద్దేవా చేశారు. ఎవరు ఎప్పుడు అరెస్ట్ అవుతారో చెప్పడానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హోం మంత్రినా?, లేదా డిజిపినా? అని మండిపడ్డారు. మంత్రివర్గంలో ఉన్న పొంగులేటికి చెందిన కంపెనీకి కాంట్రాక్ట్ ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు. 'ఆఫీస్ ఆఫ్ బెనిఫిట్' చట్టం పట్ల బిజెపికి, కేంద్ర మంత్రులకు అవగాహన ఉన్నదా అని నిలదీశారు. రాష్ట్రంలో ఇంత బహిరంగంగా దోపిడీ, అవినీతి జరుగుతుంటే, ఇడి, సిబిఐ సంస్థలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు.

# దేశ వ్యాప్తంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్

ద.మ రైల్వే రూపొందించిన పోస్టర్లు, బ్యానర్‌ల ఆవిష్కరణ



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** భారత రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దక్షిణ మధ్య రైల్వే పెన్షనర్ల సంక్షేమ శాఖ సహకారంతో జోన్ వ్యాప్తంగా నవంబర్ 1 నుండి 30వ తేదీ వరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 3.0 ని ప్రారంభించింది. ఇందులో భాగంగా పింఛనుదారులకు అవగాహన కల్పించేందుకు దక్షిణ మధ్య రైల్వే రూపొందించిన సందేశాత్మక పోస్టర్లు, బ్యానర్‌లను బుధవారం దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వైజర్ ఎస్.వివేకానంద్, ఎఫ్ఏ అండ్ సిఏజి పి. కోటేశ్వరావు, డిప్యూటి సిఏఓ అండ్ జిడిసి.దివాకర్ రావు విడుదల చేశారు. డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ దమ రైల్వే పెన్షనర్లకు ఒక వరం అని ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వైజర్ ఎస్.వివేకానంద్ తదితరులు అన్నారు. బ్యానర్లు ,పోస్టర్ల ద్వారా ఈ సమాచార పింఛనుదారులకు చేరవేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా బ్యాంకులు, పెన్షనర్ల సంఘాలతో కూడా ఒక సమావేశం నిర్వహించారు. వివిధ పెన్షనర్ల గ్రూపులకు వాట్సాప్ ద్వారా విస్తృత సమాచార ప్రచారం చేయాలని ఈ సందర్భంగా వారు నిర్ణయం తీసుకున్నారు. డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ల సమర్పణ కోసం పెన్షనర్లు ఏ బ్యాంక్, పోస్టాఫీసు, మీసేవ , ఇంటర్నెట్ సెంటర్‌లు మొదలైనవాటికి వెళ్లవలసిన అవసరం లేదని అధికారులు తెలిపారు. ఇది సౌకర్యవంతంగా ఆండ్రోయిడ్ సెల్ ఫోన్‌తో వారి వారి ఇంటి వద్ద నుండే చేసుకొనే అవకాశాన్ని కలుగజేస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల ప్రధాన ప్రయోజనాలు ఇలా ఉన్నాయి. ఫిజికల్ వెరిఫికేషన్ కోసం పింఛనుదారులు పెన్షన్ పంపిణీ కార్యాలయాలను సందర్శించాల్సిన అవసరాన్ని తొలగిస్తుంది. లైఫ్ సర్టిఫికేట్ పొందే ప్రక్రియను సులభతరం చేయడం ద్వారా పెన్షనర్లకు సమయాన్ని కృషిని ఆదా చేస్తుంది. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ప్రమాణీకరణ ప్రక్రియకు భద్రతా అంశాన్ని జోడిస్తూ మోసపూరిత క్లెయిమ్‌ల ప్రమాదాన్ని తగ్గింపజేస్తుంది. కాగా ఫేస్ అథెంటికేషన్ టెక్నాలజీ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ఆండ్రాయిడ్ ఆధారిత స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగించి ఆధార్ ఆధారంగా రూపొందిస్తారు.

# పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎన్నికల్లో బిసిలకే టికెట్లు

జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



**ప్రజాపక్షం /ఖైరతాబాద్ :** త్వరలో జరగబోయే పట్టభద్రులు ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసిలకే సీట్లు కేటాయించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో బుధవారం బిసి సంఘం అధ్యక్షులు సి.రాజేందర్, భూపేష్ సాగర్ అధ్యక్షతన జరిగిన బిసి సంఘాల కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు అర్థబలం, అంగబలం ఉన్న అగ్రకులాలకే సీట్లు కేటాయించారని, ఇదే పనిగా బిసిలకు అన్యాయం చేస్తూపోతే సహించలేదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జనాభాలోని ఆయా సామాజికవర్గం ప్రకారం వాటా ఇవ్వాల్సిందేనన్నారు. కానీ, 76 ఏండ్లుగా రాజకీయరంగంలో బిసిల ప్రాతినిధ్యం 14శాతం దాటలేదంటే వారు ఎంత అన్యాయానికి గురవుతున్నారో దీన్నిబట్టి చెప్పవచ్చన్నారు. బిసిల సహనాన్ని పరీక్షించొద్దన్నారు. కేంద్రప్రభుత్వం చట్టసభల్లో బిసిలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంతోపాటు బిసి ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వాలని, ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ మాట్లాడుతూ కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో బిసిలకే సీటు ఇవ్వాలని, లేనియెడల బిసి వ్యతిరేక పార్టీగా ప్రచారం చేస్తామని తెలిపారు. సమావేశంలో బిసి ఫ్రంట్‌చైర్మన్ గొరిగె మల్లేశ్, రాజ్‌కుమార్ తదితర నేతలు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ కులంపై వ్యాఖ్యలు..

ఏలేటి మహేశ్వర్ రెడ్డికి కొండా సురేఖ కౌంటర్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఎఐసిసి అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కులాన్ని ఉద్దేశించి బిజెపి శాసనసభపక్ష నాయకుడు ఏలేటీ మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖ కౌంటర్ ఇచ్చారు. రాహు ల్ గాంధీ ఏ కులమో కావాలంటే ఆయన ఇంటికి వెళ్లి అడగండి అంటు సీరియస్ అయ్యారు. రాహు ల్ గాంధీ కులంతో బిజెపి నేతలకు ఏం పని అని ప్రశ్నించారు. కులగణన ఫారమ్ తీసుకుని వెళ్తే రాహుల్ గాంధే తన కులం ఏంటో చెబుతారన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే పార్టీ బిజె పి అని ధ్వజమెత్తారు. బుధవారం మీడియాతో మాట్లాడిన సురేఖ.. కుల వివక్ష పోవాలం టే కులగణన జరగాలని రాహుల్ గాంధీ చెబుతున్నారన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో కులగణన ఎందు కు చేయ డం లేదని ప్రశ్నించారు. కాగా మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఏలేటి మహేశ్వ ర్ రెడ్డి 'అసలు రాహుల్ గాంధీ ది ఏ కులమో, ఏ మతమో చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ తాత పేరు ఫిరోజ్ జహంగీర్ గాంధీ. రాహుల్ హిందువో.. ముస్లీమో చెప్పాలి. ఫిరోజ్ జహంగీర్ గాంధీ మనవడు రాహుల్ జహంగీర్ గాంధీ కావాలి కదా' అని అన్నారు. రాజకీయా ల్లో ఉన్న రాహుల్ తన కులం, మతం ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.

# కులగణన గురించి బిజెపి నాయకులు మాట్లాడడం విడ్డూరం : మహేష్‌కుమార్‌గౌడ్



**ప్రజాపక్షం / హైదరాబాద్:** ఎఐసిసి అగ్ర నేత రాహుల్ గాం ధీది ఏ కులమని అడుగుతున్న బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి దమ్ముా ధైర్యం ఉంటే కేంద్రం 2025లో చేపట్టే జన గణనలో ఓబిసిల గణన అంశం కూడా చేర్చాలని ప్రధాని మో దీని అడగాలని, అప్పుడు రాహుల్ గాంధీది ఏ కులమో తెలుస్తుందని టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్‌గౌడ్ అన్నా రు. మహేశ్వర్‌రెడ్డి ఎప్పుడు తన పదవి ఊడుతుందో తెలియక రాహుల్‌గాంధీపై విమర్శలు చేస్తున్నారని, తికమకగా ఏమి మాట్లాడుతున్నారో అర్ధం కాకుండా పోతున్నదని మహేష్‌కుమార్‌గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్‌లో బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ నిర్మల్ లో 2015 న పెద్దఎత్తున రాహుల్ గాంధీతో పాదయాత్ర చేసినప్పుడు, ఆయన ఇచ్చిన పదవి తీసుకున్నప్పుడు రాహుల్ గాంధీ కులం తెలియ దా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కులం భారతదేశం కు లం ఒక్కటేనని, కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతం గా అందరూ ఒప్పుకునే నాయకుడు రాహుల్‌గాంధీ అని, ఈ విషయాన్ని మహేశ్వర్‌రెడ్డి తెలుసుకుంటే మంచిదన్నారు. బిజె పి రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ బిసి అయినందునే ఆయనను తొలగించి అగ్రవర్ణాలకు ఇచ్చుకున్నారని, ఇప్పుడు బిజె పి రాష్ట్ర అధ్యక్షుడు, బిజెఎల్‌పి నాయకుడు ఇద్దరూ అగ్రవర్ణాల వారేనని, అలాంటి వ్యవస్థలో ఉన్న బిజెపి నాయకులు కుల గణన గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రం లో, దేశంలో బలహీన వర్గాలకు న్యాయం చేయాలనే తపన రాహుల్‌గాంధీకి ఉందన్నారు.



## కులగణన నిర్ణయం దేశంలోనే చరిత్రాత్మకం : తిరుపతయ్య

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ కులగణన సర్వే చేపట్టడం దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య అన్నారు. కులగణన సర్వే చేపట్టినందుకు ఓబీసీసెల్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం తిరుపతయ్య మీడియాతో మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని బలహీనవర్గాలకు విద్య, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కులగణన చేపడుతామని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం కులగణన చేపట్టకుండా బలహీనవర్గాలను అన్ని విధాల మోసం చేసిందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ సమగ్ర సర్వే చేపడుతుండడం సంతోషంగా ఉందన్నారు. ఓబీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు ఈ సర్వేలో చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, ఓబీసీసెల్ పట్టణ అధ్యక్షులు బండి మల్లేశ్, నాయకులు అశోక్ యాదవ్, టీవీ గౌడ్, కృష్ణయ్య , గిరి గౌడ్, గోవర్దన్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.
6యంబిఎన్ఆర్2ఎ



## పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకే కుటుంబ సర్వే

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** పేదలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ప్రయోజనాలు కల్పించేందుకే సోషియో ఎకనామికల్ సర్వే చేస్తున్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ పురపాలక పరిధిలోని ఏనుగొండ 5వ వార్డులో సోషియో ఎకనామికల్ సర్వేను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల నుంచి దోచుకోవడం తప్ప ఏమి చేయలేదని, గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని ఇప్పటికైనా ప్రతిపక్షాలు మొద్దు నిద్ర వీడాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు సంపద అందించే ప్రభుత్వం అని, అందుకే అర్హులైన పేదలను గుర్తించి, వారికి చెందాల్సిన హక్కు అందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి ఈ కుటుంబ సర్వే నిర్వహించాలి కానీ, గత 10 సంవత్సరాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుటుంబ సర్వే చేయకుండా విస్మరించారని ఆయన మండిపడ్డారు. బిసి కమ్యూనిటి నుంచి తమ వాట తమకు ఇవ్వాలని బలమైన డిమాండు వస్తుందని ఆయన తెలిపారు. అందుకే ప్రతి కుటుంబానికి చెందిన సమగ్రమైన సమాచారాన్ని సేకరించి అసలైన పేదలకు ప్రభుత్వం నుంచి ఇచ్చే సంక్షేమ పథకాలు ఇంకా సమర్ధవంతంగా అందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. గతంలో అసలైన పేదలకు కాకుండా ధనవంతులకే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. అందుకే ఏ ఒక్క పేదవాడు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశమే ఈ సమగ్ర కుటుంబ సర్వే అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మున్సిపల్ చైర్మన్ మల్లు నర్సింహరెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మ ణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, కౌన్సిలర్లు వనజ, ఖాజా పాషా, శాంతయ్య, తిరుమల, వెంకటేశ్, నాయకులు రామస్వామి, కిరణ్, మంజుల, వెంకటేశ్ గౌడ్, పురుషోత్తం, శ్రీనివాస్ యాదవ్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధిః** మహబూబ్‌నగర్ రూరల్ మండలం రాంచంద్రాపూర్, కోయిల్ కొండ మండలం మల్కా పూర్ గ్రామంలో సమగ్ర ఇంటింటి సర్వే ఇండ్ల జాబితా తీరును జిల్లా కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. ఎన్యూ మరేటర్ లు ప్రతి ఇంటికి స్టికర్ వేయాలని, సమగ్రంగా సమాచారం సేకరించాలని సూచించారు. కోయిల్ కొండ మండలం ఆచార్య పూర్ గ్రామం లో ఐ.కె.పి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్లు పరిశీలించారు. రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తో మాట్లాడారు. తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి మిల్లు కు రవాణా చేయాలని అన్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టి తాలు లేకుండా తీసుకురావాలని సన్న రకం ధాన్యం కు మద్దతు ధరకు అదనంగా 500 రూ.లు బోనస్ చెల్లిస్తుందని తెలిపారు.

## మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష

### రూ. 10వేలు జరిమానా

ప్రజాపక్షం / నారాయణపేట ప్రతినిధి : మరికల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను నిందితుడు మాలే ఆంజనేయులు సన్నాఫ్ హనుమయ్య 50 కన్మనూర్ గ్రామం, మరికల్ మండలానికి చెందిన వ్యక్తి 15 సంవత్సరాల మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి మీ తల్లిదండ్రులకు గొడవ పడతారు. వారి ఆరోగ్యం బాగాలేదని నాతో వస్తే పని చూపిస్తానని చెప్పి మైనర్ బాలికను అర్ధరాత్రి హైదరాబాద్‌కు తీసుకువెళ్లగా అక్కడి నుండి నాందేడ్ రైలులో నిజామాబాద్ వెళ్లగా అక్కడ రైల్వే పోలీసులు పట్టుకొని తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా ఇప్పటికే తమ కూతురు ఇంట్లో లేదు అని అంతా వెతికి కనిపించలేదని తండ్రి ఫిర్యాదుపై మరికల్ పోలీస్ స్టేషన్‌లో గర్ల్ మిస్సింగ్ కేసు నమోదు చేసిన మరికల్ ఎస్ఐ మురళి అనంతరం అదనంగా కిడ్నాప్ కేసు నమోదు చేసి హై కోర్టులో చార్జీషీట్ నమోదు చేయగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్ కోర్టులో వాదనలు వినిపించగా ప్రిన్సిపల్ జెఎఫ్ సిఎం నారాయణ జడ్జి ఎండి. ఉమర్ నేరస్తునికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ. 10వేలు జరిమానా విధించడం జరిగిందని డిఎస్పీ లింగయ్య తెలిపారు. ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడటంలో బాగా పని చేసిన కోర్ట్ డ్యూటి ఆఫీసర్ బాల ఈరప్ప, హన్మంతు, హెచ్‌జి, ఏఎస్ఐ కోర్టు లైసెన్ ఆఫీసర్ కృష్ణయ్యగౌడ్ , అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్ లను డిఎస్పీ ఎన్. లింగయ్య అభినందించారు.

# కుటుంబ సర్వే ఇండ్ల జాబితా తయారీ



**ప్రజాపక్షం / మహబూబ్ నగర్ ప్రతినిధి :** జిల్లాలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి,రాజకీయ, కుల సర్వే) అన్ని గ్రామాల్లో ప్రారంభమైంది . బుధవారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో యెనుగొండ (5 వ వార్డ్ ) ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో బాగంగా ఇండ్ల జాబితా తయారీ కార్యక్రమం ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా ఈ నెల 6,7,8 తేదీల్లో ఎన్యూమ రేటర్ లు ఇండ్ల జాబితా తయారీ, ప్రతి ఇంటికి స్టికర్ అంటించడం జరుగుతుందని అన్నారు. ఈ సర్వే లో వివిధ శాఖల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొంటారని, ఉపాధ్యాయులు ఉదయం పాఠశాల కు హహరై మధ్యహ్నం నుండి సర్వే లో పాల్గొంటారని తెలిపారు. సర్వే కు వచ్చిన ఎన్యూమరేటర్ లకు ఇంటి యజమానులు, కుటుంబ సభ్యులు పూర్తి సమాచారం అందించి సహకరించాలని తెలిపారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు దగ్గర ఉంచుకోవాలని సర్వే సిబ్బందికి పూర్తి సమాచారం అందించాలని కోరారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ప్రయోజనాలు కల్పించేందుకే సోషియో ఎకనామికల్ సర్వే చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు సంపద అందించే ప్రభుత్వం అని, అందుకే అర్హులైన పేదలను గుర్తించి, వారికి చెందాల్సిన హక్కు అందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుంది అని ఆయన స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి నందిన సమగ్రమైన సమాచారాన్ని సేకరించి అసలైన పేదలకు ప్రభుత్వం నుంచి ఇచ్చే సంక్షేమ పథకాలు ఇంకా సమర్థవంతంగా అందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ఏ ఒక పేద వాడు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశమే ఈ సమగ్ర కుటుంబ సర్వే అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మా రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మ ణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, మహేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు వనజ, ఖాజా పాషా, శాంతయ్య, తిరుమల వెంకటేష్, రెవెన్యూ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధిః** రైతును రాజు చేయడమే ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దివిటిపల్లి రైతు వేదిక వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులు కావాలని ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తూ, రైతులను కావాలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వారు దళారీ వ్యవస్థను ప్రోత్సాహించే విధంగా ప్రయత్నాలు చేస్తూ, రైతును గోసకు గురి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన చెప్పారు. ఇక వారి ఆగడాలు సాగవని, ఎవరు కూడా బిఆర్ఎస్ నాయకుల మాటలు వినవద్దని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రభుత్వం రెండు లక్షలు రూపాయలు వరకు రైతులకు రుణ మాఫీ అమలు చేసి, రైతును రుణవిముక్తి చేశామని ఆయన స్పష్టం చేశారు. రైతులకు మద్దతు ధరను కల్పిస్తున్నామని, మొట్టమొదటి సారిగా సన్నాలకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ప్రకటించిందని, చివరి గింజ వరకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తామని కొనుగోలు చేసిన 48 గంటల లోపే రైతు అకౌంట్‌లోకి డబ్బులు జమ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. దళారులు ను నమ్మి మోసపోరాదని ఆయన రైతులకు సూచించారు. రైతులకు సేవ చేయాల్సిన సమయం వచ్చింది కాబట్టి రైతులకు అందరికి ఒక కాల్ సెంటర్ ఏర్పాటు చేసి, రైతులందరూ మన ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం అమ్మే విధంగా రైతులను చైతన్యం చేయాల్సిన బాధ్యత డైరెక్టర్ల మీద ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మ ణ్ యాదవ్, డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, కౌన్సిలర్లు హన్మంతు, ఖాజాపాషా, చిన్న , నాయకులు శివశంకర్, చంద్రశేఖర్, చర్ల శ్రీనివాస్, అనుపటి అంజనేయులు , శ్రీనివాస్ యాదవ్, శివప్రసాద్ రెడ్డి, పోతన్‌పల్లి మోహన్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం డైరెక్టర్లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## విద్యతోపాటు క్రీడారంగంలోనూ రాణించాలి



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** విద్యార్థిదశలోనే విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలని, లక్ష్యం ఉంటేదేనినైనా సాధించగలుగుతామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కాయితి ఆశాదీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాండ్రగ్రామంలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల మైదానంలో అండర్17 బాలబాలికల విభాగంలో ఉమ్మడి పాలమూరు జిల్లాస్థాయి ఖోఖోక్రీడలు ఆశాదీప్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. క్రీడలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికివిచ్చేసిన ఆశాదీప్‌రెడ్డికి క్రీడాకారులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వలభవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జిల్లాస్థాయిలో ఎంపికైన వారు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని ఆశాదీప్‌రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు ఈనెల 8,9,10తేదిలలో ఖమ్మం జిల్లాలో జరగనున్న ఖోఖో పోటిలలో పాల్గొంటారని పిడి మోహన్‌లాల్ తెలిపారు. ఐదు జిల్లాలనుండి 150మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో శంకర్‌నాయక్, పాఠశాల హెచ్‌ఎం జహంగీర్, పిడిలు పురంచందు, రమేష్, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి పాండు, నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, జయసింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటిసర్వే తప్పనిసరి

**ప్రజాపక్షం/వంగూర్ :** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటిసర్వేను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు నమోదు చేయించుకోవాలని రాష్ట్ర వ్యవసాయ కమీషన్ సభ్యులు కెవియన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సమగ్ర ఇంటింటిసర్వేను అధికరణతోకలిసి ఆయన ప్రారంభించారు. రాష్ట్ర వ్యవసాయ కమీషన్ సభ్యులుగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా మండలకేంద్రానికి రావడంతో కార్యకర్తలు, అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పండిత్‌రావు, తహసీల్దార్ మురళిమోహన్, ఎంపిడిఓ విజయభాస్కర్, డిప్యూటి తహసీల్దార్ వెంకటరమణ, సింగిల్‌విండోచైర్మన్ సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మతంపేరును కించపర్చిన వ్యక్తిఅరెస్టు

**ప్రజాపక్షం/అచ్చంపేట :** సామాజిక మాధ్యమాలే కేంద్రంగా సోషల్‌మీడియాలో ఒక మతాన్ని కించపరుస్తూ పోస్టుపెట్టినందుకు పట్టణానికిచెందిన కలుకుందకారి శివాజి అనేవ్యక్తిని అరెస్టుచేసినట్లు డిఎస్‌పి శ్రీనివాసులు తెలిపారు.



## రైతుల జీవితాలతో ఆడుకోవద్దు

**ప్రజాపక్షం/కల్వకుర్తిరూరల్ :** రైతుల జీవితాలతో ఆడుకోవద్దని భూమేవారి బ్రతుకుదెరువు అని బిసి కమీషన్‌మాజీసభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. మండలపరిధిలోని తర్నికల్ గ్రామంలో 275 ఎకరాలభూమిని 120మంది రైతుల పొలాలను అన్యాయంగా కొంతమంది పెత్తందారులు కబ్జాకు గురిచేస్తున్నారని బుధవారం రైతులందరూ కలిసి నిరసనకార్యక్రమం చేపట్టగా వారికి తల్లోజు ఆచారిమద్దతు పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 275 ఎకరాల భూమిని రైతులకు కాకుండా కొంతమంది ఆక్రమించుకున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతీసుకొని రైతుల భూములను కాపాడాలని లేనియెడల రైతులతోకలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు రాజేందర్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, నబి, శ్రీశైలం, అంజయ్య, వెంకటయ్య, దాసు, ఆంజనేయులు, తాళ్లసురేష్‌గౌడ్, బిజెపి నాయకులు మొగిలి దుర్గాప్రసాద్, బండలరామచంద్రారెడ్డి, శ్యాంసుందర్, రాఘవేందర్‌గౌడ్, సురేందర్‌గౌడ్, బోడనర్సింహ్మా, శివ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు వైద్య శిబిరం

**ప్రజాపక్షం / వనపర్తి ప్రతినిధి :** విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బిసిఏ, బి, బాలుర కళాశాల వసతి గృహంలో విద్యార్థులకు కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డా. రాచాల రష్మికరెడ్డి, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు. వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా నీరు నిలువకుండా చూసుకోవాలని అన్నారు. విద్యార్థులకు చలి జ్వరం సంబంధించిన లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డా. రాచాల రష్మికరెడ్డి, వైద్య సిబ్బంది, వసతి గృహ సంక్షేమ అధికారులు ఎస్ , ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, వసతి గృహ సిబ్బంది, వైద్య సిబ్బంది , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

**ప్రజాపక్షం/కల్వకుర్తిరూరల్ :** మండలపరిధిలోని వేపూరు గ్రామంలోని గద్ద కాశమ్మ మృతిచెందడంతో ఆమె కుటుంబసభ్యులకు మాజీవైస్ ఎంపిపి కొండూరు గోవర్ధన్‌వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# తప్పులు లేకుండా ఇంటింటి సర్వే

### జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**ప్రజాపక్షం / ధన్వాడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం ధన్వాడ మండల కేంద్రంలో సర్వే జరుగుతున్న తీరును క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే జరుగుతున్న ఇండ్ల ప్రాంతానికి వెళ్లి ఎన్యూమరేటర్లు సర్వే చేస్తున్న ప్రక్రియను ఆమె పర్యవేక్షించారు. ప్రత ఇళ్లలో కొనసాగుతున్న సర్వేను క్షుణ్ణంగా ఆమె పరిశీలించి ఏమైనా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయా అని ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఇళ్లకు స్టిక్కర్లు చేయడం పూర్తవుతుందని అడిగారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల లోపు ప్రజలు ఇళ్ల వద్దే ఉంటారని, ఆ సమయంలో సర్వే సజావుగా కొనసాగే అవకాశం ఉందని అధికారులు కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీ మొగులప్ప, నారాయణపేట ఎంపీడీఓ వినోద్ , ధన్వాడ ఎంపీడీఓ సాయి ప్రకాశ్ , తహసీల్దార్ సింధుజ, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో .....

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక కుల గణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ ధనుంజయ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బిజ్వర్ గ్రామంలో ఆర్థిక కులగణన సర్వేను ప్రారంభించడంతో ఎంపీడీఓ ధనుంజయ సర్వేను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి తప్పులు లేకుండా సమర్థంగా నిర్వహించాలని ఆయన కులగణన సర్వే అధికారులను సూచించారు.

మీపనగండ్లలో .....

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణలో సామాజిక, ఆర్థిక, ఉపాధి , రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మండలంలోని గ్రామాలలో ప్రారంభమైంది. మొదటగా గ్రామాల్లోని కుటుంబాలను గుర్తించి ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు స్టిక్కర్లను అతికించి వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ కృష్ణమూర్తి, ఆర్ఐ కురుమూర్తి, జూనియర్ అసిస్టెంట్ రఘు, వీపనగండ్ల పంచాయతీ సిబ్బంది శివరాజ్ , వీరబాబు తదితరులు ఉన్నారు.



## సిసి డ్రైన్ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** పట్టణంలోని 8వవార్డునందు ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి టియుఎఫ్ఐడిసి నిధులద్వారా సిసిరోడ్డు సిసిడ్రైన్లు మాజీసర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ సహకారంతో మంజూరుచేయించిన నిధుల ద్వారా జరిగే శిశుమందిర్ పాఠశాలనందు సిసిరోడ్డు, డ్రైన్ పనులను బుధవారం కౌన్సిలర్ గోపిరెడ్డిలక్ష్మి , చిన్నరాంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, మున్సిపల్‌వైస్‌చైర్మన్ షాహిద్, టౌన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు గోరటిశ్రీనివాసులు, శానవాజ్‌ఖాన్, సైదులుగౌడ్, రామకృష్ణ, సంతుయాదవ్, దున్నసురేష్, నవీన్, రవి, కాలనీవాసులు జంగయ్య, గణేష్, శేఖర్, శ్రీను, ఖాదర్, బాలయ్య పాల్గొన్నారు.



## ఏఎన్ఎంల వాల్‌పోస్టర్లు విడుదల

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** హైదరాబాద్‌లోని శంషాబాద్ పట్టణంలో ఈనెల 17న జరిగే ఏఎన్ఎంల ప్రథమ మహాసభ వాల్‌పోస్టర్లను ఎఐటియూసి జిల్లా ప్రధానకార్యదర్శి బుధవారం అచ్చంపేట పట్టణంలో విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో ఏఎన్ఎంలందరిని రెగ్యులర్ చేయాలన్నారు. అప్పటివరకు బేసిక్‌పే అమలుచేస్తూ వందశాతం గ్రాఫ్‌శాలరీని ఇవ్వాలన్నారు. 10లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌తోపాటు 10లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే ఏర్పాటుచేయాలన్నారు. వ్యాపులను మెర్జ్‌చేసి అన్ని ఒత్తిడి, టాన్స్‌ఫర్లకు అవకాశం కల్పించాలన్నారు. పిహెచ్‌సిలలో 2500ల జనాభా, యూపిహెచ్‌ఎస్సిలో 5వేల జనాభాతో ఒక సబ్‌సెంటర్ ఉండేలా చూడాలన్నారు. వివిధ డిమాండ్లతోకూడినటువంటి సమస్యలను పరిష్కరించాలని శంషాబాద్ పట్టణంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రెండో ఏఎన్ఎంల మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అచ్చంపేట తాలుకా రెండో ఏఎన్ఎంలు హిమబిందు, బాలమణి, సావిత్రి, అలివేల, రాజేశ్వరి పాల్గొన్నారు.

## మాడల్‌రోల్‌గా నిలిచేందుకే

**ప్రజాపక్షం/అచ్చంపేట :** దేశంలో తెలంగాణను మాడల్‌రోల్‌గా నిలిచేందుకే కులగణన నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్టుచైర్‌పర్సన్ అనురాధ అన్నారు. బుధవారం కులగణన నమోదుచేస్తున్న కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కులగణన చేయడం ఒక సాహసచర్యగా అభివర్ణించారు. ప్రజలు ఉపాధ్యాయులకు సహకరించి అందులో నమోదుచేసుకుంటే భవిష్యత్తులో పేదప్రజలకు అవసరపడుతుందని ఆమె తెలిపారు.

## ఫేక్ కాల్స్‌పట్ల జర జాగ్రత్త

**ప్రజాపక్షం/అచ్చంపేట :** పట్టణంలో సైబర్‌క్రైమ్, సిబిఐ, ఐపిఎస్ ఆఫీసర్లపేరుతో ఫేక్‌కాల్స్ వస్తున్నాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. ఈసందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ సైబర్‌నేరగాళ్లు నూతన పద్ధతులనుఅవలంభిస్తూ ఫేక్‌కాల్స్‌చేస్తూ డబ్బులు సునాయాసంగా చేస్తున్న వ్యాపారం ఇటీవల నల్లమలలో జోరుగా సాగుతున్నట్లు తమదృష్టికి వచ్చిందని తెలిపారు. కొద్దిరోజులుగా అచ్చంపేట నియోజకవర్గంలో సిబిఐ, ఐపిఎస్ ఆఫీసర్‌పేరుతో 923196519606ద్వారా బెదిరింపుకాల్స్ వస్తున్నట్లు తమకు సమాచారం అందిందని తెలిపారు. ఇదే నెంబర్‌తో సిబిఐ, ఐపిఎస్ ఆఫీసర్ అని ట్రూకాలర్‌వస్తుందని తెలిపారు. పట్టణానికి చెందిన మనోహర్‌ప్రసాద్ అనేవ్యక్తికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇదే విధంగా చాలామందికి ఫేక్‌కాల్స్ వచ్చినట్లు తెలిపారు. సైబర్‌నేరగాళ్లు ఏకంగా పోలీసు ఉన్నతాధికారుల డిపి ఫోటోలతోనే ఫోన్‌చేస్తూ మీకుమార్తె డ్రగ్స్‌లో పట్టుబడిందని లక్షనుంచి 50వేలు చప్పుడుకాకుండా ఇస్తే కేసుమాఫీ చేస్తామని ఫోన్లు చేస్తున్నారని తెలిపారు. పట్టణానికి చెందిన ఒక మేస్త్రీకుమార్తె డ్రగ్స్‌లో పట్టుబడిందని లక్షరూపాయలు కావాలని చెప్పారు. దీంతో ఆందోళన చెందిన మేస్త్రీ పట్టణంలో చదువుతున్న కళాశాలకు పరుగున వెళ్లాడు అని తెలిపారు. అదేవిధంగా మరో దివ్యాంగమహిళకు కూడా బెదిరింపుకాల్స్ చేసినట్లు తెలిపారు. ఆమె భయపడి లక్షరూపాయలు పంపిందని తాను మోసపోయిన విషయం ఆలస్యంగా తెలుసుకున్నట్లు తెలిపారు. ఈబురిడిమాటకు ఎవరూకూడా భయపడొద్దని సూచించారు. ఏఫోన్‌కైనా పది అంకెలుంటాయని , సైబర్‌నేరగాళ్లకు 12అంకెలు ఉంటాయని గుర్తించాలని తెలిపారు.



## పూజలో సిఎం సతీమణి గీత

**ప్రజాపక్షం/వంగూర్ :** ముఖ్యమంత్రి సొంతగ్రామమైన కొండారెడ్డిపల్లిలో శ్రీ అభయాంజనేయస్వామి కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవం కొనసాగుతున్నాయి. నేటినుండి శుక్రవారంవరకు వేదపండితులతో ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఘనంగా జరుపుతున్నారు. ఈసందర్భంగా బుధవారం గోపూజ రక్షాబంధన్ గణపతి ఆరాధనపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సతీమణి ఎనుముల గీతపాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామఅభివృద్ధి కమిటిచైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు నిర్మించొద్దు

**ప్రజాపక్షం/వెల్దండ :** ఏళ్లతరబడి నుంచి భూములను, తాటిచెట్లను నమ్ముకొని జీవిస్తున్న తమపొలాల్లో ఇలాంటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టవద్దని అజిలాపూర్ గ్రామస్తులు డిమాండ్‌చేశారు. మండలపరిధిలోని అజిలాపూర్ రెవెన్యూశివారులో రంగారెడ్డిజిల్లా మాడ్గుల మండలం ఇర్విన్‌గ్రామ సమీపంలో చేపట్టే డిండి నార్లాపూర్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు నిర్మాణంపై బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ కార్తీక్‌కుమార్ అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ అధికారులు నిర్వహించారు. ఈసందర్భంగా ఏళ్లతరబడినుంచి వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న తమభూములకు అనుసరించి జలాశయం నిర్మాణంచేపడితే భూములను కోల్పోయి రోడ్డునపడాల్సివస్తుందని రైతులు ఆందోళన వ్యక్తంచేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఇప్పటికే డిఎల్ఎస్ఐ కాల్వ నిర్మాణాలు పూర్తయ్యాయని, పరిహారం చెల్లించడం జరిగిందని, జలాశయ నిర్మాణం తప్పదని అధికారులు సూచించారు. జలాశయ నిర్మాణ సామర్థ్యాన్ని తగ్గించి భూమికి భూమి ఇవ్వాలని,ప్రస్తుత మార్కెట్‌విలువ ప్రకారం ఎకరాకు రూ.40నుంచి 50లక్షల భూపరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో నీటిపారుదలశాఖ ఈఈ హనుమాన్ ప్రసాద్, ఆర్ఐ శంకర్‌నాయక్, సర్వేయర్ శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శి రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



**ప్రజాపక్షం/జడ్చర్ల** అండర్ 14 కబడ్డీ బాలుర భాగంలో జడ్చర్ల ప్రభుత్వ టిడబ్ల్యూ ఆశ్రమ పాఠశాల విద్యార్థి యువరాజ్ ఎంపికైన సందర్భంగా ఎంపీడీవో చిన్య నాయక్, జీవీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ నాయక్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న మా విద్యార్థి ఉమ్మడి జిల్లాకు జడ్చర్ల ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అదే విధంగా జాతీయ స్థాయికి కూడా ఎంపిక కావాలని వారు ఆశీర్వదించారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై సమీక్ష



ప్రజాపక్షం/యాదాద్రి : ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎన్నికల జాబితా పరిశీలకులు, ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ పారదర్శకంగా ఉండాలని తెలిపారు. బుధవారం మిని మీటింగ్ హాలులో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం పై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు ఎన్నికల జాబితా పరిశీలకులు అహ్మద్ నదీమ్ కు జిల్లా గురించి వివరించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమీక్షిస్తూ బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా ప్రతి ఇల్లు సర్వే చేయాలని, ఓటరు జాబితా సవరణపై, యాప్ వినియోగంపై బూత్ లెవెల్ ఆఫీసర్లకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలని, ఫామ్ 6, 7, 8 దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చూడాలని తెలిపారు. ఎ.ఆర్.ఓ లు, ఎ.ఇ.ఆర్.ఓ లు ప్రతి పోలింగ్ స్టేషన్ ను నిర్ణీత సమయంలో తనిఖీ చేయాలని సూచించారు. సర్వేలో కుటుంబాల వివరాలు, అడ్రస్ లు సరిగా పరిశీలించాలని, ఫోటోలు, అడ్రసులను, కొత్త పోలింగ్ కేంద్రాలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బూత్ లెవల్ అసిస్టెంట్లను నియమించేలా రాజకీయ పార్టీలకు తెలుపాలని, డ్రాఫ్ట్ ఎలక్టోరల్ జాబితాలను రాజకీయ పార్టీలకు అందించాలని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసే పోలింగ్ స్టేషన్లను విజిట్ చేసి వివరాలు తెలుపాలని అన్నారు. 01/01/2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే ప్రతి ఒక్కరిని ముందస్తుగానే గుర్తించి ఓటరు నమోదు చేపట్టాలని తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లో బూత్ లెవెల్ ఎజెంట్ నియమించి ప్రక్రియ ఎలా జరుగుతుందో చూడాలన్నారు. ఈ నెల 9, 10 వ తేదీలలో స్పెషల్ క్యాంపెనింగ్ డే ఉన్నందున ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎక్కువగా ఓటరు నమోదు అయిందని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో 2,21,589 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారని, ఆలేరు లో 2,36,837 మొత్తం కలిపి జిల్లాలో 4,58,426 మంది ఓటర్లుగా నమోదు కావడం జరిగింది. సర్వీస్ ఓటర్లుగా భువనగిరి నియోజకవర్గంలో 56, ఆలేరు నియోజకవర్గంలో 106 మొత్తం 162 మంది సర్వీస్ ఓటర్లుగా నమోదు కావడం జరిగిందన్నారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలలో మహిళా ఓటర్ల శాతం ఘనీయంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు.29.10.2024 నుండి 28.11.2024 వరకు ఓటరు గా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్ల తుది జాబితా 06.01.2025 రోజున తుది ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి ఆర్డిఓ కృష్ణా రెడ్డి, మండల తహసిల్దార్ లు, ఎలక్షన్ సెల్ సిబ్బంది ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయకపోవడం దారుణం

జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరీ




ప్రజాపక్షం/హుజూర్ నగర్(గరిడేపల్లి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు మహాలక్ష్మి పథకం కింద రూ. 2500లు ఆర్థిక సహాయం అందచేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయకపోవడం దారుణమని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరీ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో మహిళా సమాఖ్య మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్న మహిళలపై రోజు రోజుకు అరాచకాలు పెరిగిపోతున్నాయని అన్నారు. అనంతరం జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఉప్పతల కోటమ్మ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం లక్ష్మీ లు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టాలని, చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మహిళా సమాఖ్య మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షురాలిగా షేక్ హిమాంబి, ఉపాధ్యక్షురాలుగా షేక్ మౌనిష, కార్యదర్శిగా రెబ్బా మల్లీశ్వరీ, సహాయ కార్యదర్శిగా మంగమ్మ,కోశాధికారిగా సైదమ్మలను ఎన్నుకున్నారు. మహిళా సమాఖ్యను బలోపేతం చేయాలని నూతన కమిటీ సభ్యులను కోరారు. కార్యక్రమంలో సుజాత, నరసింహా, లక్ష్మమ్మ,సావిత్రమ్మ,వీరమ్మ,అక్కమ్మ, పద్మ,భవాని, పోకల వెంకటేశ్వర్లు, కడియాల అప్పయ్య పాల్గొన్నారు.

## సిపిఐ అడ్డగూడూరు మండల నూతన కౌన్సిల్ ఏకగ్రీవ ఎన్నిక




ప్రజాపక్షం/అడ్డగూడూరు: సిపిఐ అడ్డగూడూరు మండల నూతన కౌన్సిల్ మంగళవారం సాయంత్రం అడ్డగూడూరు మండల కేంద్రంలో జరిగిన మండల కౌన్సిల్లో నూతన కౌన్సిల్ మండల కార్యదర్శి అసిస్టెంట్ మండల కార్యదర్శిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై సిపిఐ పార్టీ వందరోజుల ఆవిర్భావం సందర్భంగా నిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ అడ్డగూడూరు మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలని నూతన మండల కార్యదర్శి కౌన్సిల్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. వివిధ గ్రామాల శాఖల నుండి ఎంపిక చేయబడిన 13మందితో నూతన కౌన్సిల్ను ఏర్పాటు చేసుకున్నారు. నూతన మండల కార్యదర్శిగా రేకల శ్రీనివాస్ (బొడ్డుగూడెం), సహాయ కార్యదర్శిగా కందుకూరి వెంకన్న (కంచనపల్లి), కౌన్సిల్ సభ్యులుగా చెడే భిక్షం, చెడిపల్లి రవీందర్, ఉప్పుల శాంతి కుమార్, బోనుగా సుదర్శన్ రెడ్డి, బెల్లి శ్రీకాంత్, సోలిపురం నాగిరెడ్డి, గొలుసుల శ్రీకాంత్, ముక్కర్ల వెంకటయ్య, గూడెల్లి యాదయ్య, యాట రామచంద్రు, పోగుల కనకయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, సిపిఐ మండల మాజీ కార్యదర్శి చేడే బిక్షం, వివిధ గ్రామ శాఖ కార్యదర్శులు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ప్రజాపక్షం/నల్లగొండ: సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. బుధవారం ప్రారంభమైన సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని బిటిఎస్ కాలనీలో ఆమె తనిఖీ చేశారు. మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తుందని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ,ఈ నెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని,అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని పునరుద్ఘాటించారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారంలో పూర్తి వివరాలను నింపాలని, ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు సమగ్ర సర్వే విషయంపై విస్తృతంగా టామ్ టామ్ వేయించాలని ఆదేశాలు జారీ చేశారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని, ఇందుకు సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారి, మున్సిపల్ కమిషనర్ , జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, అంతేకాక ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్, ఆకస్మిక తనిఖీల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. నల్లగొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, ఎన్యుమరేటర్లు తదితరులు ఉన్నారు.

## రైతులను ఇబ్బంది పెట్టకుండా పత్తి, ధాన్యం కొనుగోలు

ఐకెపి సిసిఐ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ త్రిపాఠి



ప్రజాపక్షం /మునుగోడు : పత్తి, వడ్ల రైతులను ఇబ్బంది పెట్టకుండా ఐకెపి సిసిఐ అధికారులు పత్తి వడ్లను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాన్ని కార్తికేయ కాటన్ మిల్లులో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వడ్ల పత్తి తేమశాతాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొంత మంది రైతులు తేమ శాతం పేరుతో మమ్మల్ని ఇబ్బందిలకు గురి చేస్తున్నారని తేమ శాతం అటు ఇటుగా చూసి వడ్లను పత్తిని కొనుగోలు చేయాలని కలెక్టర్ను వేడుకున్నారు. ప్రభుత్వం సూచించిన వడ్లకు 17 శాతానికి తక్కువగా పత్తికి 12 శాతానికి తక్కువగా ఉండేలా రైతులు చూసుకొని సిసిఐ ఐకెపి కేంద్రాలకు ధాన్యాన్ని పత్తిని తీసుకురావాలని అధికారులకు రైతులు సహకరించాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ప్రకారం ఏర్పాటుచేసిన తేమశాతాలకు అటు ఇటుగా చూసుకొని రైతులను ఇబ్బంది పెట్టకుండా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ మేనేజర్ హరీష్, తహశీల్దార్ నరేందర్, వ్యవసాయ శాఖ అధికారి పద్మజ, మార్కెటింగ్ శాఖ సెక్రెటరీ రవికుమార్, పిఎసిఎస్ సిఈఓ సుఖేందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలి: కలెక్టర్



ప్రజాపక్షం/సూర్యాపేట: సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన కోసం తమ ఇంటి వద్దకు వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 16వ వార్డు 100ఫీట్ల రోడ్డులో కుల గణన సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఏ ఒక్క కుటుంబాన్ని వదిలిపెట్టకుండా సమగ్రంగా కుటుంబ సభ్యుల వివరాలను సేకరించాలన్నారు. సర్వే వివహాలను గోప్యంగా ఉంచుతామని ప్రజలు ఏలాంటి అపోహాలకు గురికావద్దని చెప్పారు. కుల గణనను పర్యవేక్షించేందుకు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. 16వ వార్డులోను 7 బ్లాకులుగా విభజించి 1130 గృహాలకు 8 మంది ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్, ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. ఈనెల 6 నుండి హౌస్ లిస్టింగ్ సర్వే చేస్తారని, 8 తేదీ నుండి సమగ్ర ఇంటింటి సర్వే చేస్తామన్నారు. ఫారంలో పొందుపర్చిన ప్రతి ప్రశ్నకు సమాదానం చెప్పాలన్నారు. జిల్లాలోని 23 మండలాలు, మున్సిపాలిటిల్లో మొత్తం 3లక్షల 57వేల 71 ఇండ్లు ఉండగా 2601 మంది ఎన్యూమరేటర్లు, 263 మంది సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. సర్వే ప్రక్రియను నియమించిన మండల, నియోజకవర్గ, జిల్లా ప్రత్యేక అధికారులు, సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవరావు, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, ఆర్ఐ శ్రీధర్, స్పెషల్ అధికారి శ్రీనివాస్ నాయక్, సూపర్వైజర్ ప్రసిద్ధ, ఎన్యూమరేటర్ నాగమణి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కంచే...చేను మేస్తోంది...!

సివిల్ సప్లయిలో అవినీతి దొంగలు

పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో అధికారుల పాత్ర

పోలీసుల విచారణతో వెలుగులోకి



ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి: సూర్యాపేట జిలా తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతనకల్ మండల పోలీసులు గత నెల17న సూర్యాపేటదంతాలపల్లి రహదారిపై వాహనాల తనిఖీలు చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాల ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టుకున్నారు. బియ్యంను తరలిస్తున్న వాహనాన్నా సీజ్ చేసి డ్రైవర్ను అదుపులో తీసుకోని విచారణ చేయగా నివ్వేరబోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. మద్దిరాల మండల కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ గూడ వెంకట్ రెడ్డి ప్రజా పంపిణీ దుకాణం నుండి ఆత్మకూర్(ఎస్) మండలం పాతర్లపహడ్ ఎక్స్ రోడ్డులోని కాసం రమేష్కు చెందిన లక్ష్మీ మోడ్రన్ రైస్ మిల్లుకు బియ్యాన్ని తరలిస్తున్నట్లు గుర్తించారు. ఆ సమాచారంతో వెంకట్రెడ్డి, రమేష్లను అదుపులో తీసుకోని విచారణ చేయగా గతంలో సివిల్ సప్లయి అధికారులు అక్రమంగా రవాణ చేస్తున్న బియ్యాన్ని పట్టుకొని తన దుకాణం వద్ద భద్రపర్చినట్లు తెలిపారు. ఆ బియ్యాన్నే తిరిగి అధికారులు రిలీజ్ చేసినట్లు ఆర్డర్ కాపీని పోలీసులకు చూపించడం జరిగింది. దీన్ని క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు లోతుగా విచారణ చేయగా అది నిజమైంది కాదని తేల్చారు. సివిల్ సప్లయి శాఖ తుంగతుర్తి డిటి విజయశేఖర్ ఓ తప్పుడు పత్రాన్ని సృష్టించి డీలర్తో కుమ్మకై రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లుగా గుర్తించారు. రేషన్ డీలర్ల అవినీతి అక్రమాలను అరికట్టాల్సిన అధికారే పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో అక్రమార్కులతో చేతులు కలపడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. తుంగతుర్తి డిటి విజయ శేఖర్కు బియ్యం అక్రమ రవాణాలో ప్రమేయం ఉండడంతో పోలీసులు అతనిపై కూడా కేసు నమోదు చేశారు. ఇంటి గుట్టు బయటపడడంతో ఆయన పోలీసులకు చిక్కకుండా కేసు నుండి బయటికిపడేందుకు తప్పించుకోని తిరుగుతున్న పరిస్థితి. ఇలాంటి ఇంటి దొంగలు సివిల్ సప్లయి శాఖలో అనేక మంది ఉన్నట్లు అదే శాఖలో పని చేస్తున్న ఉద్యోగులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. సదరు డిటి గతంలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. రేషన్ డీలర్ల నుండి దసరా, ఉగాది పండుగలకు మాముళ్ళ పేరుతో మండల డీలర్ల అసోసియేషన్ కీలక బాధ్యులతో సంప్రదింపులు జరిపి లక్షలాది రూపాయలు వసూళ్లు చేసినట్లు ఆరోపణలు లేకపోలేదు. కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం సేకరించిన ధాన్యంను మిల్లర్లకు సిఎంఆర్ కోసం కేటాయించగా ఆయన మిల్లర్లతో మిలాఖత్ అయ్యి ప్రభుత్వానికి తిరిగి అప్పజెప్పడంలో బాధ్యత వహించాల్సింది పోయి వారితో చేతులు కలిపినట్లు సమాచారం. ఇతడి నిర్వాహకంతోనే తిరుమలగిరి మిల్లర్లు వందల కోట్ల ధాన్యాన్ని పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇతడి అవినీతి అక్రమాలు బయటపడ్డ ప్రతి సారి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులను అడ్డం పెట్టుకోని తప్పించుకుంటున్నాడు. ఇప్పటికైన ఉన్నతాధికారులు ఇతని అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అవినీతి అక్రమాలను అరికట్టాల్సిన అధికారులే... అక్రమార్కులతో చేతులు కలువుతున్నారు. సివిల్ సప్లయి శాఖలో ఇలాంటి వారు అనేకమంది ఉన్నారు. కొంత మంది తెలివిగా తప్పించుకుంటుండగా మరి కొందరు పట్టుబడుతున్నారు. ప్రభుత్వం పేదలకు సరఫరా చేస్తున్న ప్రజా పంపిణీ బియ్యంను పక్కదారి పట్టకుండా చూడాల్సిన అధికారులే కొంత మంది అక్రమ రేషన్ డీలర్లతో చేతులు కలిపి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇటీవల పిడిఎస్ బియ్యం అక్రమ రవాణ చేస్తుండగా నూతనకల్ పోలీసులు కొంతమంది పట్టుపడిన విషయం తెలిసిందే. పోలీసుల విచారణలో అక్రమార్కులతో సివిల్ సప్లయి అధికారులు చేతులు కలిపి పక్కదారి పట్టిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది.**



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మండలంలోని సబ్ మార్కెట్ యార్డ్లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం మద్దతు ధరను పొందాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తుందన్నారు. తేమశాతం 18 శాతం లోపు ఉండే విధంగా రైతులు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, అనుముల అంజి, డైరెక్టరు పాండు నాయక్, రాములు నాయక్, మంగమ్మ, మండల నాయకులు శాగం రాఘవ రెడ్డి పాల్గొన్నారు.



## పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాపక్షం/చిట్యాల : నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలో ఉన్న మూడు పత్తి మిల్లులలో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్కుమార్రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మదర్ డైరీ చైర్మన్ గుత్తా అమిత్రెడ్డిలు బుధవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి పంటను రైతులు సిసిఐ కేంద్రాలలో మాత్రమే అమ్మి లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్రెడ్డి, వెల్మినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కందిమళ్ళ శిశుపాల్రెడ్డి, పోకల దేవదాసు, దుబ్బాక అమరెందర్రెడ్డి, నర్రా మోహన్రెడ్డి, గుడిపాటి లక్ష్మి నర్సింహ్మా, జడల చినమల్లయ్య, అద్దెల లింగారెడ్డి పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తం



ప్రజాపక్షం/సూర్యాపేట: సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటి సెల్ డిఎస్పి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్లో జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలతో సీనియర్ సిటిజన్స్కు సైబర్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా రెట్టింపుగా సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయని చెప్పారు. ప్రజలు బ్యాంకింగ్ వ్యవహారాల కోసం ప్రతి ఒక్కరు ఇంటర్నెట్పై ఆధారపడి మోబైల్ ద్వారా లావాదేవీలు జరుపుతూ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. వారి భారీన పడకుండా ఉండేందుకు బ్యాంక్ పిన్, ఓటిపి, ఆధార్ ఓటిపి, తమ వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచాలన్నారు. తమకు బహుమతులు, రీచార్జీలు వచ్చాయని, ఆసుపత్రిలో డబ్బులు కట్టాలని మాయమాటలు చెప్పి మోసాలకు పాల్పడుతున్నారన్నారు. అలాంటి వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలబారిన పడినవారు 1930 టోల్ ఫ్రీ నెంబర్కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐ గోపి కృష్ణ, సిబ్బంది, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాపక్షం/హుజూర్నగర్(మఠంపల్లి): హుజూర్నగర్ సిఐ చరమంద రాజు ఆధ్వర్యంలో మఠంపల్లి మండలంలో అక్రమ రేషన్ బియ్యం రవాణాపై బుధవారం మెరుపుదాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా మూడు బోలెరో వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న 90 క్వింటా ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. కాగా తెలంగాణ నుండి ఆంధ్రా ప్రాం తానికి తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకుని ముగ్గురు డ్రైవ ర్లు, 12 మంది కూలీలను అదుపులోకి తీసుకున్నారు.ఆంధ్రా ప్రాంతానికి చెందిన సుభాని, మిర్యాలగూడెంకు చెందిన వ్యక్తి, మఠంపల్లి మండలంలో ని కొత్త తండాకు చెందిన వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు.అక్రమ రేషన్ బియ్యం తరలింపుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు. నిత్యం మట్టపల్లి బ్రిడ్జి దాటుతున్న రేషన్ బియ్యంపై స్థానిక అధికారుల పనితీరుపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి



ప్రజాపక్షం/సూర్యాపేట: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి పి శ్రీవాణి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో సంస్థ చైర్మన్ ఎస్ గోవర్ధన్ రెడ్డి ఆదేశాలతో బాలల, మహిళల హక్కులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పని ప్రదేశాల్లో మహిళలకు సమస్యలు ఉంటే నేరుగా అధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు. బాల కార్మికులతో పనులు చేయించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సూపరింటెండెంట్ రవి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ జగదీష్ కుమార్, సిబిఓ జ్యోతి పాల్గొన్నారు.

## కుల గణన చరిత్రాత్మక నిర్ణయం



ప్రజాపక్షం/సూర్యాపేట: బిసిలకు ఇచ్చిన హామీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టడం చరిత్రాత్మకమైన నిర్ణయమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, సీనియర్ నాయకులు డాక్టర్ ఊర రాంమూర్తి యాదవ్లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ, ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం కుల గణన చేపట్టి బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, ఎండి షఫిఉల్లా, ఎడ్ల వీరమల్లు గంగాభవాని, జ్యోతి శ్రీవిద్యకరుణాకర్, మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, వల్దాస్ దేవేందర్ పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు యువతదే




ప్రజాపక్షం/ మిర్యాలగూడ: దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని సబ్ కలెక్టర్ అమిత్నారాయణ్ అన్నారు. బుధవారం స్థానిక మినా మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో ఓటరు అవగాహన సదస్సును నోడల్ అధికారి, మిర్యాలగూడ డిఎల్పీవో రాఘవరావు అధ్యక్షతన జరగగా సబ్ కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఓటును యువత సక్రమంగా వినియోగంచుకోని సుపరిపాలన అందచేసే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలన్నారు. తమ పరిసరాల్లో ఉన్న వ్యక్తులను కూడా చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం భారత ఎన్నికల సంఘం పౌరులకు కల్పించిన వివిధ రకాలైన యాప్లను వినియోగించుకోని ప్రజలకు అవగాహన కల్పించే బాద్యత యువతపై ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, ఎంఈవో బాలు, మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య, డీటీ కల్పన తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల సమస్యలు పరిష్కరిస్తా

కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** వనస్థలి పురం డివిజన్లోని కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మార్నింగ్ వాక్‌లో ఎఫ్‌సిఐ కాలనీలో పర్యటించి కాలనీవాసులతో మాట్లాడారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాంరెడ్డి, కాలనీ వాసులు రాజు యాదవ్, జిహెచ్‌ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# మహానగరి

## గ్రామాభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/యాచారం :** మండల పరిధిలోని మాల్ గ్రామ పంచాయతీకి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగా రెడ్డి నిధులతో ఎల్‌ఈడి లైట్లు పంపిణీ చేసినట్లు మాల్ గ్రామ మాజీసర్పంచ్ కవిత శేఖర్‌గౌడ్ అన్నారు. బుధవారం అయన మాట్లాడుతూ మాల్ గ్రామాభివృద్ధికి మల్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పద్మజా జాంగీర్, మాధవి గోపాల్ పాల్గొన్నారు.

## పకడ్బందీగా కుటుంబ సర్వే

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**ప్రజాపక్షం/నార్సింగి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. కుటుంబ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. బుధవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట కమ్యూనిటీ హాల్‌లో సమగ్ర సర్వేపై సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ కుటుంబ సర్వే నిర్వహించడానికి వచ్చే అధికారులకు ప్రజలు పూర్తిగా సహకరించి వారికి కావలసిన వివరాలను అందించాలని కోరారు. కార్యక్రమం లో నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, వైస్‌చైర్మన్ గోపాల విజయ్, కమిషనర్ టి.కృష్ణమోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు జి.శివారెడ్డి, జి.అమరేందర్‌రెడ్డి, దుర్గేష్ యాదవ్, పత్తి ప్రవీణ్, కె.లక్ష్మి ప్రవళిక కిరణ్, గోపాల సునీత, డిఇ నరేష్ కుమార్, మేనేజర్ యోగేష్ ,ఎఇ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తప్పల్లేకుండా కుటుంబ సర్వే

జడ్‌పి సిఇఒ కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/షాబాద్ :** ఇండ్ల గుర్తింపు గణన సర్వేను పక్డబందీగా నిర్వహించాలని జిల్లా పరిషత్ సిఈవో కృష్ణా రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో ప్రారంభించిన ఇండ్ల గుర్తింపు గణన సర్వేను మండల అభివృద్ధి అధికారిణి అపర్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్‌పి సిఈవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 8 వరకు మండలంలోని ప్రతి ఇంటిని గుర్తించి ఇంటి నెంబర్‌లు ఇవ్వాలని సూచించారు. కుల, అర్థిక రాజకీయ గణన సర్వేకు ప్రజలు పూర్తి స్థాయి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఇండ్ల గుర్తింపు కార్యక్రమం నిర్వహించాలన్నారు. 9వ తేది నుండి ఇంటింటా కుటుంబ సర్వే చేయాలని పేర్కొన్నారు. సర్వే అధికారులు నిర్లక్ష్యంగా తప్పులు రికార్డు చేయకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్, సర్వే అధికారులు ఉన్నారు.

## సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కులగణన సర్వేను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత అన్నారు. బుధవారం హస్తినాపురం డివిజన్‌లోని శ్రీరమణ కాలనీ, తుల్జాభవాని కాలనీలో ఇంటింటి సర్వేను ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎల్‌బి నగర్ డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ సేవా నాయక్ లు, స్థానిక కార్పొరేటర్ సుజాత నాయక్‌తో కలిసి సమగ్ర సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తుల్జాభవాని కాలనీ అధ్యక్షులు సపావత్ హరికిషన్, మల్లేష్ మమత తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేలో వివరాల నమోదు

జిహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి



**ప్రజాపక్షం/చంపాపేట:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని జిహెచ్‌ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ సేవ ఇస్లావత్, ఎఎంహెచ్ఓ నగేష్, డిఈ కార్తీక్, అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. లింగోజిగూడ డివిజన్ పరిధిలో ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజల వివరాలు నమోదు చేయించారు.

## కుల గణన సర్వే ప్రారంభం



**ప్రజాపక్షం/యాచారం :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కుల గణన సర్వేను ప్రారంభించి నట్లు ఎంపిడిఒ నరేంధర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎన్యూమరేటర్లు. ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది గ్రామాల్లో తిరిగి కుటుంబ జాబితా ప్రకియను ప్రారంభించామని అన్నారు. మూడు రోజుల పాటు కుటుంబ జాబితాల నమోదు కార్యక్రమం ఉంటుందని అన్నారు. అన్నిగ్రామాల్లో కుటుంబాల గుర్తింపు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కులగణన సర్వేలో ప్రతిఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిఒ శ్రీలత, అయా గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేపై ఎలాంటి అపోహలు వద్దు

రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు



**ప్రజాపక్షం/రంగారెడ్డి పతినిధి :** సమగ్ర సర్వేపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిలతో కలిసి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బలహీనవర్గాల వారికి మేలు జరిగేందుకు, ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, వివరాల సేకరణకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టిందని తెలిపారు. సర్వేతో కుటుంబ స్థితిగతుల వివరాలు సేకరించి అన్ని విధాల సహకారం అందించడం జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. జిల్లాలో జిహెచ్‌ఎంసి మినహా మున్సిపల్, గ్రామ పంచాయతీల పరిధిలో 5,344 మంది ఎన్యూమనేటర్లను నియమించడం జరిగిందని, ఒక్కో ఎన్యూమినేటర్‌కు 150 గృహాలను కేటాయించామన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈనెల 6,7,8, తేదీలలో మూడు రోజుల పాటు ఇంటి గుర్తింపు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని, గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి సహకరించాలని మంత్రి కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ రానున్న మూడు రోజులు ఇంటింటి గుర్తింపు కార్యక్రమం చేపడతామని, గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు అందించడం జరుగుతుందన్నారు. సర్వేలో భాగంగా ప్రజలు కచ్చితమైన సమాచారాన్ని తెలియజేయాలన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతికి వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం, వాటిని అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు అందరూ ఇంటింటి సర్వేలో పాల్గొనాలని సూచించారు. సర్వేలో భాగంగా ఫారం నింపే సమయంలో ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ వంటి పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నా రు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ ను అతికించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, సిపిఒ సౌమ్య, డిపిఒ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్కిల్ వర్సిటీతో మరిన్ని ఉపాధి అవకాశాలు

తపస్య కాలేజీ స్నాతకోత్సవంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి



**ప్రజాపక్షం /ఖైరతాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న స్కిల్ యూనివర్సిటీతో మరిన్ని ఉపాధి అవకాశాలు పెరుగనున్నాయని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అన్నారు. యువత తమలోని స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకున్నప్పుడే పోటీ ప్రపంచంలో రాణించగలరని సూచించారు. తపస్య కాలేజీ ఆఫ్ కామర్స్ మేనేజ్‌మెంట్ స్నాతకోత్సవం బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ఇందులో ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, ఒయు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కమతం శ్రీనివాస్, తపస్య విద్యాసంస్థల డైరెక్టర్ ఓగూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. మానవ విలువతో కూడిన విద్యను విద్యార్థులకు అందించేందుకు విద్యాసంస్థలు కృషి చేయాలని ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను డాక్టర్, ఇంజినీరింగ్ కోర్సుల్లో చేర్చేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని, కానీ కామర్స్ కోర్సుల్లో ప్లేస్‌మెంట్‌లు అధికంగా ఉంటాయనే విషయాన్ని గ్రహించాలని సూచించారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి నేటి యువత పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా పట్టభద్రులైన 800 మంది విద్యార్థులకు పట్టాలను బాలకిష్టారెడ్డి అందజేశారు. అతి తక్కువ కాలంలో తెలంగాణలో తపస్య కళాశాలలను ఏర్పాటు చేసి, ఎక్కువ మందిని గ్రాడ్యుయేట్ లను తీర్చిదిద్దిన ఘనత యాజమాన్యానికి దక్కుతుందని అభినందించారు.

## రిట్జ్ హోటల్, గాంధీ వైద్యకళాశాల స్థలాల అభివృద్ధికి బడ్జెట్

వివిఎస్ బోస్ డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్‌లోని రిట్జ్ హోటల్, గాంధీ వైద్య కళాశాలకు చెందిన స్థలాలను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నిధులను కేటాయించి, అధునాతనమైన హోటల్స్‌ను నిర్మించాలని తెలంగాణ టూరిజం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు వివిఎస్ బోస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిట్జ్ హోటల్స్‌కు ఆరు ఎకరాలు, గాంధీ వైద్య కళాశాలకు చెందిన ఆరు ఎకరాల స్థలం మొత్తం 12 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడారని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిట్జ్ స్థలాన్ని 1929లో అప్పటి ప్రభుత్వం ప్రైవేట్ యాజమాన్యానికి అద్దెకు ఇచ్చారని, గడువు ముగిసిన తర్వాత ఆ స్థలాన్ని 1997లో టూరిజం కార్పొరేషన్‌కు అప్పగించారని వివరించారు. టూరిజం కార్పొరేషన్‌కు ఆదాయం పెరిగితే, అక్కడ పనిచేస్తున్న కాంట్రాక్టు, ఇతర కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని, వారి జీవితాలు బాగుపడుతాయని వివిఎస్ బోస్ తెలిపారు.

## ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కిన కాంగ్రెస్ : సాయిబాబా



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి అబద్దాలు చెప్పడంలో కాంగ్రెస్ పార్టీ దేశానికే ఆదర్శం అని టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయిబాబా అన్నారు. దోమల్‌గూడ నగర పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పాలన దేశానికి ఆదర్శమని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రుణమాఫీ పేరుతో ప్రజలను మభ్యపెట్టి, దాదాపు 4 లక్షలపైగా రుణమాఫీకి అర్హులైన వారు ఉన్నప్పటికీ కేవలం 25 వేల నుండి 30 వేల మందికి రుణమాఫీ ఇచ్చారన్నారు. మహిళలకు రూ. 2500 నగదు ఎమైందన్నారు. బతుకమ్మ చీరలు ఎక్కడకు వెళ్లాయని, దసరా, దీపావళి కానుకలు ఏమయ్యాయని, నిరుద్యోగ భృతి ఎవరికి ఇచ్చారని సాయిబాబా ప్రశ్నించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్ గౌడ్, మేడిపల్లి శ్యామ్ సుందర్, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## 'మైక్రోవాస్కులర్ రీప్లాంటేషన్ శస్త్రచికిత్స'

తెలుగు రాష్ట్రాల్లో అపోలో వైద్యుల ఘనత

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అత్యంత క్లిష్టతరమైన 'మైక్రో వాస్కులర్ రీప్లాంటేషన్ శస్త్రచికిత్స'ను అపోలో ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో అపోలో హాస్పిటల్స్ కన్సల్టెంట్ హ్యాండ్, రిస్ట్, రీకన్‌స్ట్రక్టివ్ మైక్రో సర్జన్ డాక్టర్ జివిఎన్.బండారి మాట్లాడుతూ "మంచిర్యాలకు చెందిన 32 ఏండ్ల పవన్‌కుమార్ కుడి మోచేయి విరిగడంతో అక్టోబర్ 11న జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చేరారు. అతనికి రీప్లాంటేషన్‌కు 4 నుంచి 6 గంటల గోల్డెన్ అవర్ దాటింది. అయినా వైద్య బృందం చికిత్స అందించారు. సమావేశంలో అపోలో హాస్పిటల్స్ తెలంగాణ సిఇఒ తేజస్విరావు, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్‌బాబు, వైద్యులు పాల్గొన్నారు.



## విద్యార్థులు విజ్ఞానంవైపు మళ్లాలి



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** విద్యార్థులు వినోదంవైపు కాకుండా విజ్ఞానంవైపు అడుగులు వేయాలని ఒయు జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి సూచించారు. నారాయణగూడలోని జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం కింగ్‌కోఠిలోని షాలిమార్ ఫంక్షన్ హాల్‌లో జరిగాయి. ముఖ్యఅతిథిగాహాజరైన శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే క్రమశిక్షణ, సమయపాలన ముఖ్యమన్నారు. గత పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ ఓ.శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ జోసెఫిన్‌రెడ్డి, అధ్యాపకులు శశికిరణ్‌రెడ్డి, నీతారెడ్డి, మధుసూదన్, సంతోష్ రెడ్డి, మేఘ, శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## జీవాల రక్షణకు పశువైద్య శిబిరాలు



**ప్రజాపక్షం/యాచారం :** జీవాల రక్షణకు రైతులు పశువైద్యశిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ రేఖా అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని నజ్దిక్‌సింగారం గ్రామంలో పశువైద్యశభిరం ఎర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో 14 మంది రైతులకు చెందిన పశువులకు చికిత్సలు నిర్వహిం చినట్లు తెలిపారు. గ్రామాల్లో ఉన్న రైతులు పశువులకు ఎలాంటి రోగా లు రాకుండా, గాలికుంటు తదితర వ్యాధుల నివారణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పశువైద్యాధికారుల సూచనలు సలహాలు పాటించాల న్నారు. వైద్యశిభిరాలను పశు యజమానులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ శేఖర్, బుచ్చిరెడ్డి, వెంకటయ్య, వసంతా సిబ్బంది పాల్గొన్నారు.

## కోడింగ్ అకాడమీ ఘనత గత ప్రభుత్వానిదే

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**ప్రజాపక్షం/మొయినాబాద్:** దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో తొలి కోడింగ్ అకాడమీ ఏర్పాటు చేసిన ఘనత గత కెసిఆర్ ప్రభుత్వానిదేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని పెద్దమంగళారంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల ఆధ్వర్యంలో కొనసాగుతున్న గురుకుల కోడింగ్ పాఠశాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోంపల్లి అనంతరెడ్డితో కలిసి ప్రవీణ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత రెండు నెలల నుంచి కోడింగ్ ఎడ్యూకేషన్ తప్పా ఆరాథమిక్ ఎడ్యుకేషన్ చెప్పడానికి ఉపాధ్యాయులు లేరని, ఉపాధ్యాయులు లేక 10వ తరగతి విద్యార్థులు పలువురు వెళ్లిపోయారని, 3వ తరగతిలో ప్రవేశాలు తీసుకోకుండా నిలిపి వేశారని విద్యార్థులు తెలిపారు. గతంలో కోడింగ్ ఎడ్యులేషన్ అందించిన ఉపాధ్యాయులే తిరిగి మాకు రావాలన్నారు. గత ఏడాది విద్యార్థులకు బూట్లు కూడా ఇవ్వలేదన్నారు. టిఫిన్ కూడా 10 గంటలకు పెడుతున్నారని విదార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన ల్యాప్ టాప్‌లు తప్పా కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఇవ్వలేదని తెలిపారు. శంకర్‌పల్లి గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులను కోడింగ్ పాఠశాలలో కలిపి వారికి చెప్పే ఉపాధ్యాకులతోనే విద్యను బోధిస్తున్నారు తప్పా, కోడింగ్ పాఠశాలకు ఉపాధ్యాయులు లేరని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి పేద వాడికి నాణ్యమైన విద్య అందించాలని లక్ష్యంతో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థను బిఆర్ఎస్ బలోపేతం చేసిందని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కోడింగ్ అకాడమీని తొలగించడంతో పాటు గురుకుల విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ చేవెళ్ల నియోజకవర్గం నాయకులు దేశమొల్ల ఆంజనేయులు, జి.జయవంత్, దప్పు రాజు, పరమేష్, షాబాద్ ప్రవీణ్, సత్తిరెడ్డి, నర్సింహ్మారెడ్డి, సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

# కులగణనతో బిసిలకు రాజకీయ లబ్ధి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/కేశంపేట/షాద్‌నగర్/కొందుర్గు:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనతో బిసిలకు రాజకీయంగా లబ్ధి చేకూరుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండలం పోమాల్‌పల్లితో పాటు షాద్‌నగర్, కొందుర్గు మండలాల్లో బుధవారం కులగణన కార్యక్రమాలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న బిసిలకు న్యాయం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహిస్తోందని, బిసిల కులగణన ద్వారా వెనకబడిన కులాల వారికి రాజకీయంగా అవకాశాలు వస్తాయన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా చేపట్టిన కులగణన అనంతరం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పింస్తుందని తెలిపారు. కులగణనకు రాజకీయ పార్టీలకు అతీతంగా నాయకులు సహకరించాలన్నారు. బీబిసిలను రాజకీయ, ఆర్థిక రంగాల్లో ముందుకు నడిపించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని తెలిపారు. ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి కాంగ్రెస్ పార్టీ అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు. కులగణనలో అధికారులు ఎలాంటి తప్పిదాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాజారత్నం, ఎంపిడిఒ రవిచంద్రకుమార్‌రెడ్డి, తహసీల్దార్ ఆజం అలీ, మాజీ జడ్పిటిసి విశాల శ్రావణ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు శ్రావణ్‌రెడ్డి, ఆనంద్‌కుమార్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ రమేష్, రావుల పెంటయ్య, ప్రకాష్‌గౌడ్‌లతో పాటు పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/తుర్కయంజాల్ :** కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి కృషి చేస్తానని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్, 22వ వార్డు కౌన్సిలర్ కొశికే ఐలయ్య అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ సహకారంతో వివిధ కాలనీలలో మురుగు నీటి సమస్య పరిష్కారానికి సుమారు ఒక కోటి రూపాయలతో ఏర్పాటు చేస్తున్న మురుగు నీటి ట్రాంక్ పైప్ లైన్ పనులను బుధవారం ఐలయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోహన్ నాయక్, రాజు నాయక్, రాగ్యా నాయక్,వెంకటేష్ యాదవ్, వివిధ కాలనీ అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు



## అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

ప్రజాపక్షం/దుండిగల్ : నిజాంపేట్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ సాబేర్ అలి ఆయా విభాగాల అధికారులతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అదే విధంగా కార్పొరేషన్ ఆయా డివిజన్లలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణ పై అనుసరించే విధివిధానాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహానగరి

## సమగ్ర సర్వేకు సహకరించాలి

### కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

ప్రజాపక్షం/మల్కాజిగిరి : సమగ్ర సర్వే కార్యక్రమానికి ప్రజలు తమ ఇళ్లకు వచ్చే సిబ్బందికి సహకరించాలని వినాయకనగర్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కోరారు. వినాయకనగర్‌లో బుధవారం అధికారులతో కల్సి సమగ్ర సర్వేను ప్రారంభించారు.తొలి రోజు సిబ్బంది ఇంటింటికి వెళ్లి స్టిక్కరింగ్ చేసారు. సర్వే ఇన్‌చార్జి సత్యలక్ష్మి, ప్రాజెక్టు అధికారి మల్లికార్జున్, కమ్యూనిటీ ఆర్గనైజర్ రాములు, సూపర్‌వైజర్ సాగర్, అంగన్వాడి సిబ్బంది శ్రీదేవి, శోభ, ఎస్‌ఎహెచ్‌జి లీడర్స్, బిజెపి శ్రేణులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రుద్ర అశోక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్ : ఇటీవల అనారోగ్యంతో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్ ను బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ దేవమ్మబస్తీలో గల ఆయన నివాసంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే రుద్ర అశోక్ త్వరగా కోలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కోట్‌పల్లి అభివృద్ధికి కృషి చేయండి

ప్రజాపక్షం/కోట్‌పల్లి:కోట్‌పల్లి అభివృద్ధికి కృషి చేయాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిని కోట్‌పల్లి నాయకులు బుధవారం హైద్రబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి చర్చించారు.ఈ సందర్భంగా కోట్‌పల్లి నాయకులు మాట్లాడుతూ... 20 గ్రామాలకు కేంద్రంగా ఉన్న కోట్‌పల్లి మండల కేంద్రం అభివృద్ధిలో వెనుకబడిందని, కోట్‌పల్లి అభివృద్ధికి కృషి చేసేందుకు నిధులను కేటాయించాలని ఆయన దృష్టికి తీసుకెల్లినారు. దాంతో పాటుగా మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ, ఓసీ సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ... తప్పకుండా నిధులను కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, మాజీ సర్పంచులు నక్కల విజయలక్ష్మి, శివానందం, ఉపసర్పంచ్ రియాజ్, కోట్‌పల్లి మాజీ మత్స్యశాఖ అధ్యక్షులు నక్కల బందెయ్య, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

## అభివృద్ధి పనులు సక్రమంగా చేయాలి : కార్పొరేటర్ శ్రవణ్

ప్రజాపక్షం/మల్కాజిగిరి : బాక్స్ డ్రైన్ పనులు పూర్తయినంత వరకు రహదారిని పునరుద్ధరించలేదంటూ అధికారులను, కంట్రాక్టర్‌పై మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. వెంటనే రోడ్డును జెసిబితో చదును చేసి రోడ్డు వేయాలన్నారు. మల్కాజిగిరి డివిజన్‌లోని విష్ణుపురి బజరంగ్ స్టోర్ నుండి వందేమాతరం గ్రంథాలయం మీదుగా రాజీవ్‌గాంధీ నగర్ వరకు రూ.2 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న బాక్స్ డ్రైన్ పనులను జిహెచ్‌ఎంసి ఏఈ నవీన్, విద్యుత్ శాఖ ఏఈ వెంకటేష్, హార్టికల్చర్ సూపర్‌వైజర్లు రాజు, వెంకటేష్, రమేష్, ఎస్ఎఫ్ఎ గిరి, ప్రదీప్, మహేందర్, చారి, రవి, నాని, సంతోష్, గిరి, యూసూఫ్‌లతో కల్సి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనదారులు, పాదచారుల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా ఎప్పటికప్పుడు బాక్స్ డ్రైన్ పనులు పూర్తి అయినంత వరకు రహదారి పనులను పునరుద్ధరిస్తూ ఉండాలని సూచించారు. గ్రీన్ వేస్ట్ ఎత్తాలని, చెత్త కొమ్మల్ని ట్రిమ్ చేయాలన్నారు. రోడ్డు ప్యాచ్ పనులు, వీధి దీపాల పనులను యుద్ధ ప్రాతిపదికన చెయ్యాలన్నారు.



## రైతులకు అందుబాటులో ఎరువుల దుకాణం

ప్రజాపక్షం/శామీర్‌పేట : రైతులకు అందుబాటులో ఎరువుల దుకాణం ఏర్పాటు చేస్తున్నామని టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజి ఎంఎల్‌ఎ మలిపెద్ది సుదీర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం శామీర్‌పేట మండలం అలియాబాద్‌లో ఫర్టిలైజర్ షాపును ప్రారంబించారు. ఈ సందర్బంగా రైతులకు తక్కువ ధరలకు ఎరువులు వచ్చే విదంగా ఎరువులను విక్రయించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్, మాజి సర్పంచ్‌లు కమతం కృష్ణారెడ్డి, సోసైటి డైరక్టర్‌లు, నాయకులు పాల్గొన్నారు.





## ఆర్‌సిసి పైపులైన్ పనులు ప్రారంభం

ప్రజాపక్షం/ మల్కాజిగిరి : గౌతం నగర్ డివిజన్‌లోని న్యూ మిర్జాలగూడ జాతీయ సేవా సంఘం నుండి చిన్మయి మార్ట్ వరకు కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన ఆర్‌సిసి పైపు లైన్ పనులను బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌లు ప్రారంభించారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తేవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి డిఈ లౌక్య, ఏఈ దివ్య జ్యోతి, వర్క్ ఇనస్పెక్టర్ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేటర్లకు అవసరమైతే అదనపు సిబ్బంది

### నోడల్ అధికారులకు కలెక్టర్ గౌతమ్ ఆదేశాలు





ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతనిధి : సర్వే నిర్వహించే ఎన్యుమరేటర్లకు అవసరమైతే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని నోడల్ అధికారులకు జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు కొనసాగించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నోడల్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ సక్రమంగా పూర్తి వివరాలు సేకరించటంలో ఎదురయ్యే సమస్యలను అధ్యయనం చేస్తుండాలన్నారు. బుధవారం జిల్లాలో సర్వే ప్రారంభమైన నేపథ్యంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధకారి వినోద్ కుమార్, కీసర ఎంపిడిఓ గీన్యా నాయక్, నోడల్ అధికారి సుకీర్తి, తహసీల్దార్లు అశోక్‌కుమార్, యాదగిరి రెడ్డి, తూకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాలలతో కల్సి కీసర మండలంలోని రాంపల్లి దాయార, గోధుమకుంట, శామీర్‌పేట మండలంలోని అంతాయిపల్లి ప్రాంతాల్లో సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతం సర్వే పూర్తయ్యే నాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని సూచించారు. జిల్లాలో నివాస గృహాలుండి మరో ప్రాంతంలో జీవనాలు గడిపే కుటుంబాలకు సంబంధించిన వివరాలు ఏదో ఒక చోట మాత్రమే నమోదయ్యేలా ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సర్వే చేస్తున్న సమయంలో ఎన్యుమరేటర్లకు అవసరమైన ప్రొఫార్మాలు, ఫైళ్లు తీసుకొని వెళ్లటం, వాటిని భద్రపరచేందుకు బ్యాగులు, ఫోల్డర్లు అందించాలన్నారు. సర్వేలో కుటుంబ సంబంధిత వివరాలు సేకరించే సమయంలో వారి ఆధార్, ఓటర్ తదితర ప్రభుత్వం జారీ చేసిన కార్డులను చూడాలన్నారు. సర్వే ప్రారంభ సందర్భంగా కలెక్టర్ స్వయంగా ఎన్యుమరేటర్లతో వెళ్లిన ఇంటికి స్టిక్కర్‌ను అతికించారు.

**ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే**

వివిధ ప్రాంతాల్లో ఆయా నియోజకవర్గ శాసనసభ్యులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎక్కడికక్కడ సర్వే కార్యక్రమాన్ని ఎన్యుమరేటర్లతో కల్సి ప్రారంభించారు. సర్వేలో భాగంగా సిబ్బంది వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్లి సామాజిక, ఆర్థిక వివరాలను సేకరిస్తున్నారు. ఆ కుటుంబాలకు ఉన్న ఆస్తులు , అప్పులు, ఆదాయం, ఇంట్లో ఎంత మంది ఉంటున్నారు, వారిలో ఎవరైనా విదేశాల్లో, కానీ ఇతర రాష్ట్రాల్లో కానీ ఉద్యోగాలు, విద్య నిమిత్తం, వారి వృత్తులు, ఉంటున్నారా అన్న కుటుంబాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని నిర్దేశించిన 75 ప్రశ్నలతో రూపొందించిన ప్రొఫార్మాల ద్వారా ఎన్యుమరేటర్లు సేకరించనున్నారు. ఇతర దేశాల్లో కుటుంబంలోని వారు ఎవరైనా ఉద్యోగాల కోసం వెళ్లిన పక్షంలో ఆయా దేశాలకు సంబంధించి ఏర్పాటు చేసుకొన్న ప్రత్యేక కోడ్‌ను నమోదు చేయనున్నారు.

## ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే

ప్రజాపక్షం/పరిగి:జిల్లాలో ఇంటింటి సమగ్ర సర్వేకు అధికారులకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు. బుధవారం ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాఇ, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిగి మున్సిపాలిటీ పిలోని వార్డ్ నెంబర్ 5, సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీలో సమగ్ర కుటుంబ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎ ఒక్క ఇంటిని కూడ వదలకుండా ప్రతి ఇంటిని సర్వే చేయాలనీ అన్నారు. ప్రతి ఒక ఇంటిలో ఎంత మంది కుటుంబ సభ్యులు, ఎన్ని కుటుంబాలు ఉన్నాయని, ఇంటి నెంబర్ లేని కుటుంబాలు ఉన్నాయని, ఇంటి నెంబర్ లేని ఇండ్లు ఉన్నాయా, ఏమైనా సమస్యలున్నాయా వివరాలు అడిగి తెలుసు కున్నారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇవ్వాలని అన్నారు. ఈ రోజు నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదార్ పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని అన్నారు. సర్వే ఫారంలో ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారి సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, తహసిల్దార్ ఆనంద రావు, ఎన్యుమరేటర్ల తదితరులు ఉన్నారు.



**అధికారులకు ప్రజలు సహకరించాలి**

వికారాబాద్ మున్సిపలిటీ పరిధిలో ని వార్డు నెంబర్ 26లో ఇస్కాన్ బాద్ ,వికారాబాద్ మండల పరిదిలోని గొట్టిముక్కల గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ రోజు నుండి 8వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రుపోందించడం జరుగుతుందని అనంతరం ప్రభుత్వం రూపోందించిన సుమారు 75 కాలంలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అమ్మద్ ,ఎంపిడిఓ విజయ్ కుమార్ తహసీల్దార్ లక్ష్మి నారయణ .పంచాయది కార్యదర్శి మధుకర్‌రెడ్డి , తదితరులు పాల్గోన్నారు.

**కొడంగల్‌లో :** ఇండ్ల తనిఖీల అనంతరం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో ఐకెపి మహిళ సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతుల నుంచి సేకరిస్తున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలిస్తు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాక్ షీట్స్ వచ్చాయా..?ధాన్యం కొనుగోలు కేంద్రానికి సంబందించిన వివరాలను ఓపిఎంఎస్‌తో పాటు లోకల్ యాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. వీరితో పాటు డిఆర్‌డిఎస్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషినర్ బలరాంనాయక్, తహశీల్దార్ విజయ్‌కుమార్‌లతో మున్సిపల్ కార్యాలయ సీనియర్ అసిస్టేంట్ ఆంజనేయులు, ఎన్యూమరేటర్‌లు పాల్గోన్నారు.

## మళ్లీ తెరపైకి డిజిటల్ క్లాస్‌లు

### ఇంకా ప్రారంభం కాని ప్రక్రియ

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి: వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 2015–16లో విద్యాసంవత్సరంలో ఉన్నత పాఠశాలలకు అప్పటి ప్రభుత్వం డిజిటల్ పరికరాలను భోదనకోసం ఒక్కో పాఠశాలకు లక్షల రూపాయలు ఖర్చు చేశారు. విద్యా సంవత్సరం ముగిసేలోపు పరికరాలు పాడయ్యాయి. పాఠశాల విద్యాలోనూ సాంకేతికతను అందిపుచ్చుకోవాలనే అక్ష్యంతో ప్రారంభించిన డిజిటల్ తరగతులు మూణ్ణాళ్ల ముచ్చటగా మారాయి. ఉన్నత అధికారులు పర్యవేక్షణలేక, గాలికి వదిలేయడంలో డిజిటల్ పుస్తకాన్ని అప్పడే మూసేశారు. నాలుగేళ్ల క్రితం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకూ ప్రభుత్వం కంప్యూటర్ పరికరాలు సరఫరా చేసంది. తర్వాత ఏడాది కే జిల్లా మొత్తం 2018 19 విద్యాసంవత్సరంలో అన్ని ఉన్నత పాఠశాలలకు డిజిటల్ పరికరాలు సరఫరా చేశారు. తరగతులను సైతం ప్రారంభించారు. డిజిటల్ తరగతులను సైతం రాష్ట స్థాయి రిసార్స్ పర్సన్లు తయారు చేసి బోధించినవి కావడంతో పాటు అసక్తి కరమైన బోమ్మల అధారంగా భోదన జరగనుండటం విద్యార్థులు సులువుగా నేర్చుకునేందుకు వీలు పడేలా రూపొందించారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో పాఠశాలలకు వచ్చిన ప్రోజెక్టర్లు, స్క్రీన్‌లు నిరుపయోగంగా మారాయి.

మౌలిక సదుపాయాల పేరుతో నానా యాగి చేసే ఉపాధ్యాయులు విలువైన పరికరాలను కాపాడుకోలేకపోయారని పలువులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇచ్చిన కంప్యూటర్ల సామార్థ్యం తక్కువగా ఉండటం, డిజిటల్ తరగతుల కోసం ఇచ్చిన మోడం సామర్థ్య ఎక్కువగా ఉండటంతో భోదన సాధ్యం కాలేదు. దీంతో పరికరాలు మళ్లీ మూలకు చేరాయి. తాజాగా కేంద్ర ,రాష్ట ప్రభుత్వాల అధ్వర్యంలో బడులను డిజిటలైజేషన్ చేయాలని నిర్ణయించారు. జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలకు ఇప్పటికే డిజిటల్ పరికరాలు సరఫరా చేసినందున వాటినే వినియోగిస్తారా లేక మూలకు పడేస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

## కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోండి

### పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి

ప్రజాపక్షం / కొడంగల్ : వరి కొనుగోలు కేంద్రాలను రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ గురునాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం కొడంగల్ మార్కెట్ యార్డులో, హస్నాబాద్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘం ఆద్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారు.

ఈ సందర్బం గా మార్కెట్ కమిటి చైర్మెన్ అంబయ్యగౌడ్, పిఎసిఎస్ చైర్మెన్ కట్కం శివకుమార్‌గుప్తల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతే రాజు అనే సంకల్పంతో ముందుకు సాగుతుందని అన్నారు. అందుకు ఈ ఏడాది నుంచే వడ్లకు 500 బోనస్‌తో కొనుగోలు కేంద్రాలను ప్రారంబించడం జరిగిందన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ చరిత్రలోనే ఎక్కడ లేని విధంగా ఏకకాలంలో 2 లక్షల రుణమాఫి చేయడం జరిగిందని అతి త్వరలోనే రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఒక్క రైతు అన్ని విధాలుగా లబ్ది పోందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.



కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ గోల్ల ఎల్లమ్మ, తహశీల్దార్ విజయ్‌కుమార్, అగ్రికల్చర్ ఏవో లావణ్య, మున్సిపల్ కౌన్సిలర్ బిఎం రమేష్‌లతో పాటు తదితరులున్నారు.

## ‘ఫేక్‌కాల్స్’కు జంకొద్దు

### * సైబర్ మోసానికి గురైతే 1930కి కాల్ చేయండి

### సైబర్ క్రైమ్ డిఎస్‌పి ప్రశాంత్ రెడ్డి




ప్రజాపక్షం/పరిగి: మీ కుమారుడు, కూతురు మా కస్టడీలో ఉన్నారని స్పెషల్ ఆఫీసర్ల పేరుతో వస్తున్న కాల్స్‌కు భయపడరాదని వికారాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ ప్రశాంత్ రెడ్డి, ఎస్సై సంతోష్ కుమార్‌లు అన్నారు. గురువారం పరిగి పట్టణంలోని ఎస్వీ గార్డెన్‌లో సైబర్ క్రైమ్ పై అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరెస్టు చేశాం వారికి విడుదల చేయాలంటే డబ్బులు ఇవ్వాలని ఈ మ్య సీబీఐ, ముంబై పోలీస్, కస్టమ్ ఈడీ అని కాల్స్ ఎక్కువగా వస్తున్నాయన్నారు. పోలీసులు కాని, ఇతర దర్యాప్తు సంస్థలు డబ్బు అడగరనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.అదేవింగా ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో మనం డబ్బులు చెల్లించడమే తప్ప విత్ డ్రా చేసుకునేందుకు అవకాశం ఉండదన్నారు. కాబట్టి అఇక లాబాల కోసం ఎవరూ ఆశ పడకుండా, ఆన్‌లైన్ వ్యాపారాలు, ఇన్వెస్ట్‌మెంట్ల జోలి కి వెళ్లకూడదన్నారు. సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మోసపోయామని తెలిసిన వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు ఏయాలని లేదా www.cybercrime.gov.in లో రిపోర్ట్ చేయాలన్నారు.

**సైబర్ క్రైమ్‌లో డబ్బులు పొగొట్టుకుంటే :** సైబర్ నేరాగాళ్ల ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకున్న బాధితులు ఆడబ్బును తిరిగి పొందాలంటే సైబర్‌క్రైమ్‌పై గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేయాలని సూచ్చిరు. డబ్బు పోగొట్టుకున్న తర్వాత మొటి గంటను ''గోల్డెన్ అవర్'' గా పేర్కొంటారని తెలిపారు. బాధితులు గంటలోపు 1930కి కాల్ చేయడం ద్వారా లేదా cybercrime.gov.inలో ఫిర్యాదు చేస్తే నిందితుల బ్యాంక్ ఖాతాలు లేదా డిజిటల్ వాలెట్లలో మోసం మొత్తాన్ని స్తంభింపజేసే అవకాశాలను గణనీయంగా ఉంటాయన్నారు. తక్షణమే ఫిర్యాదు చేయడం ద్వారా బాధితులకు రీఫండ్‌ను సులభతరం అవుతుందన్నారు.



## సిఎం సహాయనిధికి టిఎస్ క్యాబ్ రూ.1.51లక్షలు

### మంత్రి తుమ్మలతో సిఎంను కలసిన ఎంఎల్‌ఎ

ప్రజాపక్షం/తాండూరు:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి టిఎస్ క్యాబ్ రాష్ట్ర పాలవర్గ ఆధ్వర్యాన రూ.1.51.01.116ల విలువ చేసే చెక్‌ను అందజేశారు. బుదవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, తాండూరు ఎంఎల్‌ఎ బుయ్యని మనోహర్‌రెడ్డితో టిఎస్ క్యాబ్ చైర్మన్ ఎం.రవిందర్‌రావుతో పాటు డిసిసిబి చైర్మన్‌లు, మార్వాద పూర్వకంగా కలసి సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. ఈ సందర్బంగా సీఎం సహాయ నిధికి రాష్ట్ర సహాకార అపెక్స్ బ్యాంక్ (టిఎస్ క్యాబ్) చైర్మన్ ఎం రవిందర్‌రావు, వైస్ చైర్మన్ కె సత్తయ్యలు, టిఎస్ క్యాబ్ పాలవర్గం సభ్యులులతో కలసి నరూ.1.51.01.116ల చెక్కను అందజేశారు. సీఎం కలసిన వారిలో పలువురు డిసిసిబి చైర్మన్‌లు ఉన్నారు.

## కులగణనతో అన్ని వర్గాలకూ సముచిత న్యాయం

### ఎంఎసి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహ్మాయాదవ్

ప్రజాపక్షం/శామీర్‌పేట :కుల గణనతో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేకురుతుందని మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహాయాదవ్, టిపిసిసి ఉపాద్యక్షుడు తోటకర వజ్రేష్‌యాదవ్, ఉద్దెమర్రి మాజి సర్పంచ్ దోసకాయల వెంకటేష్‌లు అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మండలం కేశవరం, తూంకుంట మున్సిపాలిటిలోని దేవరయాంజాల్‌లో కులగణన సర్వే ప్రారంబోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా కామారెడ్డిలో ప్రజలకిచ్చిన డిక్లరేషన్‌లో బాగంగా ప్రభుత్వం సర్వే చేపడుతుందన్నారు. ఇంటింటికి తిరిగి సమగ్ర కుటుంబ సర్వే స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, మాజి ఎంపిటిసి జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర సర్వే సకాలంలో పూర్తి : ఎమ్మెల్యే

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి : ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర సర్వే నిర్వహించటంలో సిబ్బంది సకాలంలో సక్రమంగా పూర్తి చేయాలని, వీరికి ప్రజలు అన్ని విధాల సహకరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రశ్నావళిని కాప్రా సర్కిల్ డిప్యూటి కమిషనర్ జగన్‌తో కల్సి సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రశ్నావళి పత్రాలను ఎన్యూమరేటర్లకు ఆయన అందచేసారు.

## యుఎస్‌ఎఫ్‌ఐ కొడంగల్ శాఖ నూతన కమిటీ ఎన్నిక




ప్రజాపక్షం /కొడంగల్ : యుఎస్‌ఎఫ్‌ఐ కొడంగల్ శాఖ నూతన కమిటిని ఎకగ్రీవంగా ఎన్నుకున్నా రు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యుఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు దీపక్‌రెడ్డి సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యారంగ సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్న యుఎస్‌ఎఫ్‌ఐ కి ప్రతి విద్యార్థి అండగా ఉండి సమస్యలను పరిష్కారించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటి అధ్యక్షుడిగా నందు, ఉపాధ్యాక్షుడిగా నాగేష్, కార్యదర్శిగా రామకృష్ణ, మహేష్, వెంకటేష్, శివనంద, మహిళ అధ్యక్షురాలిగా వైష్ణవిగౌడ్, ఉపాధ్యాక్షురాలుగా సౌమ్య, స్వాతి, స్వప్న, అమూల్య, పల్లవి, అక్షిత, శకుంతల పూజ లక్ష్మి ప్రియాంక వినుస్యలను ఎన్నుకోవడం జరిగింద న్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఒసి అందజేసిన ఎంఎల్‌ఎ



ప్రజాపక్షం/తాండూరు:ఆనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబానికి ఎంఎల్‌ఎ మనోహర్‌రెడ్డి రూ.2.50వేల ఎల్‌ఒసి అందజేశారు. యాలాల మండల పరిధి కమాల్‌పూర్ గ్రామానికి చెందిన ఎం హన్మంతు కూతురు సాక్షి గత కొంత కాలంగా ఆనారోగ్యానికి గురి కావడంతో హైదారాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక సహాయం కోసం ఎంఎల్‌ఎ మనోహర్‌రెడ్డి కలవడంతో ఇందుకుకు స్పందించిన ఎంఎల్‌ఎ సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.2.50వేల ఎల్‌ఒసిని బాధిత కుటుంబానికి అందజేశారు.

## విద్యావలంటీర్లను యథావిధిగా కొనసాగించాలి



ప్రజాపక్షం/శామీర్‌పేట : విద్యావాలంటీర్లను యధావిధిగా కొనసాగించాలని మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడ మాజి సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్‌రెడ్డి అదనపు కలెక్టర్ రాధికగుప్తకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా జగ్గంగూడ గ్రామంలోని పాఠశాలను ఓ కంపెని దత్తత తీసుకుని శాశ్వతంగా విద్యావాలంటీర్లను నియిమించిందన్నారు. ప్రస్తుతం జగ్గన్‌గూడ హరిజన వాడలోని ఎస్‌జిటి టీచర్‌ను డిప్యూటేషన్‌పై నాగోల్‌కు పంపించారని, జగ్గంగూడ ఎంపిపిఎస్ పాఠశాల నుంచి ఒక విద్యావాలంటీర్‌ను ఈ పాఠశాలలో పనిచేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. లేకుంటే ఇద్దరు వాలంటీర్లు పాఠశాలకు రావద్దని హెచ్‌ఎంకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఇట్టి విషయమై జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తను కలిసి తమ సమస్యను విన్నవించామని త్వరలోనే విద్యావాలంటీర్లు కొనసాగే విదంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, సురేష్, మహేష్, చంద్రశేఖర్, రమేష్, దామోదర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

క్రీడ

# టాప్ 20 నుంచి విరాట్ ఔట్

## 10 ఏళ్ల తర్వాత టెస్ట్ ర్యాకింగ్స్‌లో తొలిసారి ఇలా!

తాజాగా విడుదలైన ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్10లోకి దూసుకొచ్చాడు టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్. ఈ ర్యాంకింగ్స్‌లో అతడు ఐదు స్థానాలు ఎగబాకి ఆరో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. అయితే విరాట్ కోహ్లీ మాత్రం ఎనిమిది స్థానాలు దిగజారి టాప్20 ర్యాంకింగ్స్ నుంచి నిష్క్రమించాడు. ఈ ర్యాంకింగ్స్‌లో అతడు ప్రస్తుతం 22వ స్థానానికి పరిమితమయ్యాడు. మరోవైపు 2014 డిసెంబరు తర్వాత విరాట్ ఇలా టాప్20 నుంచి కిందికి దిగజారిపోవడం ఇదే తొలిసారి. ఇక టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా రెండు స్థానాలు దిగజారి 26వ స్థానానికి చేరుకున్నాడు. యశస్వి జైస్వాల్ మాత్రం ఒక స్థానం కోల్పోయి నాలుగో పొజిషన్‌లో ఉన్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన పోరులో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 90 పరుగులు స్కోర్ చేసిన యంగ్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్, ఈ ర్యాంకింగ్స్‌లో నాలుగు స్థానాలను మెరుగుపరుచుకుని 16వ పొజిషన్‌కు చేరుకున్నాడు. మూడో టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో 82 పరుగులు స్కోర్ చేసిన న్యూజిలాండ్ ప్లేయర్ డారిల్ మిచెల్ తాజా ర్యాంకింగ్స్‌లో ఎనిమిది స్థానాలు ఎగబాకి ఏడో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఇంగ్లాండ ప్లేయర్స్



జో రూట్, హ్యారీ బ్రూక్, అలాగే న్యూజిలాండ ప్లేయర్ కేన్ విలియమ్సన్ టాప్ 3 పొజిషన్స్‌ను కైవసం చేసుకున్నారు. ఇదిలా ఉండగా, బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో మన ప్లేయర్లు టాప్ 10 పొజిషన్స్‌లో ఉన్నా కూడా కొందరూ మాత్రం తమ మునుపటి స్థానం నుంచి కిందకు పడిపోయారు. రవిచంద్రన్ అశ్విన్ ఒక స్థానం దిగజారి ఐదో స్థానానికి పడిపోగా, రవీంద్ర జడేజా రెండు స్థానాలు మెరుగుపరుచుకుని ఆరో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఇక జస్‌ప్రీత్ బుమ్రా మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. అయితే వాషింగ్టన్ సుందర్ మాత్రం ఏడు స్థానాలు మెరుగుపరుచుకుని 46వ స్థానానికి చేరుకున్నాడు. ఇక ఈ లిస్ట్‌లో కగిసో రబాడ, జోష్ హేజిల్‌వుడ వరుసగా మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. న్యూజిలాండ స్పిన్నర్ అజాజ్ పటేల్ 12 స్థానాలు మెరుగుపరుచుకుని 22వ స్థానానికి చేరుకున్నాడు. మరోవైపు ఆల్‌రౌండర్ల జాబితాలో మాత్రం ఈ సారి అంతగా మార్పులు జరగలేదు. ఈ కేటగిలో స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా టాప్‌లో కంటిన్యూ అవుతున్నాడు.



# 24,25 తేదీల్లో ఐపిఎల్ మెగా వేలం

## వేలానికి అందుబాటులో 1574 మంది ప్లేయర్లు

ఐపిఎల్ 2025 మెగా వేలానికి ముహూర్తం ఖరారైంది. మెగా వేలాన్ని ఈనెల 24, 25 తేదీల్లో నిర్వహించనున్నట్లు బిసిసిఐ అధికారికంగా ప్రకటించింది. రెండు రోజులు సాగనున్న ఈ వేలానికి జెడ్డా (సౌదీ అరేబియా) వేదిక కానుంది. ఈ వేలానికి ఆటగాళ్ల నమోదు గడువు ఈనెల 4తో ముగిసింది. 1574 మంది ప్లేయర్లు మెగా వేలానికి అందుబాటులో ఉండనున్నారు. ఇందులో 1165 భారత ఆటగాళ్లు కాగా, 409 మంది ఫారిన్ ప్లేయర్లు ఉన్నారు. ఫారిన్ ప్లేయర్లలో అత్యధికంగా సౌతాఫ్రికా నుంచి 91మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తర్వాత ఆస్ట్రేలియా నుంచి 76 మంది, ఇంగ్లాండ్ నుంచి 52 మంది, న్యూజిలాండ్ నుంచి 39 మంది క్రికెటర్లు వేలంలో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. వేలంలో 10 ఫ్రాంచైజీలు కలిపి మొత్తం 204 మంది క్రికెటర్లను కొనుగోలు చేయడానికి వీలుంది. రిటెన్షన్స్ తర్వాత అన్ని ఫ్రాంచైజీల వద్ద మొత్తం రూ.641.5 కోట్ల డబ్బు ఉంది. ఒక్కో ఫ్రాంచైజీ గరిష్టంగా 25 మంది (రిటైన్ చేసుకున్న ప్లేయర్లతో కలిపి) ఆటగాళ్లను తీసుకోవచ్చు. వేలం కోసం నమోదు చేసుకున్న ఆటగాళ్లలో 320 మంది అంతర్జాతీయ క్రికెట్ ఆడిన ఆటగాళ్లు, 1224 మంది అరంగేట్రం చేయని వాళ్లు ఉన్నారు. క్యాప్డ్ ఆటగాళ్లలో 48 మంది, అన్‌క్యాప్డ్ ఆటగాళ్లలో 965 మంది భారతీయులు. పది ఫ్రాంచైజీలు మొత్తం 46 మంది ఆటగాళ్లను అట్టిపెట్టుకున్నాయి. జట్లను నిర్మించుకోవడానికి ప్రతి ఫ్రాంచైజీకి రూ.120 కోట్లు కేటాయించారు. రిటెన్షన్ ప్రక్రియ పూర్తయ్యాక పంజాబ్ కింగ్స్ వద్ద అత్యధికంగా రూ.110.5 కోట్లు ఉన్నాయి. ఆ జట్టు కేవలం ఇద్దరు ఆటగాళ్లనే అట్టిపెట్టుకుంది. అతి తక్కువగా రాజస్థాన్ రాయల్స్ వద్ద రూ.41 కోట్లు ఉన్నాయి.

### వివరాలివే

క్యాప్డ్ ఇండియన్స్ -- 48 ప్లేయర్స్
క్యాప్డ్ ఇంటర్నేషనల్స్ - - 272 ప్లేయర్స్
అన్‌క్యాప్డ్ ఇండియన్స్ - - 965 ప్లేయర్స్
అన్‌క్యాప్డ్ ఇంటర్నేషనల్స్ -- 104 ప్లేయర్స్
గత ఐపిఎల్ సీజన్లలో ఆడిన
అన్‌క్యాప్డ్ ఇండియన్స్ -- 152 ప్లేయర్స్

రీల్



# 'భైరవం'లో నారా రోహిత్

టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న మల్టీస్టారర్ చిత్రాల్లో 'భైరవం' ఇప్పటికే ప్రేక్షకుల దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమాను దర్శకుడు విజయ్ కనకమేడల డైరెక్ట్ చేస్తుండటంతో ప్రేక్షకుల్లో ఈ సినిమాపై మంచి పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అవుతున్నాయి. ఇక ఈ సినిమా నుండి రీసెంట్‌గా హీరో బెల్లంకొండ శ్రీనివాస్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌కి అదిరిపోయే రెస్పాన్స్ దక్కింది. అంతేగాక, టైటిల్ విషయంలోనూ ప్రేక్షకులు ఆసక్తిగా ఉన్నారు. ఇక ఈ సినిమా నుండి తాజాగా మరో హీరో నారా రోహిత్‌కి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమాలో నారా రోహిత్ 'వరదా' అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నాడు. పూర్తి యాక్షన్ మోడ్‌లో ఉన్న నారా రోహిత్ ఈ సినిమాలో సరికొత్త లుక్‌తో కనిపిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో మరో నటుడు మంచు మనోజ్ కూడా నటిస్తున్నాడు. త్వరలోనే ఆయన పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ని కూడా మేకర్స్ రిలీజ్ చేయనున్నారు. ఈ సినిమాను శ్రీ సత్యసాయి ఆరట్స్ బ్యానర్‌పై కె.కె.రాధామోహన్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. శ్రీచరణ్ పాకాల ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు.

# కూలీలో అమీర్ పాత్రపై లోకేష్ సమాధానం



సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా నటించిన రీసెంట్ సినిమా వేట్టయన్ రీసెంట్ గానే రిలీజ్ అయ్యి ఇపుడు ఓటిటి రిలీజ్ కి కూడా సిద్ధం అయ్యిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా కాకుండా భారీ అంచనాలు ఉన్న మరో సినిమా మాత్రం దర్శకుడు లోకేష్ కనగరాజ్ తో చేస్తున్న సాలిడ్ యాక్షన్ ప్యాకేడ చిత్రం కూలీ అని చెప్పొచ్చు. మరి ఈ సినిమా షూటింగ్ శరవేగంగా పూర్తి చేస్తుండగా ఈ సినిమాలో తలైవర్ సహా ఇంకా చాలామంది అగ్ర తారాగణం ఇండియా వైడ గా ఉన్నారు. మన తెలుగు నుంచి కూడా కింగ్ నాగార్జున సాలిడ రోల్ చేస్తున్నారు. అయితే వీరితో పాటుగా గత కొన్నాళ్ల నుంచి బాలీవుడ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమీర్ ఖాన్ కూడా ఉన్నారని పలు రూమర్స్ ఉన్న సంగతి తెలిసిందే. మరి ఈ రూమర్స్ పై లోకేష్ ఇచ్చిన ఆన్సర్ ఇపుడు ఇపుడు వైరల్ గా మారింది. ఆమీర్ లేదా ఇతర స్టార్స్ ఉన్నారో లేదో అనేది నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటన ఇచ్చినపుడే తెలుస్తుంది. నేను చెప్పడానికి ఏమి లేదు అంటూ తెలిపాడు. కాకపోతే సినిమా పక్క రాష్ట్రమో లేదా పక్క దేశం నుంచో ఎవరొక నటుడు మాత్రం తప్పకుండా ఉన్నారు అంటూ తన మార్క్ హింట్ ని లోకేష్ అందించాడు. దీనితో ఆమీర్ ప్రెజెన్స్ పై మరింత ఉత్సుకత ఇపుడు ఏర్పడింది.



# 'మట్కా' నుండి గోదావరి యాసలో ఫోక్ సాంగ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మట్కా' ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈ సినిమాను నవంబర్ 14న రిలీజ్‌కి రెడీ చేశారు. దర్శకుడు కరుణ్ కుమార్ ఈ సినిమాన అత్యంత ప్రతిష్టాత్మకంగా పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కించాడు. ఈ సినిమా పోస్టర్స్, టీజర్, ట్రైలర్లు ప్రేక్షకుల్లో అంచనాలను క్రియేట్ చేశాయి. ఇక ఈ సినిమాలో వరుణ్ తేజ్ పలు వైవిధ్యమైన గెటప్స్‌లో కనిపిస్తుండటంతో ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుండి రామా టాకీస్ అనే ర్యాంప్ సాంగ్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పాట పూర్తి గోదావరి యాసలో ఉండటం.. ఆ ప్రాంతంలోని ఫోక్ సాంగ్‌గా ఇది ప్రేక్షకులను ఇన్‌స్టంట్‌గా ఆకట్టునేలా ఉంది. కరుణ కుమార్ అందించిన లిరిక్స్‌కి భవానీ రాకేష్ ఆకట్టుకునే సంగీతం అందించారు. 'మట్కా' సినిమాలో వరుణ్ తేజ్ సరసన మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి ఫీమేల్ లీడ్స్‌లో నటిస్తున్నారు. నవీన్ చంద్ర, కన్నడ కిషోర్, అజయ్ ఘోష్, రూపలక్ష్మి తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా కు జీవి.ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్ టి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లు ఈ సినిమాను సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి.

## వాహనాలను నడపొచ్చు (మొదటి పేజీ తరువాయి)

లాంటివి ప్రమాదాలకు దోహదపడే ముఖ్య కారకాలుగా చెప్పుకోవాల్సి ఉంటుందని రాజ్యాంగధర్మాసనం స్పష్టంచేసింది. దేశంలో ఈ కేసుకు సంబంధించి ఏ పార్టీలు కూడా ఎల్ఎంవి డ్రైవింగ్ లైసెన్స్‌దారులు ట్రాన్స్‌పోర్ట్ వాహనం నడిపినప్పుడు రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యారనే ప్రయోగాధార డేటాను సమర్పించారా అని బెంచ్ ప్రశ్నించింది. అలాంటి ఆధారాలు సమర్పించిన పక్షంలో ధర్మాసనం ఒక పిటీషన్ల వాదనతో ఏకీభవించేందన్నారు. ముకుంద్ దేవాంగన్ వర్సెస్ ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కేసు విచారణలో 7,500కిలోల గరిష్ట బరువుకు మించని రవాణా వాహనాన్ని లైట్ మోటారు డ్రైవింగ్ లైసెన్స్ పరిధి నుంచి మినహాయించవద్దని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఇచ్చింది. దానికి అనుమతిస్తే ఎల్ఎంవి లైసెన్స్ కలిగి ఉన్న వ్యక్తి బస్సు, ట్రక్కు లేదా రోడ్డు రోలర్‌ను నడపడానికి వీలు కల్పిస్తున్నట్లవుతుందని, అందువల్ల పౌరుల జీవితాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ధర్మాసనం తెలియజేసింది. ఈ తీర్పు నేపథ్యంలో ఇన్సూరెన్సు చెల్లించడానికి తమపై అధికభారం పడుతుందని భావించిన ఇన్సూరెన్స్ కంపెనీలు త్రిసభ్య ధర్మాసనం తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. సుప్రీంకోర్టులో దాఖలైన 76 పిటీషన్లకు సంబంధించి 2023, జులై 18న న్యాయస్థానం రాజ్యాంగ ధర్మాసనం విచారణను ప్రారంభించింది. కాగా, వీటిలో ప్రధాన పిటీషన్ ఎం/ఎస్ బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి సంబంధించింది ఉన్నది. ఈ పిటిషన్లపై పూర్తిగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఇన్సూరెన్స్ కంపెనీలు వేసిన పిటీషన్లను డివై.చంద్రచూడ్ కానిస్టూషనల్ బెంచ్ కొట్టివేసింది.

# పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యం

## వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య



**ప్రజాపక్షం/హనుమకొండ :** నిరంతరం పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యమని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాలు, బాలల దినోత్సవం సందర్భంగా హనుమకొండ అశోకా కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన నవచేతన (విశాలాంధ్ర) పుస్తక ప్రదర్శనను ఎంపి డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా విచ్చేసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తకాలు విజ్ఞాన నేస్తాలని, సాంకేతికత ఎంతగా పెరిగినా పుస్తకాలకు ఉన్న ప్రాధాన్యత తగ్గలేదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను,ఉపాధ్యాయులు తమ విద్యార్థులను పుస్తకాలు చదివేలా ప్రోత్సాహించాలని, పుస్తక పఠనం పెరగడం ద్వారా మెరుగైన, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు. నవచేతన బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు మాట్లాడుతూ ఈ పుస్తక ప్రదర్శన సందర్భంగా 10 నుండి 30 శాతం వరకు అన్ని రకాల పుస్తకాలపై ప్రత్యేక తగ్గింపు అందిస్తున్నామని, ఈ ప్రదర్శన ఈ నెలాఖరు వరకూ కొనసాగుతుందని తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, అరసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పల్లేరు వీరస్వామి, డాక్టర్ ఎండి. నజీ ర్, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.













Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com